సైనికుల పట్ల ఇంత నిర్లక్ష్యమా?

- ఒఆర్‌ఒపి అమలులో జాప్యంపై కేంద్రానికి తలంటిన సుప్రీంకోర్టు

7

PRAJASAKTI Regd.No. 15795/68

ప్రజాశక్తి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu

సంపుటి : 43 సంచిక : 359 | విజయవాడ, బుధవారం 31 జులై 2024 | 8 + 8 పేజీలు వెల : 5.50

Vol No | Vijayawada, Wednesday 31 July 2024 | Rs

మను-సరబ్‌జ్యోత్ జోడీకి కాంస్యం

- ఒలింపిక్స్‌లో రెండు పతకాలతో మను రికార్డు

8

ప్రతిపక్ష నేత హోదాపై ఏ నిర్ణయం తీసుకున్నారు?

- జగన్ పిటిషన్‌పై స్పీకర్, అసెంబ్లీ కార్యదర్శులకు హైకోర్టు నోటీసులు

ప్రజాశక్తి-అమరావతి

శాసనసభలో ప్రతిపక్ష నేత హోదా ఇవ్వాలంటూ వైసిపి ఎమ్మెల్యే, మాజీ సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌పై ఏ నిర్ణయం తీసుకున్నదీ చెప్పాలని స్పీకర్ కార్యదర్శి, శాసనసభ కార్యదర్శికి హైకోర్టు నోటీసులు జారీ చేసింది. జగన్ వినతిపై స్పీకర్ నిర్ణయం తీసుకున్నారో, లేదో తేల్చాకే పిటిషన్‌లోని ఇతర అంశాలపై విచారణ చేస్తామని హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ చీమలపాటి రవి తెలిపారు. అడ్వకేట్ జనరల్ దమ్మాలపాటి శ్రీనివాస్ స్పందిస్తూ, జగన్ స్పీకర్‌కు వినతిపత్రమే ఇవ్వలేదని చెప్పారు. జగన్ తరపు సీనియర్ న్యాయవాది ఎస్.శ్రీరామ్ జోక్యం చేసుకుంటూ, వినతిపత్రం ఇచ్చారని, ఆ ప్రతిని పిటిషన్‌లో కూడా జత చేశారని వివరించారు. వాదనల తర్వాత న్యాయమూర్తి, స్పీకర్ కార్యదర్శి, శాసనసభ కార్యదర్శికి నోటీసులు జారీ చేస్తున్నట్లు వెల్లడించారు. సమగ్ర వివరాలతో కౌంటర్లు దాఖలు చేయాలని ఇరువురు కార్యదర్శులను ఆదేశించారు. తదుపరి విచారణను మూడు వారాలకు వాయిదా వేశారు. ఈ కేసులో స్పీకర్ అయ్యన్నపాత్రుడు, శాసన వ్యవహారాల మంత్రి పయ్యావుల కేశవ్‌లను వ్యక్తిగత హోదాలో ప్రతివాదులుగా జగన్ చేర్చారు. చట్ట ప్రకారం జగన్‌కు ప్రతిపక్ష నేత హోదా ఇవ్వాలని శ్రీరామ్ వాదించారు. మహారాష్ట్ర స్పీకర్‌కు ఎస్‌పి చీలిక వ్యవహారంలో సుప్రీంకోర్టు నోటీసులు ఇచ్చిందని గుర్తు చేశారు. ఎజి శ్రీనివాస్ వాదిస్తూ, అయ్యన్నపాత్రుడు, పయ్యావుల కేశవ్‌లను వ్యక్తిగత హోదాలో ప్రతివాదులుగా చేయాల్సిన అవసరం లేదని అన్నారు.

వయనాడ్‌లో విషాదం

కొండచరియలు విరిగిపడిన ప్రాంతం (ఏరియల్ వ్యూ)

- కేరళలో కొండచరియలు విరిగిపడి 123 మంది మృతి
- చలియార్ నదిలో కొట్టుకు వస్తున్న మృతదేహాలు
- ముమ్మరంగా సహాయ కార్యక్రమాలు
- జాతీయ విపత్తుగా ప్రకటించాలని కేంద్రాన్ని కోరిన కేరళ ప్రభుత్వం
- పార్లమెంటులో ప్రస్తావన
- రాష్ట్రపతి, ప్రధాని దిగ్భ్రాంతి
- సిపిఎం పొలిట్‌బ్యూరో సంతాపం

'అది తెల్లవారుజాము సమయం. ప్రజానీకం గాఢ నిద్రలో ఉంది. అప్పటికే పడుతున్న భారీ వర్షాలతో, కొండ చరియలు విరుచుకుపడ్డాయి. భారీ కొండచరియలు ఒక్కసారిగా విరిగి పడటంతో పెద్ద సంఖ్యలో ఇళ్లు నేలమట్టమయ్యాయి. నదులు, వాగులు, వంకలు పొంగి పొర్లాయి. నిద్రలో ఉన్న ప్రజానీకం ఏం జరుగుతుంతో అర్థం చేసుకునేలోపే మృత్యు రక్కసి విరుచుకుపడింది. కొండలు, ఇళ్ల శిథిలాల కింద వందలాది మంది చిక్కుకుపోయారు. మరికొందరు బురద మట్టిలో కూరుకుపోయారు. ముందుకు అడుగుకూడా వేయలేక సాయం కోసం ఆర్తనాదాలు చేశారు. అలాగే ప్రాణాలు వదిలేశారు. అభం శుభం తెలియని పసిపిల్లల నుండి వయో వృద్ధుల వరకు అందరి పరిస్థితి ఇంతే! ఇవి కేరళ రాష్ట్రంలోని వయనాడ్ జిల్లాలో మంగళవారం చోటు చేసుకున్న విషాద సంఘటన దృశ్యాలు. ఈ ఘోరం నుండి ప్రాణాలతో బతికి బయట పడ్డవారు తమ ఆప్తుల జాడ తెలియక గుండెలవిసేలా రోదిస్తున్నారు. ఎక్కడ మృతదేహం ఉందంటే అక్కడకు పరుగులు తీస్తున్నారు. సమీపంలోని చలియార్ నదిలో పెద్ద సంఖ్యలో మృత దేహాలు, ఛిద్రమైన శరీర భాగాలు కొట్టుకు వస్తున్నాయి. అనూహ్యంగా చోటుచేసుకున్న విలయంతో అప్రమత్తమైన రాష్ట్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున సహాయక చర్యలు చేపట్టింది. ముఖ్యమంత్రి పినరయి విజయన్‌తో పాటు రాష్ట్ర మంత్రులు సహాయ కార్యక్రమల్లో నిమగ్నమైనారు. భద్రతా దళాలను రంగంలోకి దింపారు. మంగళవారం రాత్రి 11 గంటలకు ఈ ఘోర సంఘటనలో 123 మంది మరణించినట్లు తేలింది. మృతుల సంఖ్య ఇంకా పెరిగే అవకాశం ఉంది. ఈ సంఘటనను జాతీయ విపత్తుగా ప్రకటించాలని కేంద్రాన్ని కేరళ ప్రభుత్వం కోరింది. కాంగ్రెస్‌నేత రాహుల్‌గాంధీతో పాటు, వామపక్ష పార్టీల ఎంపీలు పార్లమెంటులో ఈ సంఘటనను ప్రస్తావించారు. సంఘటన పట్ల రాష్ట్రపతి, ప్రధానమంత్రి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

ప్రజాశక్తి ప్రతినిధి - తిరువనంతపురం

మృతదేహాన్ని తరలిస్తున్న ఎన్‌డిఆర్‌ఎఫ్ సిబ్బంది

వివరాలు.. 7లో..

రాష్ట్రానికి రూ.3వేల కోట్ల రుణం

- రెండు నెలల్లో 12 వేల కోట్లకు చేరిన అప్పు

ప్రజాశక్తి - అమరావతి

రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం నాడు 3 వేల కోట్ల రూపాయలు అప్పు చేసింది. రిజర్వుబ్యాంకు ముంబాయిలో నిర్వహించిన సెక్యూరిటీ వేలంలో ఈ మేరకు బాండ్లను ప్రభుత్వం విక్రయించింది. తాజా రుణంతో తెలుగుదేశం కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన తరువాత చేసిన అప్పు 12 వేల కోట్ల రూపాయలకు చేరింది. జూన్ 25వ తేదిన రూ.2వేల కోట్లు, జులై 2న రూ.ఐదు వేల కోట్లు, జులై 16వ తేదీన మరో రెండు వేల కోట్ల రూపాయలన తీసుకున్న రాష్ట్ర ప్రభుత్వం తాజాగా మూడు వేల కోట్ల రూపాయలను రుణంగా సేకరించింది. ఇటీవల విడుదల చేసిన శ్వేతపత్రంతో పాటు, వివిధ సందర్భాల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా చేసిందని విమర్శిస్తున్న సంగతి తెలిసిందే. అదే సమయంలో రాష్ట్ర ఖజానా పరిస్థితి దారుణంగా ఉందని కూడా ఆయన చెప్పారు. ఇటీవల బడ్జెట్‌లో రాజధాని అమరావతి నగర నిర్మాణం కోసం ప్రపంచబ్యాంకు నుండి 15వేల కోట్ల రుపాయల రుణాన్ని ఇప్పిస్తామని కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన సంగతి తెలిసిందే. దీంతో రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న రుణం చర్చనీయాంశంగా మారుతోంది.

బాండ్ల విక్రయం ద్వారా సేకరించిన రుణాలు

తేది	మొత్తం(రూ.కోట్లలో)
జూన్ 25	2,000
జులై 2	5,000
జులై 16	2,000
జులై 30	3,000

మౌలిక వసతులకు ప్రాధాన్యత

- గిరిజన ప్రాంతాల్లో వైద్య సేవలు పెంచాలి
- భవిష్యత్తులో డోలీ మోతలు కనిపించకూడదు
- సిఎం చంద్రబాబు ఆదేశం

ప్రజాశక్తి -అమరావతి బ్యూరో

గిరిజన సంక్షేమ పథకాలపై సమీక్షిస్తున్న సిఎం చంద్రబాబు

గిరిజన ప్రాంతాల్లో మౌలిక వసతుల విస్తరణకు ప్రాధాన్యత ఇవ్వాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశించారు. మంగళవారం రాష్ట్ర సచివాయంలో గిరిజన సంక్షేమశాఖ పథకాలపై సిఎం సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం వ్యవస్థలను విధ్వంసం చేయడంతో గిరిజన ప్రజల జీవన ప్రమాణాలు దారుణంగా పడిపోయాయని చెప్పారు. గిరిజన ప్రాంతాల్లో మౌలిక వసతులను పెద్దఎత్తున కల్పించడం ద్వారా వైద్యసేవలను త్వరితగతిన అందించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఫీడర్ అంబులెన్స్‌లను తిరిగి ప్రవేశ పెట్టాలన్నారు. రానున్న రోజుల్లో గిరిజన ప్రాంతాల్లో డోలీ మోతలు లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. నెలలు నిండిన గర్భిణుల కోసం గతంలో తెలుగుదేశం ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చిన గర్భిణీ వసతి గృహాలను మళ్లీ ప్రారంభించాలన్నారు. అరకు కాఫీ అమ్మకాలు, మార్కెటింగ్‌పై దృష్టి సారించాలన్నారు. అరకు కాఫీని ప్రమోట్ చేసేందుకు గతంలో తాము అత్యధిక ప్రాధాన్యం ఇచ్చామని, కానీ తరువాత వచ్చిన ప్రభుత్వం అరకు కాఫీతో పాటు, గిరిజన ఉత్పత్తుల అమ్మకాలపై దష్టి పెట్టలేదన్నారు. ఈ విషయంలో సమగ్రమైన మార్పులు తీసుకురావాలన్నారు. గిరిజన ఉత్పత్తులకు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో డిమాండ్ ఉందని అందుకు అనుగుణంగా కార్యక్రమాలను చేపట్టాలన్నారు. గిరిజన ప్రాంతాల్లో ఎంతో సారవంతమైన భూములు ఉన్నాయని ఆ ప్రాంతాల్లో ప్రకృతి సేద్యాన్ని ప్రోత్సహించాలని అధికారులకు సూచించారు. తేనె, హార్టికల్చర్, కాఫీని ప్రోత్సహిస్తే మంచి ఫలితాలు వస్తాయన్నారు. గంజాయి గిరిజన ప్రాంతాల్లో ఎక్కడా కనిపించకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ట్రైకార్, జిసిసి, ఐటిడిఎలు బలోపేతం చేయాలన్నారు. వచ్చే నెలలో జరిగే అంతర్జాతీయ గిరిజన దినోత్సవం ఘనంగా నిర్వహించాలని అన్నారు. కేంద్రం గిరిజనుల కోసం అమలు చేసే పథకాలపై కసరత్తు చేసి రాష్ట్రానికి నిధులు సాధించే ప్రణాళికలతో రావాలని ఆదేశించారు. ఈ సమావేశంలో రాష్ట్ర గిరిజన సంక్షేమశాఖ మంత్రి జి సంధ్యారాణి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్‌కుమార్ ప్రసాద్, ఉన్నతాధికారులు కన్నబాబు తదితరులు పాల్గొన్నారు.

మరో నాలుగు నెలలకు రూ.1.30 లక్షల కోట్లు

- ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌పై ఆర్డినెన్స్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రానున్న నాలుగు నెలలకు రూ.1.30 లక్షల కోట్లకు రాష్ట్ర ప్రభుత్వం ఓటాన్ అక్కౌంట్ బడ్జెట్‌కు మంగళవారం ఆర్డినెన్స్ జారీ చేసింది. గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఓటాన్ అక్కౌంట్ బడ్జెట్‌కు ఈనెల 31న బుధవారంతో కాలపరిమితి తీరనుండటంతో సాంకేతికంగా సమస్యలు రాకుండా కొత్త ప్రభుత్వం మంత్రుల నుంచి ఆన్‌లైన్‌లో ఆర్డినెన్స్‌కు ఆమోదం తీసుకుంది. ఆర్డినెన్స్‌ను గవర్నర్‌కు పంపి, ఆయన ఆమోదం తీసుకుంది. 40 విభాగాలకు చెందిన డిమాండ్లు, గ్రాంట్లకు ఆమోదం లభించేలా ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌ను రాష్ట్ర ప్రభుత్వం రూపొందించింది. అన్నా క్యాంటీన్ల నిర్మాణం, రహదారుల మరమ్మతులు సహా కొన్ని అత్యవసర విభాగాలకు బడ్జెట్ కేటాయింపులు చేసింది. రాష్ట్ర చరిత్రలో ఒక ఆర్థిక సంవత్సరంలో రెండుసార్లు ఓటాన్ అకౌంట్ బడ్జెట్ పెట్టడం ఇదే తొలిసారి. రోడ్ల మరమ్మతులకు రూ1,100 కోట్ల మేర ఖర్చవుతుందని అధికారులు అంచనా వేశారు. ఆగస్టు 15 నుంచి అన్నా క్యాంటీన్లను ప్రారంభించేందుకు ప్రభుత్వం సిద్ధమవుతోంది.

అన్యాక్రాంతమైన భూములపై
సిట్టింగ్ జడ్జితో విచారణ

- సిపిఎం రాష్ట్ర కమిటీ డిమాండ్
- సిట్ నివేదికలు బయటపెట్టాలి

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్రంలో అన్యాక్రాంతమైన భూములపై సిట్టింగ్ జడ్జితో సమగ్ర న్యాయ విచారణ జరిపించాలని సిపిఎం రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది. ఈ మేరకు ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో రాష్ట్రంలో అక్రమంగా, దౌర్జన్యంగా వేలాది ఎకరాల పేదల భూములు, ప్రభుత్వ భూములు ఆక్రమణలకు గురైనట్లు వార్తలు వస్తున్నాయని పేర్కొన్నారు. అనేకచోట్ల పేదలు పోరాడుతున్నారని పేర్కొన్నారు. మదనపల్లిలో మాజీ మంత్రి పెద్దిరెడ్డి వందల ఎకరాల పేదలు, ప్రభుత్వ భూమిని ఆక్రమించుకున్నట్లు వచ్చిన ఆరోపణలపై రాష్ట్ర ప్రభుత్వం ఒక ఐఎఎస్ ఉన్నతాధికారితో విచారణకు ఆదేశించిన విషయాన్ని ప్రస్తావించారు. పార్టీలు, రాజకీయాలతో నిమిత్తం లేకుండా ఆక్రమణలకు గురైన ప్రభుత్వ, పేదల భూములను రాష్ట్ర ప్రభుత్వం స్వాధీనం చేసుకుని పేదలకు పంచాలని ప్రకటనలో కోరారు. 2017లో అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం విశాఖ చుట్టుపక్కల ప్రాంతాల్లో 12 మండలాల్లో ప్రభుత్వ భూమి, పేదల భూమి వేలాది ఎకరాలు ఆక్రమణ, టాంపరింగ్‌కు గరయిందని ఐపిఎస్ ఉన్నతాధికారి వినీత్ బ్రిజ్‌లాల్, జాయింట్ కలెక్టర్ డాక్టర్ జి.సృజన నాయకత్వంలో సిట్ ఏర్పాటు చేసిందని, ఆ విచారణలో వేలాది ఎకరాలు ఆక్రమణకు గురైనట్లు సిట్ నివేదిక ఇచ్చిందని, ఆ నివేదిక బయటకు రాలేదని, ఇప్పటికీ ఎటువంటి చర్యలూ తీసుకోలేదని తెలిపారు. అదే విధంగా 2019 వైసిపి అధికారంలోకి వచ్చిన తర్వాత విశ్రాంత ఐఎఎస్ అధికారి డాక్టర్ విజయకుమార్, వై.వి.అనూరాధ, విశ్రాంత జిల్లా జడ్జి భాస్కరరావు నాయకత్వంలో మరొక సిట్ వేసిందని పేర్కొన్నారు. ఈ నివేదికను వైసిపి ప్రభుత్వం బయటపెట్టలేదని వివరించారు. 49 మంది ఉన్నతాధికారులకు ఇందులో పాత్ర ఉన్నట్లు చెప్పినా నేటికీ ఎటువంటి చర్యా తీసుకోలేదని వివరించారు. ప్రస్తుతం తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 45 రోజుల్లో అనకాపల్లి పట్టణంలో స్థానిక శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ బంధువులు శ్రీరామచంద్రమూర్తి దేవస్థానానికి చెందిన సర్వే నెంబరు 55లో సుమారు 30 ఎకరాలు అక్రమంగా స్వాధీనం చేసుకున్నారని వార్తలు వచ్చాయని తెలిపారు. సిపిఎం, ఇతర

మిగతా 2లో

పవన్‌తో యుఎస్ కౌన్సిల్ జనరల్ భేటీ

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

డిప్యూటీ సిఎం పవన్‌కల్యాణ్‌తో యుఎస్ కౌన్సిల్ జనరల్ జెన్నిఫర్ లార్సన్ భేటీ అయ్యారు. మంగళగిరిలోని ఆయన నివాసంలో మంగళవారం ఆమె నేతృత్వంలోని బృందం ఆయనను కలిసి పలు అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా పవన్‌కల్యాణ్ మాట్లాడుతూ మారుతున్న సాంకేతికతను అందిపుచ్చుకునే నైపుణ్యం కలిగిన యువత రాష్ట్రంలో ఉన్నారని, వారి ప్రతిభకు తగ్గ అవకాశాలు అందించడంలోనూ ఉన్నత విద్యకు అమెరికా వెళ్లేవారికి తగిన సహకారం, మార్గనిర్దేశనం చేయాలని కోరారు. ఈ సమావేశంలో యుఎస్ కౌన్సిల్ పొలిటికల్, ఎకనామిక్స్ విభాగం చీఫ్ శ్రీఫాంక్ టాలుటో, ఆ విభాగం ప్రతినిధులు శ్రీమాలికారే, శ్రీసిబప్రసాద్ త్రిపాఠి పాల్గొన్నారు.

జెన్నిఫర్ లార్సన్‌కు పుష్పగుచ్ఛం అందిస్తున్న పవన్ కల్యాణ్

జంతువుల అక్రమ రవాణాను ఉపేక్షించొద్దు

- దాడి చేసిన వారిపై చర్యలు
- విజయపురి సౌత్ ఘటనపై పవన్‌కల్యాణ్ ఆరా

3

కేజ్రీవాల్ ప్రాణాలకు ముప్పు

- తక్షణమే విడుదల చేయాలి
- 'ఇండియా' బ్లాక్ నేతల డిమాండ్
- జంతర్ మంతర్ వద్ద ఆందోళన

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

అభివాదం చేస్తున్న ఇండియా బ్లాక్ నేతలు

ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ ప్రాణాలకు తీహార్ జైలులో ముప్పు ఉందని ప్రతిపక్ష ఇండియా బ్లాక్ నేతలు డిమాండ్ చేశారు. కేజ్రీవాల్ ఆరోగ్యం క్షీణిస్తున్న నేపథ్యంలో ఆయనను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం నాడిక్కడ జంతర్ మంతర్‌లో భారీ ఆందోళనను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆప్ నేత, పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్ మాన్, ఎన్‌సిపి అధినేత శరద్ పవార్, సిపిఎం ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి, సిపిఐ ప్రధాన కార్యదర్శి డి రాజా, ఎస్‌పి నేత అఖిలేశ్ యాదవ్, కాంగ్రెస్ నేతలు ప్రమోద్ తివారీ, గౌరవ్ గొగోయ్, సిపిఐ(ఎంఎల్) ప్రధాన కార్యదర్శి దీపాంకర్ భట్టాచార్య, కేజ్రీవాల్ భార్య సునీత, ఆప్ ఎంపి సంజయ్ సింగ్, డిఎంకె ఎంపి తిరుచ్చి శివ, శివసేన నేత సంజయ్ రావత్, టిఎంసి ఎంపి సాగరిఖోష్, ఆర్‌జెడి ఎంపి మనోజ్ కుమార్ ఝా తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీతారాం ఏచూరి మాట్లాడుతూ ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని పరిరక్షించేందుకు ఇండియా ఫోరం నిరవధికంగా పోరాడుతుందని తెలిపారు. ఈ క్రమంలోనే కేజ్రీవాల్ విడుదల కోసం ఆందోళన చేపట్టినట్లు చెప్పారు. 80 ఏళ్ల వృద్ధుడు, సామాజిక కార్యకర్త స్టాన్ స్వామిని ఎలాంటి ఆధారాలు లేకుండా జైల్లో పెట్టి క్రూరత్వానికి పాల్పడ్డారని ఈ సందర్భంగా ఏచూరి గుర్తు చేశారు. నేరం రుజువయ్యే వరకు ఒక వ్యక్తిని నిర్దోషిగానే పరిగణించాల్సిందిగా చట్టం చెబుతోందని, అయితే, ఈ ప్రభుత్వ హయాంలో నిర్దోషి అని రుజువు అయ్యేంత వరకు ఒకరు దోషిగా ఉండటమనే దుర్మార్గం సాగుతోందని విమర్శించారు. ఈ పరిస్థితిలో రాజకీయ శతృత్వంతో జైలులో ఉన్న అమాయకులందరినీ విడుదల చేయాలన్న ప్రచారాన్ని మరింత బలోపేతం చేయాలని ఏచూరి పిలుపు ఇచ్చారు. గత 22 ఏళ్లుగా మధుమేహంతో బాధపడుతున్న అరవింద్ కేజ్రీవాల్‌కు జైల్లో ఇన్సులిన్ కూడా అందకుండా చేస్తున్నారని కేజ్రీవాల్ భార్య సునీతా కేజ్రీవాల్ అన్నారు. ఆయన తన మధుమేహం స్థితిని తెలుసుకోవడానికి తన చేతికి సెన్సార్‌ను ధరించారని, ఫలితంగా,

మిగతా 7లో

రేపు 6 గంటలకే పింఛన్ల పంపిణీ

- కలెక్టర్లు పాల్గొనాలి : సిఎస్

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ఆగస్టు ఒకటో తేదీ ఉదయం ఆరు గంటలకే పింఛన్ల పంపిణీ ప్రారంభించాలని, ఆయా జిల్లా కలెక్టర్లూ విధిగా పాల్గొనాలని సిఎస్ నీరబ్‌కుమార్ ప్రసాద్ కలెక్టర్లకు స్పష్టం చేశారు. సిబ్బంది అక్రమాలకు పాల్పడితే కఠినంగా వ్యవహరించాలన్నారు. పింఛన్ల పంపిణీపై మంగళవారం సచివాలయం నుంచి కలెక్టర్లతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా సిఎస్ మాట్లాడుతూ తొలిరోజునే 96శాతానికి పైగా పంపిణీ చేయాలని సూచించారు. ఆగస్టుకు సంబంధించి 64లక్షల 82వేల 52 వివిధ రకాల పింఛన్ల పంపిణీకి రూ.2737.41కోట్లు విడుదల చేశారన్నారు. ఈ మొత్తాన్ని బుధవారం మధ్యాహ్నంలోగా బ్యాంకుల నుంచి డ్రా చేసేందుకు ఎల్‌డిఎంలతో మాట్లాడి చర్యలు తీసుకోవాలని కలెక్టర్లకు స్పష్టం చేశారు. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ ముఖ్య కార్యదర్శి శశిభూషణ్‌కుమార్ మాట్లాడుతూ సర్వర్లు డౌన్ కాకుండా అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో సెర్ప్ సిఇఓ జి.వీం పాండియన్, ఆర్థికశాఖ అదనపు కార్యదర్శి జె.నివాస్, జిల్లా కలెక్టర్లు, డిఆర్‌డిఎ పీడీలు పాల్గొన్నారు.

ఇంజనీరింగ్ 18,951 సీట్లు ఖాళీ

- ముగిసిన కౌన్సిలింగ్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఇంజనీరింగ్ కోర్సుల్లో 18,951 సీట్లు భర్తీ కాలేదు. ఇఎపిసెట్ ఇంజనీరింగ్ తుదికౌన్సిలింగ్ మంగళవారంతో ముగిసింది. సీట్ల కేటాయింపు ఆర్డర్లను సాంకేతిక విద్య సంచాలకులు, ప్రవేశాల కన్వీనర్ గుమ్మల గణేష్‌కుమార్ విడుదల చేశారు. ఈ నెల 23వ తేదీ నుంచి ప్రారంభమైన తుది దశ కౌన్సిలింగ్‌లో కొత్తగా 17,575 మంది అడ్మిషన్లు పొందారు. కన్వీనర్ కోటాలో మొత్తం 1,39,254 సీట్లు అందుబాటులో ఉన్నాయి. యూనివర్సిటీ ఇంజనీరింగ్ కళాశాలల్లో 828 సీట్లు, ప్రైవేట్ ఇంజనీరింగ్ కళాశాలల్లో 17,999 సీట్లు, ప్రైవేట్ యూనివర్సిటీల్లో 124 సీట్లు భర్తీ కాలేదు. సీట్లు పొందిన విద్యార్థులు ఆగస్టు 3వ తేదీలోపు కళాశాలల్లో చేరాలని పేర్కొన్నారు.

నేటి నుంచి ఓపెన్ స్కూల్ అడ్మిషన్లు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఓపెన్ స్కూల్ అడ్మిషన్లు బుధవారం నుంచి ప్రారంభం కానున్నాయి. 2024-25 విద్యాసంవత్సరానికి సంబంధించిన పదో తరగతి, ఇంటర్మీడియట్ ప్రవేశాల నోటిఫికేషన్, షెడ్యూల్‌ను ఎపి ఓపెన్ స్కూల్స్ డైరెక్టర్ కె నాగేశ్వరరావు మంగళవారం విడుదల చేశారు. ఆగస్టు 27వ తేదీ వరకూ ఎలాంటి అపరాధ రుసుం లేకుండా దరఖాస్తు చేసుకోవచ్చునని తెలిపారు. రూ.200 అపరాధ రుసుంతో సెప్టెంబర్ 4వ తేదీ వరకు దరఖాస్తులు స్వీకరించనున్నట్లు పేర్కొన్నారు. apopenschool.ap.gov.in ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

8న స్కూల్ పేరెంట్స్ కమిటీ ఎన్నికలు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ప్రభుత్వ పాఠశాలల్లో తల్లిదండ్రుల కమిటీ ఎన్నికల షెడ్యూల్ విడుదలైంది. ఆగస్టు 8వ తేదీన ఎన్నికలు నిర్వహించాలని సమగ్ర శిక్ష డైరెక్టర్ బి శ్రీనివాసరావు మంగళవారం షెడ్యూల్‌తో కూడిన ఉత్తర్వులు విడుదల చేశారు. పాఠశాల తల్లిదండ్రుల కమిటీ ఛైర్మన్, వైస్ ఛైర్మన్, సభ్యుల ఎన్నికకు ఆగస్టు 1వ తేదీన నోటిఫికేషన్ విడుదలవుతుందని, దీంతోపాటే ఓటర్ల జాబితా ఉంటుందని పేర్కొన్నారు. ఓటర్ల జాబితాపై ఆగస్టు 5వ తేదీ ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు అభ్యంతరాలు తెలపవచ్చునని వివరించారు. అదే రోజు మధ్యాహ్నం 3 నుంచి 4 గంటల వరకు తుది జాబితాను నోటీస్ బోర్డులో పొందుపరచాలని పేర్కొన్నారు. ఆగస్టు 8వ తేదీ ఉదయం 7 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు ఎన్నికలు జరుగుతాయని వివరించారు. అదే రోజు ఛైర్మన్, వైస్ ఛైర్మన్ల ఎన్నిక నిర్వహించి తొలి సమావేశం నిర్వహించాలని ఆదేశించారు. ఎన్నికలు జరగాలంటే కనీసం 50శాతం తల్లిదండ్రులు, సంరక్షకులు హాజరుకావాలి. తల్లిదండ్రుల్లో, సంరక్షకుల్లో ఒకరికే ఓటు హక్కు ఉంటుంది. లోకల్ బాడీలో ఉన్న సభ్యులు, ప్రధానోపాధ్యాయులు ఓటింగ్‌లో పాల్గొనకూడదు. ఈ ఎన్నికల నిర్వహణ మొత్తం పాఠశాలల ప్రధానోపాధ్యాయుల పర్యవేక్షణలో జరుగుతుంది.

అన్యాక్రాంతమైన భూములపై సిట్టింగ్ జడ్జితో విచారణ

(మొదటి పేజీ తరువాయి)

ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఆందోళన చేసినా ప్రభుత్వం ఎటువంటి చర్యా తీసుకోలేదని వివరించారు. ప్రభుత్వం ఇప్పుడు చేస్తున్న ప్రక్రియను ప్రచార ఆర్భాటం కోసం కాకుండా నిర్దిష్టమైన చర్యలు తీసుకోవాలని సిపిఎం తరుపున డిమాండ్ చేశారు. రెండు సిట్ల నివేదికలను బహిరంగ పర్చాలని, ఆక్రమణకు గురైన భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకుని, అక్కడే దళితులకు, పేదలకు పంచాలని, ఆక్రమణకు పాల్పడిన వారు ఎంతటివారైనా, వారిపైనా సంబంధిత ఉన్నతాధికారులపైనా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

తిరోగమన దిశగా కేంద్ర బడ్జెట్

- అన్నింటా రాష్ట్రానికి అన్యాయం
- స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణ ఉపసంహరించుకోకపోవడం ఆందోళనకరం
- విశాఖలో బడ్జెట్ చర్చావేదికలో మేధావుల స్పందన

మాట్లాడుతున్న ప్రొఫెసర్ బాలమోహన్‌దాస్, వేదికపై పలువురు మేధావులు

ప్రజాశక్తి - కలెక్టరేట్ (విశాఖపట్నం)

అభివృద్ధికి తిరోగమన దిశగా కేంద్ర బడ్జెట్ ఉందని, అన్నింటా రాష్ట్రానికి తీవ్ర అన్యాయం జరిగిందని పలువురు మేధావులు తెలిపారు. దేశంలో పెరుగుతున్న నిరుద్యోగం, విస్తరిస్తున్న ఆర్థిక అసమానతలు, అధిక ఆహార ద్రవ్యోల్బణం, తగ్గిపోతున్న పెట్టుబడుల నేపథ్యంలో కేంద్ర బడ్జెట్ సరైన పరిష్కారం చూపడంలోనూ, రాష్ట్రానికి నిధులు కేటాయించడంలోనూ విఫలమైందని స్పష్టం చేశారు. విశాఖలోని అల్లూరి సీతారామరాజు విజ్ఞాన కేంద్రంలో కేంద్ర బడ్జెట్ 2024-25పై ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఎకనామిక్ అండ్ సోషల్ జస్టిస్, అల్లూరి సీతారామరాజు విజ్ఞాన కేంద్రం సంయుక్తంగా మంగళవారం చర్చావేదిక నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాగార్జున యూనివర్సిటీ పూర్వ వైస్‌ఛాన్సలర్ ప్రొఫెసర్ వి.బాలమోహన్‌దాస్, విక్రమ్ సింహపురి యూనివర్సిటీ పూర్వ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఆర్.సుదర్శనరావు, ప్రొఫెసర్ కె.నళిని, ప్రొఫెసర్ కె.పద్మ, స్టీల్‌ప్లాంట్ ఎంప్లాయీస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి యు.రామస్వామి మాట్లాడారు. ఈ బడ్జెట్‌లో ఆహార సబ్సిడీ, గ్రామీణ ఉపాధి హామీ చట్టం నిధులు, ఎరువుల సబ్సిడీ, సాంఘిక సంక్షేమ నిధులు భారీగా కోతకు గురయ్యాయని తెలిపారు. మధ్య తరగతి ప్రజలకు ఆదాయ పన్ను రాయితీలు ఇవ్వలేదన్నారు. కార్పొరేట్‌లకు మాత్రం పన్ను రాయితీలు ఇచ్చి రూ.లక్షల కోట్లు ప్రయోజనం చేకూర్చారని తెలిపారు. వ్యవసాయ రంగంలో కార్పొరేటీకరణను ప్రోత్సహించేలా బడ్జెట్ ఉందని చెప్పారు. ఉపాధి కల్పన పేర నిధులను బడా కంపెనీలకు లాభాలు పెంచేలా కేటాయించారన్నారు. ప్రజల కొనుగోలు శక్తిని పెంచేలా బడ్జెట్ లేదని వివరించారు. ప్రభుత్వ రంగ సంస్థల అభివృద్ధికి ఈ బడ్జెట్ ప్రాధాన్యత ఇవ్వకపోగా పెట్టుబడుల ఉపసంహరణ ప్రక్రియ కొనసాగించిందని పేర్కొన్నారు. విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణను ఉపసంహరిస్తున్నట్టు ప్రకటన చేయకపోవడం ఆందోళన కలిగిస్తోందన్నారు. కనీసం రూ.5 వేల కోట్లను వర్కింగ్ క్యాపిటల్‌గా కేటాయించకపోవడం శోచనీయమన్నారు. బడ్జెట్ కేటాయింపుల్లో రాష్ట్రానికి తీవ్ర నష్టం జరిగిందని తెలిపారు. అమరావతి రాజధానికి రూ.15 వేల కోట్లను రుణం రూపంలో ఇవ్వడం సరికాదని, గ్రాంట్ రూపంలో ఇవ్వాలని కోరారు. రాష్ట్ర విభజన చట్టంలోని అంశాలకు నిధులు న్యాయబద్ధంగా కేటాయించాలని కోరారు. కార్యక్రమంలో డాక్టర్ బి.గంగారావు, పలువురు మేధావులు, వివిధ అసోసియేషన్ల ప్రతినిధులు పాల్గొన్నారు.

గంజాయి కట్టడికి పటిష్ట చర్యలు

- త్వరలో అన్ని జిల్లాల్లో సోషల్ డ్రైవ్
- హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత

మాట్లాడుతున్న హోం మంత్రి అనిత

ప్రజాశక్తి-ఎంవిపి.కాలనీ (విశాఖపట్నం)

రాష్ట్రంలో గంజాయి కట్టడికి పటిష్ట చర్యలు చేపడుతున్నామని, త్వరలో అన్ని జిల్లాల్లో స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తామని రాష్ట్ర హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత అన్నారు. రాష్ట్రంలో పోలీసుల సంక్షేమం, గంజాయి నివారణ, ఇతర అంశాలపై ఆమె విశాఖ పోలీసు కమిషనరేట్‌లో మంగళవారం అన్ని జిల్లాల ఎస్‌పిలతో సమీక్షించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ గంజాయి నివారణపై మంత్రివర్గ ఉపసంఘాన్ని నియమించినట్టు వెల్లడించారు. ఏజెన్సీ ప్రాంతంలో గంజాయి సాగుపై సిసి కెమెరాలతో నిఘా పెట్టామన్నారు. పోలీసు అంటే భయం కాదు.. భద్రత అనే భరోసా రావాలని, ఆ దిశగా ముందుకు వెళ్లేందుకు వంద రోజుల ప్రణాళిక అమలు చేస్తున్నామని చెప్పారు. అల్లూరి జిల్లాకు తానే స్వయంగా వెళ్లి అక్కడ గంజాయి సాగును అరికట్టేందుకు అక్కడి ప్రజలతో మాట్లాడతానని తెలిపారు. అక్కడి ప్రజల జీవనోపాధికి ప్రత్యామ్నాయ సాగుకు ప్రభుత్వం ద్వారా తోడ్పాటు అందిస్తామని వెల్లడించారు. గత ప్రభుత్వం పోలీసు వ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చేసిందని విమర్శించారు.

ఉద్యోగులకు ఇవ్వాల్సిన సరెండర్ లీవ్ నిధులు రూ.800 కోట్లను పక్కదారి పట్టించారని ఆరోపించారు. విశాఖ నగరంలోని పోలీస్ కమిషనర్ కార్యాలయంతోపాటు పలు ఆస్తులు తనఖాలో ఉన్నాయని పేర్కొన్నారు. పోలీసులపై జరుగుతున్న దాడులను అరికడతామని తెలిపారు. మార్చి నెలలో విశాఖ పోర్టుకు వచ్చిన డ్రగ్స్ కంటైనర్ కేసు సిబిఐ పరిధిలో ఉందని చెప్పారు. సమావేశంలో విశాఖ సిపి శంకబ్రత బాగ్చి పాల్గొన్నారు.

లేబర్ బడ్జెట్ 21.50 కోట్ల పనిదినాలకు పెంపు

- పవన్ కల్యాణ్

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

2024- 25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి రాష్ట్రప్రభుత్వం పంపిన ప్రతిపాదనల మేరకు కేంద్ర ప్రభుత్వ లేబర్ బడ్జెట్‌ను 21.50 కోట్ల పనిదినాలకు పెంచడానికి కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ అంగీకరించిందని డిప్యూటీ సిఎం పవన్‌కల్యాణ్ పేర్కొన్నారు. పెరిగిన పనిదినాల వల్ల ఉపాధిహామీ పథకంలో పనిచేసే 54 లక్షల కుటుంబాలకు లబ్ధి చేకూరనుందని ఆయన తెలిపారు. లేబర్ బడ్జెట్ మొదటి విడతగా 15 కోట్ల పనిదినాలు మంజూరు చేశారని, అవి జూన్ నెలాఖరుకే పూర్తి కావడంతో అదనపు పనిదినాల కోసం ఈ ప్రతిపాదలను పంపామని చెప్పారు. ఢిల్లీలో మంగళవారం కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యాన జరిగిన సమావేశంలో ఈ ప్రతిపాదనను అంగీకరించారని ఆయన పేర్కొన్నారు. ఇప్పటివరకు కూలీలకు చెల్లించాల్సిన బకాయిల సత్వర విడుదలకు సమ్మతించారని పవన్‌కల్యాణ్ తెలిపారు.

ఇజ్రాయిల్ దుర్మార్గాలు గర్హనీయం

- యుద్ధం వెంటనే ఆపాలి
- పాలస్తీనా సంఘీభావ సదస్సు డిమాండ్

సదస్సులో మాట్లాడుతున్న గడ్డెన్న

ప్రజాశక్తి - భీమవరం (పశ్చిమగోదావరి జిల్లా)

పాలస్తీనాపై ఇజ్రాయిల్ అత్యంత పాశవికంగా దాడులు నిర్వహిస్తోందని, ఈ దాడుల్లో అనేక మంది ప్రజలు మృత్యువాత పడుతున్నారని, తక్షణమే ఈ దాడులను నిలిపివేయాలని పాలస్తీనా సంఘీభావ వేదిక డిమాండ్ చేసింది. ఇజ్రాయిల్ దుర్మార్గ చర్యలను ఖండించి పాలస్తీనాకు అందరూ అండగా నిలబడాలని పిలుపునిచ్చింది. పశ్చిమగోదావరి జిల్లా భీమవరంలోని యుటిఎఫ్ జిల్లా కార్యాలయంలో పాలస్తీనా సంఘీభావ వేదిక ఆధ్వర్యంలో మంగళవారం సదస్సు నిర్వహించారు. సంఘీభావ వేదిక నాయకులు బి.బలరాం అధ్యక్షతన జరిగిన సదస్సులో ముఖ్యవక్తగా ప్రజాశక్తి అసిస్టెంట్ ఎడిటర్ కె.గడ్డెన్న పాల్గొని మాట్లాడారు. 2023 అక్టోబర్ నుంచి పాలస్తీనాపై ఇజ్రాయిల్ దాడి చేస్తోందని తెలిపారు. ఆస్పత్రులు, శరణార్థ శిబిరాలు, ప్రజలు నివశిస్తున్న ప్రాంతాలను ధ్వంసం చేస్తోందన్నారు. దీన్ని ప్రతిఒక్కరూ ఖండించాల్సిన అవసరముందని పేర్కొన్నారు. ఇజ్రాయిల్‌కు అమెరికా మద్దతుగా నిలుస్తోందన్నారు. పశ్చిమ ఆసియాపై అమెరికా తన గుత్తాధిపత్యాన్ని కాపాడుకోవడానికి, తన ఆయుధాలను అమ్ముకోవడానికి, పరోక్షంగా ప్రపంచంపై పెత్తనాన్ని కొనసాగించడానికి ప్రయత్నిస్తోందని విమర్శించారు. దీనివల్ల ప్రపంచం అశాంతికి గురవుతోందని, వేలాది మంది ప్రాణాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఏడాది పాటు జరిగిన యుద్ధంలో ఇప్పటి వరకు లక్షా 86 వేల మంది చనిపోయినట్లు తెలిపారు. ఇజ్రాయిల్‌తో స్నేహ సంబంధాలు కొనసాగించడానికి భారత ప్రభుత్వం ప్రయతిస్తోందని, ఇది భారత విదేశాంగ విధానానికి విరుద్ధమని అన్నారు. కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చాక అలీన విదేశాంగ విధానానికి తిలోదకాలు ఇచ్చిందన్నారు. గత చరిత్రలో మహాత్మాగాంధీ వంటి వారు పాలస్తీనా ఒక స్వతంత్ర దేశంగా ఉండాలని కోరుకున్నారని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. ఆఫ్ఘనిస్తాన్, ఇరాక్, లిబియా, సిరియా, ఉక్రెయిన్, గాజా యుద్ధాలకు అమెరికా కారణమన్నారు. 2007లో ఏర్పడిన ఆర్థిక మాంద్యం నుంచి బయటపడేందుకు ఉద్రిక్తతలు, మతాల మధ్య చిచ్చు, దేశ ఐక్యతను దెబ్బతీసేలా వ్యవహారిస్తోందని విమర్శించారు. వామపక్ష, ప్రజాతంత్ర శక్తులు నిరంతరం ఈ విధానాలను ఎండగడుతూ విశేష కృషి చేస్తున్నాయని తెలిపారు. సదస్సులో ప్రజానాట్యమండలి జిల్లా నాయకులు చైతన్య ప్రసాద్ యుద్ధానికి వ్యతిరేకంగా గీతాలు ఆలపించారు. కార్యక్రమంలో సిఐటియు, ఎపిఎంఎస్ఆర్‌యు, యుటిఎఫ్ నాయకులు పాల్గొన్నారు.

పలుచోట్ల నిరసనలు

పాలస్తీనాపై ఇజ్రాయిల్ దాడులను నిరసిస్తూ సిపిఎం ఆధ్వర్యాన పలుచోట్ల నిరసనలు తెలిపారు. పాలస్తీనాకు భారత్ మద్దతుగా నిలబడి, ఇజ్రాయిల్ అరాచక యుద్ధాన్ని ఆపాలని కోరారు. తాడేపల్లిగూడెంలో ర్యాలీ నిర్వహించారు. వీరవాసరం, పెనుమంట్ర, పెంటపాడు, పెనుగొండ, ఆకివీడుల్లో నిరసన తెలపగా యలమంచిలి మండలం చించినాడలో రాస్తారోకో నిర్వహించారు.

నిలకడగా గోదావరి

- ధవళేశ్వరం, భద్రాచలం వద్ద మొదటి ప్రమాద హెచ్చరిక
- పోలవరం విలీన మండలాల్లో తొలగని భయం
- పునరావాస కేంద్రాల్లోనే వరద బాధితులు

డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా కె.గంగవరం మండలం కోటిపల్లి వద్ద తగ్గిన నీటి ప్రవాహం

ప్రజాశక్తి- యంత్రాంగం

గోదావరి వరద ప్రస్తుతం నిలకడగా ఉన్నా, కొన్ని గ్రామాల్లో వరద నీరు ఇంకా నిలిచే ఉంది. పోలవరం విలీన మండలాల ప్రజల్లో భయం తొలగిపోలేదు. లంక గ్రామాలు వరద నీటి నుంచి క్రమంగా బయటపడుతున్నాయి. వరద బాధితుల్లో కొందరు నేటికీ పునరావాస కేంద్రాల్లోనే ఉన్నారు. ధవళేశ్వరం కాటన్ బ్యారేజీ వద్ద మంగళవారం 12.60 అడుగుల నీటిమట్టం నమోదు కావడంతో మొదటి ప్రమాద హెచ్చరిక కొనసాగుతోంది. భద్రాచలం వద్ద సోమవారం రాత్రి నుంచి తగ్గి సాధారణ స్థితికి వచ్చిన వరద మంగళవారం ఉదయం నుంచి స్వల్పంగా పెరుగుతోంది. ప్రస్తుతం అక్కడ 43.60 అడుగుల నీటిమట్టం నమోదైంది. దీంతో, మళ్లీ అక్కడ మొదటి ప్రమాద హెచ్చరికను అధికారులు జారీ చేశారు. ధవళేశ్వరం కాటన్ బ్యారేజీ నుంచి 11,11,412 క్యూసెక్కుల నీటిని సముద్రంలోకి విడిచిపెడుతున్నారు. వ్యవసాయ అవసరాల నిమిత్తం 7,200 క్యూసెక్కుల నీటిని తూర్పు, మధ్య, పశ్చిమ కాల్వలకు విడుదల చేస్తున్నారు. గోదావరి నిలకడగా ప్రవహిస్తున్నా విలీన మండలాల వాసుల్లో భయం తొలగిపోలేదు.

కొన్ని గ్రామాల్లో వరద దగ్గడంతో తమ ఇళ్లు ఎలా ఉన్నాయో చూసేందుకు పలువురు వెళ్తున్నారు. పగిలిన ఇంటి గోడలు, దెబ్బతిన్న ఇళ్లు దర్శనమివ్వడంలో బోరుమన్నారు. తాజా వరదలకు విఆర్.పురం మండలంలోని ఒడ్డుగూడెం కాలనీ నుంచి ఒడ్డుగూడెం వరకు ఉన్న రహదారి పూర్తిగా కొట్టుకుపోయింది. ధర్మతాలగూడెం నుంచి కూనవరం వెళ్లే రహదారి పరిస్థితి ఈ విధంగానే ఉంది. కన్నాయిగూడెం నుంచి రామవరం వరకు రోడ్డుపై పెద్ద ఎత్తున మట్టి పేరుకుపోయింది. ఈ రోడ్డుపై పలువురు వాహనదారులు జారి కిందపడ్డారు. పునరావాస కేంద్రంలో ఉల్లిపాయలు, బంగాళదుంపలు, నూనె, పప్పు మాత్రమే ఇచ్చారని, కూరగాయలు ఇవ్వలేదని పలువురు వాపోయారు. ప్రభుత్వం ప్రకటించిన రూ.3 వేలు తక్షణం ఇవ్వాలని కోరుతున్నారు. పశ్చిమగోదావరి జిల్లా ఆచంట మండలం పెదమల్లం, కోడేరు పుష్కర ఘాట్లలో మూడు అడుగుల మేర నీటిమట్టం తగ్గింది.

వరద నీటి నుంచి బయటపడుతున్న లంకలు

ధవళేశ్వరం కాటన్ బ్యారేజీ వద్ద నీటిమట్టం తగ్గడంతో తూర్పుగోదావరి, డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లాల్లోని లంకలు వరద నీటి నుంచి క్రమంగా బయటపడుతున్నాయి. వరదల ప్రభావం 21,492 కుటుంబాలపై చూపింది. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో 12 మండలాల్లో 47 ఆవాసాలు ముంపు బారిన పడ్డాయి. సహాయ కార్యక్రమాల నిమిత్తం 75 బోట్లను వినియోగిస్తున్నారు. అల్లవరం మండలం బోడసకుర్రు, ముమ్మిడివరం మండలం ఠానేలంక, రాజమహేంద్రవరంలో ఏర్పాటు చేసిన రెండు పునరావాస కేంద్రాలు కొనసాగుతున్నాయి. ఈ నాలుగు పునరావాస కేంద్రాల్లో 1,219 మంది నిర్వాసితులు పునరావాసం పొందుతున్నారు. కాజ్‌వేలపై వరద నీటి ప్రవాహం తగ్గడంతో రాకపోకలు కొనసాగుతున్నాయి. లంకల్లో కొంతవరకూ నీరు వెనక్కి లాగడంతో ఇళ్లను శుభ్రం చేసుకునే పనిలో బాధితులు నిమగ్నమయ్యారు. యలమంచిలి మండలంలోని కనకాయలంక, బాడవ, పెద్దలంక, యలమంచిలి లంక, లక్ష్మీపాలెం, అబ్బిరాజుపాలెం, దొడ్డిపట్ల పల్లిపాలెం తదితర గ్రామాల్లోని ప్రజలు రాకపోకలకు నాటు పడవలను ఆశ్రయిస్తున్నారు.

ఇతర రాష్ట్రాలకు రాకపోకలు పునరుద్ధరణ

చింతూరు మండలంలోని జాతీయ రహదారి 30 వద్ద వరద నీరు పూర్తిగా తగ్గడంతో భద్రాచలం, రాజమండ్రి, ఒడిశా, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాలకు రాకపోకలు పునరుద్ధరణ జరిగాయి. శబరి నది నీటిమట్టం 38 అడుగులకు చేరడంతో శబరి ఒడ్డు, చింతూరు మార్కెట్‌కు వెళ్లే రహదారి వరద ముంపు నుంచి బయటపడింది. జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ కూనవరం మండలంలోని గిరిజన గురుకుల బాలికల పాఠశాలలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాన్ని రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీషా దేవితో కలిసి సందర్శించారు. ప్రభుత్వం మంజూరు చేసిన రూ.3 వేల నగదును, 25 కిలోల ఉచిత బియ్యాన్ని పంపిణీ చేశారు. తమకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ అందించాలని కలెక్టర్‌కు పలువురు విజ్ఞప్తి చేశారు.

ఇసుక సరఫరాలో సమస్యలు రానివ్వొద్దు : మంత్రి కొల్లు రవీంద్ర

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఉచిత ఇసుక విధానాన్ని తీసుకొచ్చిందని, ఇసుక రవాణాలో ప్రజలకు సమస్యలు రాకుండా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర గనులు, మైనింగ్, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర ఆదేశించారు. రాష్ట్ర సచివాలయంలో ఇసుక సరఫరాపై మంత్రి తన చాంబర్‌లో మంగళవారం ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించారు. జిల్లాల వారీగా ఇసుక లభ్యత, ధరలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. గనులు, ఎక్సైజ్ శాఖ ముఖ్య కార్యదర్శి ముఖేష్‌కుమార్ మీనా రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రాంతాల్లో ఇసుక లభ్యత, ధరలకు సంబంధించిన అంశాలను మంత్రికి వివరించారు. ఈ సందర్భంగా మంత్రి రవీంద్ర మాట్లాడుతూ ప్రజల డిమాండ్ మేరకు ఇసుకను అందుబాటులో వుంచేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వం నిర్ణయించిన ధరలకు మించి ఎక్కడా అమ్మకూడదని, అవసరమైన నిఘా ఏర్పాటు చేయాలని అన్నారు. ఈ సమావేశంలో ఎపి ఎండిసి ఎమ్‌డి ప్రవీణ్‌కుమార్, అధికారులు దేవకుమార్, అనసూయదేవి తదితరులుపాల్గొన్నారు.

యుటర్న్‌లలో బాబుది గిన్నిస్ రికార్డు : అంబటి రాంబాబు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఎన్నికలకు ముందు సంపద సృష్టించి సంక్షేమ పథకాలను రెట్టింపు పద్ధతిలో అమలు చేస్తామని వాగ్దానాలు చేసిన చంద్రబాబునాయుడు అధికారంలోకి రాగానే యుటర్న్ తీసుకుంటున్నారని మాజీ మంత్రి అంబటి రాంబాబు అన్నారు. మంగళవారం తాడేపల్లిలోని వైసిపి కేంద్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ యుటర్న్‌లలో చంద్రబాబుది గిన్నిస్ రికార్డు అవుతుందని వ్యాఖ్యానించారు. ఎన్నికల ప్రచార సమయంలో రాష్ట్రంలో భూముల సమగ్ర రీసర్వేను, ల్యాండ్ టైటిలింగ్ చట్టాన్ని తీవ్రంగా తప్పు పట్టిన చంద్రబాబు అదే చట్టాన్ని మరో రూపంలో అమలు చేసేందుకు పూనుకుంటున్నారని విమర్శించారు. భూముల రీసర్వేను రద్దు చేస్తున్నట్లు ప్రకటించి ఇప్పుడు నోరుమెదపడంలేదని అన్నారు.. సూపర్ సిక్స్‌ను అమలు చేయలేక చేతులెత్తేశారని అన్నారు. పెన్షన్‌లను రూ4 వేలుకు పెంచినట్లే పెంచి ఇప్పుడు అందులో అనర్హులు వున్నారని లబ్దిదారులను తగ్గించేందుకు ప్రయత్నాలు మొదలు పెట్టారని అన్నారు.

ధర్నా చేస్తున్న ఉక్కు ఉద్యోగులు

సకాలంలో వేతనాలు చెల్లించాలని 'ఉక్కు' ఉద్యోగుల ధర్నా

ప్రజాశక్తి - ఉక్కునగరం (విశాఖపట్నం)

వైజాగ్ స్టీల్‌ప్లాంట్ ఉద్యోగులకు ప్రతినెలా ఒకటో తారీఖున వేతనం చెల్లించాలని స్టీల్‌ప్లాంట్ ఎంప్లాయీస్ యూనియన్ గౌరవాధ్యక్షులు జె.అయోధ్యరామ్ డిమాండ్ చేశారు. వేతన సమస్యపై మంగళవారం స్టీల్ ఇడి (వర్క్స్) భవనం ఎదుట సంఘం ఆధ్వర్యాన ధర్నా నిర్వహించారు. అనంతరం కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరు మాసాలుగా ఉద్యోగులకు సకాలంలో జీతాలు చెల్లించడం లేదని తెలిపారు. జీతం ఉద్యోగుల హక్కు అని, ప్రతి నెలా 1న చెల్లించడం యాజమాన్య కనీస బాధ్యతని గుర్తు చేశారు. ప్రస్తుత ఉక్కు యాజమాన్యం ఉద్యోగుల జీతాలను చివరి ప్రాధాన్యతగా తీసుకోవడం దుర్మార్గమన్నారు. ఉద్యోగులకు అవసరమైన కేవలం రూ.86 కోట్లు సమకూరడం లేదని యాజమాన్యం ఆడుతున్న నాటకాలను తక్షణం కట్టిపెట్టాలని డిమాండ్ చేశారు. సంఘం ప్రధాన కార్యదర్శి యు.రామస్వామి మాట్లాడుతూ ఉద్యోగుల జీతాల నుండి పిఎఫ్, త్రిఫ్ట్, ఎల్ఐసి తదితర సంస్థలకు మొత్తాలను సకాలంలో చెల్లించకపోవడం శోచనీయమన్నారు. ఉద్యోగుల సొమ్మును పెట్టుబడిగా వినియోగించుకోవడం చట్టరీత్యా నేరమని తెలిపారు. పిఎఫ్‌కి రూ.250 కోట్లు, త్రిఫ్ట్‌కి రూ.50 కోట్లను తక్షణమే వడ్డీతో సహా చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్మికుల ధర్నాకు స్పందించిన స్టీల్ ఇడి (వర్క్స్) సొప్తి మాట్లాడుతూ సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తానన్నారు. ధర్నాలో నాయకులు పి.శ్రీనివాసరాజు, బి.అప్పారావు, కె.గంగాధర్, టివికె.రాజు, మరిడయ్య, నీలకంఠం, పుల్లారావు, మహేష్, శ్రీనివాస్, రాజా, అరుణ్ కుమార్, పవన్, మొహిద్దీన్, శ్రీనివాస్ రెడ్డి, మధుసూదన్ పాల్గొన్నారు.

విఆర్‌ఎలతో రాత్రిపూట డ్యూటీలు చేయించే మెమోను ఉపసంహరించాలి

- సిసిఎల్ఎకు ఎపి గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం వినతి

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

సర్వీస్ రూల్స్ నిబంధనలకు విరుద్ధంగా విఆర్‌ఎలతో రాత్రిపూట డ్యూటీలు చేయించడం తగదని, ప్రభుత్వం వెంటనే ఇందుకు సంబంధించిన మెమోను ఉపసంహరించుకోవాలని ఎపి గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు మంగళవారం ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు టి. అంజి, వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ బంధగీ సాహెబ్, ప్రధాన కార్యదర్శి కె.ఉమామహేశ్వరరావులు సిసిఎల్ఎ జయలక్ష్మిని కలిసి వినతి పత్రం అందజేశారు. ఖాళీగా ఉన్న అటెండర్, వాచ్‌మెన్, రికార్డు అసిస్టెంట్, విఆర్‌ఓ పోస్టులను అర్హులైన విఆర్‌ఎలకు ప్రమోషన్లు ఇచ్చి భర్తీ చేయాలని, తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్న విధంగా మన రాష్ట్రంలో కూడా విఆర్‌ఎలకు కూడా పే స్కేలు అమలు చేయాలని వారు కోరారు. నిత్యం పెరుగుతున్న నిత్యావసర సరుకుల ధరలు, విద్య, వైద్య ఖర్చులతో పాటు కరెంట్ చార్జీలు, చెత్తపన్ను, భారాలతో విఆర్‌ఎ కుటుంబాలు సతమతమవుతున్నాయని, ఎపి గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం పేర్కొంది. సమాజంలో చిన్నా పెద్ద తేడా లేకుండా మహిళలపైన జరుగుతున్న అత్యాచారాలు, అరాచకాలను చూస్తూనే.. మహిళా విఆర్‌ఎలు కూడా రాత్రి పూట డ్యూటీలు చేయాలంటూ అనేక జిల్లాల్లో రెవెన్యూ అధికారులు ఆదేశాలు జారీ చేస్తున్నారని సిసిఎల్‌ఎ దృష్టికి తీసుకువచ్చారు. తక్షణమే ఇటువంటి ఉత్తర్వులను ఉపసంహరించాలని కోరారు.

కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పిస్తున్న నాయకులు

విధుల నుండి తొలగించొద్దు

- కలెక్టరేట్ వద్ద స్కీం వర్కర్ల ధర్నా

ప్రజాశక్తి - అనంతపురం కలెక్టరేట్

తమపై తొలగింపు చర్యలను ఆపాలని, ఇప్పటికే తొలగించిన వారిని విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ సిఐటియు ఆధ్వర్యంలో మంగళవారం అనంతపురం కలెక్టర్ కార్యాలయం వద్ద స్కీం వర్కర్లు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా సిఐటియు అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎం నాగమణి, ఎస్ నాగేంద్రకుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం ఏర్పడ్డాక జిల్లాల్లో స్కీం వర్కర్లపై స్థానిక రాజకీయ నాయకులు దాడులు జరుగుతున్నాయని, బలవంతంగా రాజీనామాలు చేయిస్తున్నారని విమర్శించారు. 2003 నుండి పనిచేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికులను 670 మందిని తొలగించారన్నారు. వారిలో ఎక్కువమంది ఒంటరి మహిళలు ఉన్నారని, వారిపై ఎలాంటి ఆరోపణలూ లేకపోయినా స్థానిక నాయకులు చెప్పారని అధికారులు తొలగిస్తున్నారని విమర్శించారు. గ్రామ సంఘం తీర్మానం, సభ్యుల అనుమతి లేకుండానే 20 ఏళ్లుగా పనిచేస్తున్న విఒఎలను అక్రమంగా తొలగిస్తున్న సిసిలు ఎపిఎం అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తొలగించిన విఒఎలను విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్‌కు, ఐకెపి పిడికి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వెంకటనారాయణ, ఎటిఎం నాగరాజు, శ్రీనివాసులు, ఎండిఎం జిల్లా కోశాధికారి సరస్వతి, విఒఎ జిల్లా కమిటీ సభ్యులు నాగభూషణ, పాతన్న, విఒఎలు, ఎండిఎం కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

ఓటీ విషయంలో వివక్ష

- రక్షణ రంగ కార్మికుల ఉద్యమానికి మద్దతు
- సెంట్రల్ గవర్నమెంట్ ఎంప్లాయీస్ కో- ఆర్డినేషన్ కమిటీ ఛైర్మన్

ప్రజాశక్తి - కలెక్టరేట్ (విశాఖపట్నం)

మీడియా సమావేశంలో మాట్లాడుతున్న రెడ్డి వెంకటరావు

పలు డిమాండ్ల సాధన కోసం రక్షణ రంగ కార్మికులు దేశవ్యాప్తంగా చేపట్టిన ఉద్యమానికి మద్దతు తెలుపుతున్నట్లు సెంట్రల్ గవర్నమెంట్ ఎంప్లాయీస్ కో - ఆర్డినేషన్ కమిటీ ఛైర్మన్ రెడ్డి వెంకటరావు వెల్లడించారు. మంగళవారం జగదాంబ దరి సిఐటియు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఓటీ విషయంలో వివక్షతను విడనాడాలన్నారు. ఎనిమిదో వేతన సంఘం వెంటనే నియమించాలని, పాత పెన్షన్ స్కీమ్‌ను పునరుద్ధరించాలని, కేంద్ర ప్రభుత్వ శాఖలలో ఖాళీగా ఉన్న లక్షల ఉద్యోగాలను భర్తీ చేయాలని, రక్షణ, రైల్వే, ప్రభుత్వ రంగ సంస్థలలో కార్పొరేటీకరణ, ప్రయివేటీకరణ నిలుపుదల చేయాలని, లేబర్ కోడ్స్‌ను రద్దు చేయాలని, నిలుపుదల చేసిన 18 నెలల డిఎను చెల్లించాలని, సంప్రదింపుల కమిటీ సమావేశాలు రెగ్యులర్‌గా జరపాలని, రద్దుచేసిన యూనియన్ల గుర్తింపును పునరుద్ధరించాలని దేశవ్యాప్తంగా రక్షణ రంగ ఉద్యోగులు పోరాడుతున్నారని తెలిపారు. అఖిల భారత ఆందోళనకు తోడు విశాఖ రక్షణ రంగ ప్రత్యేక సమస్యలపై డిఫెన్స్ కో-ఆర్డినేషన్ భాగస్వామి పక్షాలు వారం రోజులుగా చేస్తున్న ఆందోళనకూ సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నామన్నారు. విశాఖ రక్షణ రంగ సంస్థలలో పనిచేస్తున్న కార్మికులకు అన్ని అలవెన్సులు కలుపుకొని చేసిన అదనపు పని గంటలకు ఓటీ చెల్లించే విషయంలో తీవ్రమైన వివక్ష కొనసాగుతోందని ఆవేదన వెలిబుచ్చారు. ముంబయిలో పనిచేస్తున్న అందరికీ కోర్టు కేసులతో సంబంధం లేకుండా అన్ని అలవెన్సులు కలుపుకొని ఓటీ లెక్క కట్టి ఇస్తున్నారని గుర్తుచేశారు. సమావేశంలో సిఐటియు విశాఖ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్‌కెఎస్‌వి.కుమార్, ఎపి పబ్లిక్ సెక్టార్ కో-ఆర్డినేషన్ కమిటీ కో-కన్వీనర్ ఎస్.జ్యోతీశ్వరరావు, సెంట్రల్ గవర్నమెంట్ ఎంప్లాయీస్ కో-ఆర్డినేషన్ కమిటీ కన్వీనర్ కె.గోపాలకృష్ణ పాల్గొన్నారు.

ఇంటర్ అర్హతతో ఐటిలో విద్య, ఉపాధి

• అకడమీ సిఇఒ సుర్జీత్ సింగ్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఇంటర్మీడియట్ విద్య పూర్తిచేసుకున్న విద్యార్థులకు ఐటి సేవలకు తోడ్పడే డిజిటల్ సపోర్ట్ విద్యను [illegible] అందజేయనున్నట్లు ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ అకాడమీ సిఇఒ ఎన్.సుర్జీత్సింగ్ తెలిపారు. విద్యార్థులకు దేశంలో పేరొందిన హెచ్సిఎల్ కంపెనీలో డిజిటల్ విద్యను అందించి ఉపాధి కల్పిస్తామని మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉపాధి పొందుతూనే విద్యార్థులు ఉన్నత విద్యను సైతం పొందవచ్చని వెల్లడించారు. ఈ ఐటి విద్యను పొందడానికి 2022-23, 2023-24 విద్యాసంవత్సరాల్లో ఇంటర్ పూర్తిచేసిన విద్యార్థులు అర్హులని తెలిపారు. శిక్షణ అనంతరం 75శాతం మార్కులతో ఉత్తీర్ణత సాధిస్తే ఉపాధి పొందేందుకు అర్హులని పేర్కొన్నారు. ఆన్లైన్లో రిజిస్ట్రేషన్ కోసం registrations.hcltech-bee.com వెబ్సైట్లో వివరాలు పొందుపరిచినట్లు వెల్లడించారు.

ఐదేళ్లలో 1.74 లక్షల ఎకరాల భూదోపిడీ

• మంత్రి రాంప్రసాద్ రెడ్డి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

గత ఐదేళ్లలో ఎన్నడూ లేనివిధంగా రాష్ట్రంలో భూదోపిడీ జరిగిందని, సుమారు 1.74 లక్షల ఎకరాలను వైసిపి నేతలు స్వాహా చేశారని రాష్ట్ర రవాణా, యువజన, క్రీడాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాదరెడ్డి అన్నారు. టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి కంభంపాటి రామ్మోహనరావుతో కలిసి పార్టీ కార్యాలయంలో మంగళవారం గ్రీవెన్స్ కార్యక్రమం నిర్వహించారు. ప్రజలు అందించిన వినతులు, ఫిర్యాదులను స్వయంగా తీసుకున్నారు. అనంతరం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మండిపల్లి మాట్లాడుతూ ప్రజల నుంచి వచ్చిన సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామని తెలిపారు. ఒక రోజు ఆలస్యమైనా చెప్పిన పథకాలన్నీ అమలు చేస్తామన్నారు. జగన్ హయాంలో ప్రభుత్వ భూములను ప్రైవేట్ వ్యక్తులకు కట్టబెట్టి నిరుపేదలను [illegible] విమర్శించారు. చంద్రబాబు సిఎంగా భరోసా ఇవ్వడంతో నేతల వల్ల నష్టపోయిన ప్రజలు ప్రశ్నిస్తున్నారని కాని ఎక్కడా దాడి చేయలేదన్నారు. వైసిపి నేతలే దాడులు చేయించి టిడిపిపై నెపం మోపుతున్నారన్నారు. వైసిపి హయాంలో సహజ వనరులను దోచుకోవడం తప్ప చేసిన అభివృద్ధేమీ లేదన్నారు. గతంలో జగన్ ఢిల్లీకి వెళ్లి [illegible] నిధులేమీ తీసుకురాలేదన్నారు. చంద్రబాబు ఢిల్లీ వెళితే పోలవరానికి, రాష్ట్ర రహదారులకు నిధులు వస్తున్నాయని చెప్పారు. సివిల్ కాంట్రాక్టర్ నుంచి వందల కోట్లు, వేల ఎకరాలు సంపాదించే స్థాయి కి మాజీమంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఎలా ఎదిగారని ప్రశ్నించారు. ఉద్యోగ భద్రత కల్పించాలని ఆర్టీసీలో పనిచేస్తున్న రవాణా శాఖ ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు గ్రీవెన్స్లో మంత్రిని కోరారు.

రెండో విడత రుణమాఫీ విడుదల

• రైతు ప్రయోజనాలే ముఖ్యం : తెలంగాణ సిఎం

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

తెలంగాణ అసెంబ్లీ ప్రాంగణం నుంచే రైతు రుణమాఫీ రెండవ విడుత నిధుల పంపిణీ కార్యక్రమాన్ని సిఎం రేవంత్ రెడ్డి నిర్వహించారు. ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్కుమార్ కౌన్సిల్ చైర్మెన్ గుత్తా సుఖేందర్రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతోపాటు రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలందరి సమక్షంలో పలువురు రైతులకు చెక్కులు పంపిణీ చేసి సంబురాలు నిర్వహించారు. రెండో విడతగా రాష్ట్రంలో రూ.1.5లక్షల్లోపు పంట రుణాలున్న రైతులందరి రుణాలను మాఫీ చేస్తున్నట్లు సిఎం ప్రకటించారు. మొత్తం 6.40 లక్షల మంది రైతుల రుణ ఖాతాల్లో రూ.6198 కోట్లు జమ చేస్తున్నామని చెప్పారు. రైతు రుణమాఫీ పథకంలో భాగంగా జులై 18న తొలి విడతగా రూ. లక్ష లోపు రుణాలున్న రైతుల రుణాలను ప్రభుత్వం మాఫీ చేసిందన్నారు. రాష్ట్రంలో మొత్తం 11 లక్షల మంది రైతులకు రూ.6098 కోట్లు మాఫీ చేసిందని, మరో 12 రోజుల వ్యవధిలోనే రెండో విడతగా మరో రూ.6198 కోట్లు విడుదల చేశామన్నారు. తమకు రాజకీయ ప్రయోజనాలు ముఖ్యం కాదనీ, రైతుల ప్రయోజనాలే ముఖ్యమని సిఎం స్పష్టం చేశారు.

‘యర్రబల్లి ఎత్తిపోతల’ పూర్తయ్యేదెప్పుడో?

• తాగునీటి కోసం యురేనియం బాధితుల ఎదురుచూపులు
• 25 వేల ఎకరాల ఆయకట్టుకు సాగునీరు ప్రశ్నార్థకం

ప్రజాశక్తి- కడప ప్రతినిధి

వైఎస్ఆర్ జిల్లా పులివెందుల నియోజకవర్గ పరిధిలోని యర్రబల్లి-చిత్రావతి ఎత్తిపోతల పథకం పనులు ఎప్పటికి పూర్తవుతాయో తెలియని పరిస్థితి ఉంది. యురేనియం బాధితుల గ్రామాలకు తాగునీరు, రైతులకు సాగు నీరు అందించేందుకు ఉద్దేశించిన ఈ బృహత్తర పథకం పనులు నత్తనడకన సాగుతున్నాయి. సకాలంలో బిల్లులు విడుదల చేయకపోవడం, భూసేకరణలో ఫారెస్టు భూములకు క్లియరెన్స్ రాకపోవడం, రైతుల సమ్మతికి నియమించిన బృందాలు ఆశించిన ఫలితాలు రాబట్టలేకపోవడం ఇందుకు ప్రధాన కారణాలుగా ఉన్నాయి. యురేనియం కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (యుసిఐఎల్) ఆధ్వర్యాన 2007 నవంబర్ నుంచి చేపట్టిన యురేనియం తవ్వకాల వల్ల వేముల మండలంలోని కనంపల్లి, వేల్పుల, కనంకింద కొట్టాల, భూమయ్యగారిపల్లి, తుమ్మలపల్లి, మబ్బుచింతలపల్లి, రాచకుంటపల్లి నిర్వాసిత గ్రామాల్లో తాగునీరు కలుషితం కావడంతో చర్మ, ఇతర ప్రాణాంతక వ్యాధులు ప్రబలిన నేపథ్యంలో పెద్ద ఎత్తున అప్పట్లో ఆందోళనలు జరిగాయి. దీంతో, ఈ గ్రామాల ప్రజలకు పైప్లైన్ పనుల ద్వారా 200 ఎంసిఎఫ్టిల తాగునీటిని, వేముల, వేంపల్లి మండలాల్లోని మండలాల్లోని 20 వేల ఎకరాలకు సాగు నీటిని చిత్రావతి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ నుంచి అందించేందుకు యర్రబల్లి-గిడ్డంగివారిపల్లి ఎత్తిపోతల పథకాన్ని ప్రభుత్వం చేపట్టింది. 2021 జనవరిలో 48.36 కిలోమీటర్ల పైప్లైన్ పనులకు రూ.850 కోట్లతో టెండర్లు పిలిచింది. రెండు టిఎంసిల శుద్ధజలాన్ని ఎత్తిపోసే కాంట్రాక్టును ఎంఆర్కెఆర్ కన్స్ట్రక్షన్ సంస్థ దక్కించుకొని చిత్రావతి రిజర్వాయర్ నుంచి పైప్లైన్ పనులు చేపట్టింది. 2024 సంవత్సరం చివరి నాటికి ఈ

వేముల మండలం కణంపల్లిలో సాగుతున్న తాగునీటి పైప్లైన్ పనులు

పనులు పూర్తి కావాలి. 2022 నవంబర్ వరకు సుమారు ఐదు కిలోమీటర్ల మేరకు (15 శాతం) మాత్రమే పనులు చేసింది. ప్రభుత్వం బిల్లులు చెల్లించకపోవడంతో జూన్లో తాత్కాలికంగా పనులను నిలిపేసింది. అనంతరం వెల్లువెత్తిన విమర్శల నేపథ్యంలో మొదటి విడత కింద సుమారు రూ.40 కోట్ల మేరకు బిల్లులు చెల్లించడంతో పనులు కొనసాగిస్తోంది. పనులు నత్తనడకన సాగుతుండడంతో యుసిఐఎల్ పరిధిలోని గ్రామాల్లో 50 వేల మందికి తాగునీరు అందించాలనే లక్ష్యంగా నీరుగారుతోంది. యర్రబల్లి-చిత్రావతి ఎత్తిపోతల పథకం పైప్లైన్ను 29వ కిలోమీటరు వద్ద ఎనిమిది చెరువులకు 0.8 టిఎంసిల నీటిని మళ్లించేలా డిజైన్ చేశారు. ఎగువపల్లి, దిగువపల్లి, మురారిచింతల, అంబకంపల్లి, యర్రబల్లి, గంగమ్మకుంట చెరువులతోపాటు కోమన్నూతల వాగుకు నీటిని విడుదల చేయాల్సి ఉంది. ఇక్కడ 15 వేల ఎకరాల అదనపు ఆయకట్టు సాగులోకి రానుంది. ఇక్కడి నుంచి ప్రధాన పైప్లైన్కు అనుసంధానించడం ద్వారా 29 కిలోమీటర్ల నుంచి 48.36 కిలోమీటర్ల మధ్యన 90 మీటర్ల ఎత్తున 1.2 టిఎంసిల నిల్వ సామర్థ్యం కలిగిన గిడ్డంగివారిపల్లి రిజర్వాయర్ను నింపాల్సి ఉంది. గిడ్డంగివారిపల్లి రిజర్వాయర్ కింద మరో పది వేల ఎకరాల ఆయకట్టుకు డ్రిప్ ఇరిగేషన్ కింద నీరు అందించాలనే లక్ష్యంగా పెట్టుకున్నారు.

భూసేకరణతో జాప్యం

చిత్రావతి-యర్రబల్లి-గిడ్డంగివారిపల్లి ఎత్తిపోతల పథకం పనులకు భూసేకరణ సమస్య అడ్డంకిగా మారింది. లింగాల మండలం నుంచి వేముల మండలం వరకు 470 ఎకరాల భూములను సేకరించాల్సి ఉంది. ఇందులో 210 ఎకరాలు అటవీ శాఖకు చెందినవి కావడంతో అడ్డంకులు ఏర్పడ్డాయి. లింగాల, వేముల మండలాల పరిధిలోని కొంతమంది రైతులు 130 ఎకరాల భూములు ఇవ్వడానికి నిరాకరించడంతో ఎత్తిపోతల పనుల్లో స్తబ్దత నెలకొంది. ఎత్తిపోతల పనులకు ఎదురవుతున్న అడ్డంకుల్ని అధిగమించేందుకు అప్పటి కలెక్టర్ అధికారులతో కూడిన బృందాలను ఏర్పాటు చేశారు. భూసేకరణ సమస్య పరిష్కారానికి ప్రయత్నాలు చేస్తున్నప్పటికీ కొలిక్కి రాలేదు. భూ సేకరణకు రూ.40 కోట్లు అవసరమని అప్పట్లో అంచనా వేశారు.

పనులు పూర్తి చేస్తాం

చిత్రావతి-యర్రబల్లి ఎత్తిపోతల పథకం పనులు సకాలంలో పూర్తి చేయడంపై దృష్టి కేంద్రీకరించాం. తాగు, సాగునీటి అవసరాల నేపథ్యంలో నిర్దేశిత గడువులోగా పనులు పూర్తి చేస్తాం.

- ఎం.మల్లికార్జునరెడ్డి,
ఇరిగేషన్ చీఫ్ ఇంజినీర్, కడప

భౌతికకాయం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

సిపిఎం సానుభూతిపరులు శిరోమణి కన్నుమూత

• నివాళులర్పించిన మాజీ ఎంపి మధు, రాష్ట్ర నాయకులు
• నేడు తెనాలిలో అంత్యక్రియలు

ప్రజాశక్తి-తెనాలి (గుంటూరు జిల్లా)

సిపిఎం రాష్ట్ర మాజీ నాయకులు పరుచూరి నాగేశ్వరరావు భార్య శిరోమణి (88) మంగళవారం తుది శ్వాసవిడిచారు. వయో భారంతో ఆమె తుదిశ్వాస విడిచారు. తెనాలి పురపాలక సంఘం పరిధిలోని ఉన్నత పాఠశాల్లో ఉపాధ్యాయినిగా పనిచేసి ఉద్యోగ విరమణ పొందిన ఆమె కొంత కాలంగా కుమారుడు డాక్టర్ అజయ్కుమార్తో కలిసి నెల్లూరులో ఉంటున్నారు. ఆమెకు కూతురు, కుమారుడు ఉన్నారు. భౌతికకాయాన్ని తెనాలిలోని ఆమె స్వగృహానికి తీసుకొచ్చారు. బుధవారం ఉదయం 10 గంటలకు అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు కుమారుడు తెలిపారు. భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించిన రాజ్యసభ మాజీ సభ్యులు మధు మాట్లాడుతూ.. సిపిఎం రాష్ట్ర నాయకులుగా పరుచూరి నాగేశ్వరరావు అంకిత భావంతో పనిచేశారన్నారు. శిరోమణి ఉపాధ్యాయినిగా ఎందరినో తీర్చిదిద్దారని, ఆమె కుమారుడు అజయ్ కుమార్ను ప్రజాసేవకు అంకి తం చేస్తూ నెల్లూరులోని పుచ్చలపల్లి సుందరయ్య స్మారక రామచంద్రారెడ్డి ప్రజా వైద్యశాలకు పంపించారని కొనియాడారు. సిపిఎం సీనియర్ నాయకులు ములకా శివసాంబిరెడ్డి మాట్లాడుతూ.. ప్రజాతంత్ర ఉద్యమాల్లో నాగేశ్వరరావు పాత్ర కీలకమైందని, తెలంగాణా సాయుధ పోరాటంలోనూ కీలకంగా వ్యవహరించారని గుర్తు చేశారు. అజయ్కుమార్ మాట్లాడుతూ.. తన తల్లి తెనాలి పట్టణంలోనే దాదాపు 40 ఏళ్ల ఉపాధ్యాయినిగా సేవలందించి, కుటుంబాన్ని కూడా ఉన్నతంగా తీర్చిదిద్దారన్నారు. శిరోమణి మృతికి సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డి.రమాదేవి సంతాపం వ్యక్తం చేశారు. నివాళులర్పించిన వారిలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వై.వెంకటేశ్వరరావు, రాష్ట్ర కమిటీ సభ్యులు పి.మురళీకృష్ణ, జె.జయరాం. జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వై.నేతాజి, ఎన్.భావన్నారాయణ, కుమార్ పంప్స్ అధినేత కొత్త సుబ్రహ్మణ్యం తదితరులున్నారు.

శ్రీశైలం పది గేట్లు ఎత్తివేత

• సాగర్కు 2,75,700 క్యూసెక్కులు విడుదల

ప్రజాశక్తి -శ్రీశైలం ప్రాజెక్టు

ఎగువ ప్రాంతాల నుంచి గంట గంటకు కృష్ణా వరద ప్రవాహం పెరుగుతుండడంతో మంగళవారం రాత్రి తొమ్మిది గంటల సమయానికి శ్రీశైలం పది గేట్లను పది అడుగుల మేర పైకి ఎత్తి దిగువ సాగర్కు 2,75,700 క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు. జూరాల నుంచి 2,81,196 క్యూసెక్కులు, తుంగభద్ర ద్వారా 1,07,246 క్యూసెక్కులతో కలిపి 3,88,442 క్యూసెక్కుల నీరు శ్రీశైలంలోకి వచ్చి చేరుతున్నాయి. జలాశయ గరిష్ట నీటి మట్టం 885 అడుగులు కాగా ప్రస్తుతం 883.50 అడుగులకు చేరింది. నీటి నిల్వ సామర్థ్యం 215 టిఎంసిలు కాగా ప్రస్తుతం 207.4103 టిఎంసిలుగా నమోదైంది. తెలంగాణ పరిధిలోని ఎడమ గట్టు భూగర్భ జలవిద్యుత్తు కేంద్రంలో గడచిన 24 గంటలలో 35,315 క్యూసెక్కుల నీటితో 18.437 మిలియన్ యూనిట్ విద్యుత్తు

ఉత్పత్తిని, కుడిగట్టు జల విద్యుత్తు కేంద్రంలో 25,684 క్యూసెక్కుల నీటితో 15.201 మిలియన్ యూనిట్ల విద్యుత్తు ఉత్పత్తిని చేస్తూ దిగువ సాగర్కు 60,999 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. శ్రీశైలం బ్యాక్ వాటర్ నుంచి పోతిరెడ్డిపాడుకు 20,917 క్యూసెక్కులు, మహాత్మా గాంధీ కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్కు 1600 క్యూసెక్కులను విడుదల చేస్తున్నట్లు అధికారులు తెలిపారు.

మానవ అక్రమ రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు

• మంత్రి కొల్లు రవీంద్ర

ప్రజాశక్తి- కలెక్టరేట్ (కృష్ణా)

మానవ అక్రమ రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని, ముఖ్యంగా మహిళలకు, బాలలకు అన్ని విధాల రక్షణ కల్పిస్తామని రాష్ట్ర గనులు భూగర్భ వనరులు, ఆబ్కారీ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. కృష్ణా జిల్లా మచిలీపట్నం హిందూ కళాశాలలోని దైత శ్రీరాములు ఆడిటోరియంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ‘ప్రపంచ మానవ అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం’లో ఆయన పాల్గొన్నారు. తొలుత కృష్ణా జిల్లా సీనియర్ సివిల్ జడ్జి, సంస్థ కార్యదర్శి కె.వి.రామకృష్ణయ్యతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. కేంద్ర సంస్థ వెల్లడించిన వివరాల ప్రకారం రాష్ట్రంలో 2019-24 మధ్యకాలంలో దాదాపు 34 వేల మంది మహిళలు, చిన్నపిల్లలు తప్పిపోయారన్నారు. ఈ విషయం నారా చంద్రబాబు నాయుడు, పవన్ కల్యాణ్ ఇదివరకే ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చారని పేర్కొన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో మానవ అక్రమ రవాణా జరగకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. భవిష్యత్తుపైన ఆశలతో తమ కుమార్తెలను చదువుకోవాలని తల్లిదండ్రులు ప్రోత్సహిస్తే వారికి రక్షణ లేకుండా పోవడం విచారకరమన్నారు. గతంలో కో-ఎడ్యుకేషన్ కళాశాలలకు ఆడపిల్లలను పంపాలంటే తల్లిదండ్రులు ఇష్టపడేవారు కాదని, నేడు అన్ని రంగాల్లో మహిళలే ముందంజలో ఉన్నారని తెలిపారు. మహిళలకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చి వారి కోసం తిరుపతిలో పద్మావతి మహిళా విశ్వవిద్యాలయాన్ని మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు నెలకొల్పారన్నారు. విద్య, వైద్యానికి రాష్ట్ర ప్రభుత్వం అత్యధిక నిధులు ఖర్చు చేస్తుందని, మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేష్ నేతృత్వంలో విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు వస్తున్నాయని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం స్కిల్ సెన్సెస్ (నైపుణ్య గణన) చేపట్టిందని, తద్వారా నిరుద్యోగ యువతీ, యువకులకు నైపుణ్యాలతో కూడిన శిక్షణ ఇచ్చి ఉపాధి అవకాశాలు కల్పించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

వరద బాధితులకు నిత్యావసరాలను అందిస్తున్న మంత్రి, తదితరులు

వరద బాధితులను ఆదుకుంటాం

• బాడవ గ్రామంలో పర్యటించిన మంత్రి నిమ్మల

ప్రజాశక్తి - యలమంచిలి

వరద తగ్గి యథాస్థితికి చేరేవరకూ బాధిత కుటుంబాలను అన్నివిధాలుగా ఆదుకుంటామని రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు భరోసానిచ్చారు. శ్రీశైలంతో సహా అన్ని ప్రాజెక్టులూ వరద నీటితో నిండుకుంటున్నాయని తెలిపారు. మంగళవారం పశ్చిమగోదావరి జిల్లా యలమంచిలి మండలం బాడవ గ్రామాన్ని వరద నీరు దిగ్బంధించడంతో ఆరు కిలోమీటర్లు ట్రాక్టరుపై ప్రయాణించి వరద నీటిలోనే పర్యటన సాగించారు. వరద బాధితులను పరామర్శించి కష్టాలను అడిగి తెలుసుకున్నారు. నీట మునిగిన వరి పొలాలను పరిశీలించారు. వరద బాధితులకు ప్రభుత్వ సాయంగా 25 కిలోల బియ్యం, నిత్యావసర సరుకులు, కాయగూరలు అందజేశారు. ఈ సందర్భంగా మీడియాతో మంత్రి మాట్లాడుతూ.. శ్రీశైలం ప్రాజెక్టు ద్వారా పోతిరెడ్డిపాడు నుంచి ప్రతిరోజూ అవసరమైన నీటిని రాయలసీమకు అందిస్తున్నామన్నారు. హంద్రీ నీవా ద్వారా నీరు విడుదల చేయాలని ఆదేశించినా నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై చర్యలు తీసుకుంటామని చెప్పారు.

ఎల్టిసిజిపై పన్ను రద్దు చేయం

• మంత్రి పంకజ్ చౌదరి వెల్లడి

న్యూఢిల్లీ : దీర్ఘకాలిక పెట్టుబడి లాభాల (ఎల్టిసిజి)పై పన్నులను రద్దు చేసే ప్రతిపాదనేది లేదని కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి స్పష్టం చేశారు. 2022-23 ఆర్థిక సంవత్సరంలో కేంద్రానికి ఎల్టిసిజిపై రూ.98,681 కోట్ల ఆదాయం సమకూరిందని మంత్రి మంగళవారం రాజ్యసభకు తెలిపారు. ఈక్విటీ ఓరియెంటెడ్ మ్యూచువల్ ఫండ్స్లో దీర్ఘకాలిక పెట్టుబడి లాభాలపై పన్ను విధానాన్ని 2018 నుంచి కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తుంది. రూ.లక్ష వరకూ ఆదాయంపై పన్ను రాయితీ, మిగతా పెట్టుబడులపై 10 శాతం ఎల్టిసిజి పన్ను విధిస్తుంది. 2021-22లో రూ.86,075 కోట్ల ఎల్టిసిజి పన్ను వసూలైందని మంత్రి తెలిపారు. 2022-23లో 15 శాతం పెరిగి రూ.98,681

కోట్లుగా చోటు చేసుకుంది. 2018-19లో రూ.29,220 కోట్లు, 2019-20లో రూ.26,008 కోట్లు, 2020-21లో రూ.38,589 కోట్ల చొప్పున ఎల్టిసిజి పన్నులు వసూళ్లయ్యాయని వెల్లడించారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2024-25)లో ఈక్విటీలు లేదా మ్యూచువల్ ఫండ్స్లో పెట్టుబడులపై ఎల్టిసిజి పన్ను విధానాన్ని ఎప్పటి నుంచి రద్దు చేస్తారన్న సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రి పంకజ్ చౌదరి సమాధానం ఇచ్చారు. అటువంటి ప్రతిపాదనేదీ ప్రభుత్వం వద్ద లేదని స్పష్టం చేశారు. ఈక్విటీలు, మ్యూచువల్ ఫండ్స్లో పెట్టుబడులపై ఈ ఆర్థిక సంవత్సరం నుంచి ఎల్టిసిజి పన్నును 10 నుంచి 12.5 శాతం వరకు పెంచుతూ మోడీ సర్కార్ తాజా బడ్జెట్లో నిర్ణయం తీసుకుంది. అదే విధంగా రూ.లక్ష నుంచి రూ.1.25 లక్షల వరకూ ఎల్టిసిజి పన్ను మినహాయింపు పరిమితి పెంచింది. 12 నెలలకు పైగా గడువుతో మదుపు చేసిన పెట్టుబడులను దీర్ఘకాలిక పెట్టుబడులుగా పరిగణిస్తారు. షార్ట్ టర్మ్ క్యాపిటల్ గెయిన్స్ ట్యాక్స్ను 15 శాతం నుంచి 20 శాతానికి పెంచుతూ కేంద్రం నిర్ణయం తీసుకుంది. ఇన్వెస్టర్ కంపెనీ షేర్లను ఏడాది లోపు విక్రయిస్తే వాటిని షార్ట్ టర్మ్గా, ఏడాది పైబడి షేర్లను విక్రయించకుండా ఉంటే లాంగ్టర్మ్ పెట్టుబడులుగా పరిగణిస్తారు.

చైనా పెట్టుబడులపై ఆంక్షల కొనసాగింపు : మంత్రి పియూష్ గోయల్

న్యూఢిల్లీ : చైనా నుంచే వచ్చే విదేశీ పెట్టుబడులపై ఆంక్షలు కొనసాగుతాయని వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ తెలిపారు. చైనా పెట్టుబడులను ప్రోత్సహించే ఆలోచన లేదని మంగళవారం ఆయన పార్లమెంట్లో తెలిపారు. చైనా పెట్టుబడులను స్వాగతించడం ద్వారా తయారీ, ఎగుమతులకు మద్దతు లభించనుందని బడ్జెట్కు ముందు ఆర్థిక మంత్రి సీతారామన్ ప్రవేశ పెట్టిన ఆర్థిక సర్వేలో తెలిపారు. దీనిపై పీయూస్ గోయల్ తాజాగా మాట్లాడుతూ.. ఆర్థిక సర్వే తన కొత్త ఆలోచనలను, సొంత అభిప్రాయాలను ప్రస్తావిస్తుందని పేర్కొన్నారు. దానికి ప్రభుత్వం కట్టుబడాలనేది ఏమీ లేదన్నారు. చైనా నుంచి ఎఫ్డిఐలను ప్రోత్సహించడం ద్వారా దేశీయంగా తయారీని పెంచవచ్చని, తద్వారా ఇక్కడి నుంచి విదేశాలకు వస్తువులను ఎగుమతి చేయొచ్చని ఆర్థిక సర్వేలో మంత్రి సీతారామన్ పేర్కొన్నారు. అమెరికా, యూరప్ వంటి దేశాలు చైనాకు భారత్ ప్రత్యామ్నాయమని భావిస్తున్న నేపథ్యంలో ఆ ప్రయోజనాన్ని పొందొచ్చన్నారు. చైనా పెట్టుబడులను ఆహ్వానించి ఆ ఉత్పత్తులను ఎగుమతి చేయడం మెరుగైన ఆలోచనగా ఆర్థిక సర్వేలో పేర్కొన్నారు. 2020లో గల్వాన్ లోయలో చోటు చేసుకున్న ఉద్రికత్తత అనంతరం చైనా పెట్టుబడులపై భారత్ తీవ్ర ఆంక్షలు విధించింది. భారత్లోని సుమారు 200 చైనా యాప్లను నిషేధించింది. పొరుగు దేశాల ఎఫ్డిఐలకు కేంద్రం అనుమతిని తప్పనిసరి చేసింది. దీంతో అనేక పెట్టుబడులు వెనక్కి పోయాయి.

దేశంలో పసిడికి తగ్గిన డిమాండ్

అధిక ధరల ప్రభావం

న్యూఢిల్లీ : బంగారంపై అధిక ధరలు ఆ లోహం డిమాండ్ను దెబ్బతీశాయి. ప్రస్తుత ఏడాది ఏప్రిల్ నుంచి జూన్తో ముగిసిన రెండో త్రైమాసికంలో భారత బంగారం డిమాండ్లో 5 శాతం తగ్గి 149.7 టన్నులకు పడిపోయిందని వరల్డ్ గోల్డ్ కౌన్సిల్ (డబ్ల్యుజిసి) మంగళవారం తెలిపింది. గతేడాది ఇదే త్రైమాసికంలో 158.1 టన్నులకు డిమాండ్ ఉంది. ఇదే సమయంలో విలువ పరంగా బంగారం డిమాండ్ రూ.82,530 కోట్లుగా ఉండగా.. గడిచిన త్రైమాసికంలో ఈ డిమాండ్ 17 శాతం పెరిగి రూ.93,850 కోట్లుగా నమోదయ్యింది. అధిక ధరలు, ఎన్నికల సమయం, తీవ్రమైన వడగాల్పుల కారణంగా ఆభరణాల డిమాండ్లో తగ్గుదల చోటు చేసుకుందని డబ్ల్యుజిసి తెలిపింది. బంగారంపై ఇటీవల దిగుమతి సుంకాలను తగ్గింపు నేపథ్యంలో భవిష్యత్లో డిమాండ్ పెరిగే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. గడిచిన జూన్ త్రైమాసికంలో గ్లోబల్ గోల్డ్ డిమాండ్లో 4.16 శాతం పెరిగి 1,258.2 టన్నులకు చేరిందని వరల్డ్ గోల్డ్ కౌన్సిల్ (డబ్ల్యుజిసి) తెలిపింది.

గతేడాది ఇదే త్రైమాసికంలో పసిడి డిమాండ్ 1,207.9 టన్నులుగా చోటు చేసుకుంది. ఇదే సమయంలో సగటున ఔన్స్ ధర 2,338 డాలర్లు ఉండగా.. గడిచిన జూన్ త్రైమాసికంలో ఔన్స్ పసిడి ధర రికార్డ్ స్థాయిలో 2,427 డాలర్లకు చేరింది. సెంట్రల్ బ్యాంకులు, ఒటిసి మార్కెట్ నుంచి డిమాండ్ కారణంగా బంగారం ధరలు పెరిగాయని వరల్డ్ గోల్డ్ కౌన్సిల్ సీనియర్ మార్కెట్ అనలిస్ట్ లూయిస్ స్ట్రీట్ పేర్కొన్నారు.

వ్యవసాయ కార్మికులకు సంక్షేమ బోర్డు

రౌండ్ టేబుల్ సమావేశంలో తీర్మానం

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

వ్యవసాయ కార్మికులకు సంక్షేమ బోర్డు హామీని అమలు చేయాలని ఎపి వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం తీర్మానించింది. విజయనగరంలోని ఎన్పిఆర్ భవనంలో జిల్లా అధ్యక్షుడు గాడు అప్పారావు అధ్యక్షతన మంగలశారం జరిగిన ఈ సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి శ్రీనివాసరావు ప్రవేశపెట్టిన ఈ తీర్మానాన్ని సభ్యులంతా ఆమోదించారు.

సమావేశంలో మాట్లాడుతున్న వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు

ముఖ్య అతిథిగా హాజరైన వ్యవసాయ కార్మిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి వెంకటేశ్వర్లు టిడిపి అధికారంలోకి వస్తే వ్యవసాయ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేస్తామని ఎన్నికల ప్రణాళికలో ప్రకటించిందని, ఈ హామీని నమ్మి వ్యవసాయ కార్మికులు టిడిపి కూటమిని భారీ మెజారిటీతో గెలిపించారని అన్నారు. కాబట్టి ఇచ్చిన హామీని అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్రంలో కోటీ 40 లక్షల మంది వ్యవసాయ కార్మికులు ఉన్నారని, వారికి సొంత ఆస్తులు లేక కేవలం రెక్కలు నమ్ముకుని జీవిస్తున్నారని అన్నారు. ప్రభుత్వం నుంచి ఎటువంటి రక్షణ చట్టాలూ లేవన్నారు. దేశంలో ఎక్కడా వ్యవసాయ కార్మికులకు సమగ్ర చట్టం లేదన్నారు. కేరళలో 48 ఏళ్లుగా సంక్షేమ బోర్డు అమలు జరుపుతూ దేశంలోనే ఆదర్శంగా నిలిచిందని వివరించారు. ఈ నేపథ్యంలో టిడిపి ఇచ్చిన హామీని తక్షణం అమలు చేయాలని కోరారు. సమావేశంలో కౌలు రైతుల సంఘం జిల్లా కార్యదర్శి ఆర్ రాములు, ఎపి రైతు సంఘం జిల్లా కార్యదర్శి బి రాంబాబు, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి ఆర్ ఆనంద్, ఐద్వా జిల్లా సహాయ కార్యదర్శి కృష్ణవేణి, ఇఫ్టూ జిల్లా ఉపాధ్యక్షులు కె అప్పలరాజు, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు తమ్మినేని సూర్యనారాయణ, జిల్లా ప్రధాన కార్యదర్శి కె సురేష్ తదితరులు పాల్గొన్నారు.

జంతువుల అక్రమ రవాణా ఉపేక్షించొద్దు : పవన్కల్యాణ్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

వన్యప్రాణులకు, అటవీ సంపదకు నష్టం కలిగించినా, అక్రమ రవాణా చేసినా, ఉద్యోగులపై దాడులు చేసినా చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని ఉపముఖ్యమంత్రి, పర్యావరణ, అటవీశాఖల మంత్రి పవన్ కల్యాణ్ అటవీశాఖ ఉన్నతాధికారులను ఆదేశించారు. పల్నాడు జిల్లా విజయపురిసౌత్ రేంజ్ అటవీపరిధిలో అలుగు (పంగోలియన్)ను వేటాడి అక్రమ రవాణా చేసే ముఠాను అదుపులోకి తీసుకునే సమయంలో అటవీశాఖ ఉద్యోగులపై దాడికి సంబంధించి మంగళవారం ఆయన ఆరా తీశారు.

దాడి ఘటనపై పల్నాడు జిల్లా కలెక్టర్, ఎస్పిలతో ఫోన్లో మాట్లాడారు. నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. అటవీ ప్రాంత పరిసరాల్లో ప్రజలకు అటవీ, వన్యప్రాణి సంరక్షణ చట్టాలపై అవగాహన కల్పించాలని సూచించారు.

ఒలింపిక్స్లో మరో పతకం సంతోషదాయకం

పారిస్ ఒలింపిక్స్లో దేశానికి మరో పతకం దక్కడం సంతోషదాయకమని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. షూటర్లు సరబ్జోత్ సింగ్, మను బాకర్లకు అభినందనలు తెలిపారు. ఒకే ఒలింపిక్స్లో దేశం తరపున రెండు పతకాలు సాధించిన అథ్లెట్గా మనుబాకర్ క్రీడాభిమానులకు ఉత్తేజాన్నిచ్చారని పేర్కొన్నారు.

బజాజ్ ఫైనాన్స్తో డైమ్లర్ భాగస్వామ్యం

న్యూఢిల్లీ : సమగ్ర ఫైనాన్సింగ్ పరిష్కారాలను అందించేందుకు బజాజ్ ఫైనాన్స్తో ఒప్పందం కుదుర్చుకున్నట్లు డైమ్లర్ ఇండియా కమర్షియల్ వెహికల్స్ తెలిపింది. తన వాణిజ్య వాహన వినియోగదారులు, డీలర్షిప్లకు భాగస్వామ్యం ఆర్థిక పరిష్కారాలను అందించనున్నట్లు పేర్కొంది. ఇది తమ మొత్తం వాణిజ్య వాహన శ్రేణిలో ఫైనాన్సింగ్ ఎంపికల సౌలభ్యాన్ని, సౌకర్యాన్ని మెరుగుపరచే లక్ష్యంతో చేసుకున్న ఒప్పందమని డైమ్లర్ ఇండియా కమర్షియల్ వెహికల్స్ ప్రెసిడెంట్, చీఫ్ బిజినెస్ ఆఫీసర్ శ్రీరామ్ వెంకటేశ్వరన్ తెలిపారు.

గ్రాన్యూల్స్ ఇండియా రికార్డ్ లాభాలు

హైదరాబాద్ : ఔషధ ఉత్పత్తుల కంపెనీ గ్రాన్యూల్స్ ఇండియా రికార్డ్ లాభాలను సాధించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ నుంచి జూన్తో ముగిసిన తొలి త్రైమాసికం (క్యూ1)లో 181 శాతం వృద్ధితో రూ.134 కోట్ల నికర లాభాలు ప్రకటించింది. హైదరాబాద్ కేంద్రంగా పని చేస్తోన్న ఈ కంపెనీ గతేడాది ఇదే త్రైమాసికంలో రూ.48 కోట్ల లాభాలు నమోదు చేసింది. ఇదే సమయంలో రూ.985 కోట్లుగా ఉన్న రెవెన్యూ.. గడిచిన క్యూ1లో 20 శాతం పెరిగి రూ.1,180 కోట్లకు చేరింది. గడిచిన జూన్ త్రైమాసికంలో మెరుగైన ఫలితాలు సాధించామని గ్రాన్యూల్స్ ఇండియా లిమిటెడ్ సిఎండి కృష్ణ ప్రసాద్ చిగురుపాటి తెలిపారు. పేరా, ఎపిఐ, పిఎఫ్ఐ అమ్మకాల ధరల స్థిరీకరణలో క్షీణత ఉందని పేర్కొన్నారు.

మోతీలాల్ ఓస్వాల్ మొబిక్ 7వ ఎడిషన్ ఏర్పాటు

ముంబయి : మోతీలాల్ ఓస్వాల్ ఫైనాన్షియల్ సర్వీసెస్ (ఎంఒఎఫ్ఎస్ఎల్) 7వ ఎడిషన్ మోతీలాల్ ఓస్వాల్ బిజినెస్ ఇంపాక్ట్ కాన్ఫరెన్స్ (మొబిక్)ని నిర్వహించినట్లు తెలిపింది. ముంబయిలో జులై 27, 28 తేదిల్లో దీన్ని ఏర్పాటు చేసినట్లు పేర్కొంది. దేశ వ్యాప్తంగా ఫ్రాంచైజ్ నెట్వర్క్, అలాగే బ్రోకింగ్ సేవలలో అత్యుత్తమతను గుర్తించాలనే లక్ష్యంతో దీన్ని నిర్వహించినట్లు తెలిపింది. దేశంలో డిమ్యాట్ ఖాతాలు భారీగా పెరిగాయని.. స్టాక్ మార్కెట్లపై ఆసక్తి పెరిగిందని ఎంఒఎస్ఎఫ్ఎల్ సిఇఒ మోతిలాల్ ఓస్వాల్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి 1800 పైగా ప్రతినిధులు హాజరయ్యారని తెలిపారు.

సంపాదకీయం

నిర్లక్ష్యం వీడాలి...

ఐఎఎస్ కావాలన్న కలను నిజం చేసుకునేందుకు దేశ రాజధానిలో శిక్షణ పొందుతున్న ముగ్గురు అభ్యర్థులు ప్రాణాలు కోల్పోవడం అత్యంత విషాదకరం. వర్షాల కారణంగా సెల్లార్‌లోని లైబ్రరీలోకి భారీగా వరద నీరు రావడంతో, వారు బలయ్యారు. ఇది ముమ్మాటికీ మానవ నిర్లక్ష్య విషాదం! ఐఎఎస్ సహా ఏ ప్రభుత్వ ఉద్యోగం సంపాదించాలన్నా మహా నగరాల్లో లక్షలు ఖర్చు చేసి, కోచింగ్ తీసుకుంటేనే సాధ్యం అనే భావన అభ్యర్థుల్లోనూ, వారి తల్లిదండ్రుల్లోనూ ఉంది. దీన్ని ఆసరాగా తీసుకుని పుట్టగొడుగుల్లా లక్షల సంఖ్యలో కోచింగ్ సెంటర్లు పుట్టుకొస్తున్నాయి. ఢిల్లీలోనే వెయ్యికిపైగా సెంటర్లున్నాయి. అగ్నికీలల్లో హాహాకారాలు చేస్తూ 22 మంది విద్యార్థులు బలైన 2019 నాటి గుజరాత్ సూరత్‌లోని కోచింగ్ సెంటర్ ఘటనను గుర్తుకు తెచ్చేలా... నేటి ఘటన ముగ్గురిని జలసమాధి చేసింది. ఇలాంటి ఘటనలు జరిగినప్పుడు పాలకులు మొసలి కన్నీరు కార్చడం, హడావిడి చేయడం... ఆ తరువాత మరిచిపోవడం అలవాటుగా మారిపోవడమే ఈ విషాదాలకు కారణం.

భారీ వర్షాలు వరదలు వస్తే... ఢిల్లీ, ముంబై, బెంగళూరు, చెన్నై, హైదరాబాద్ తదితర మహా నగరాలన్నీ రోజుల తరబడి నీట మునగడం సర్వ సాధారణ విషయంగా మారిపోయింది. ఇటువంటి పరిస్థితుల్లో మరిన్ని జాగ్రత్తలు తీసుకోవాలన్న స్పృహ పాలకులు, అధికారుల్లో ఏ కోశానైనా ఉందా? భవనాల బేస్‌మెంట్లలో వెంటిలేషన్ ఉండదు. లోపలికి రావడం, బయటకు వెళ్లడం ఒక సవాలే. నీరు బయటకు వెళ్లే మార్గమే లేదు. వాహనాల పార్కింగ్, స్టోర్ రూమ్‌లు, విద్యుత్ పరికరాలు, జనరేటర్లు వంటి వాటికే సెల్లార్‌లు వినియోగించాలని నిబంధనలున్నాయి. ఎన్‌ఒసికి భిన్నంగా సెల్లార్‌లో రావూస్ ఐఎఎస్ అకాడమీ లైబ్రరీ ఏర్పాటు చేసింది. నెలకు రూ.5 వేలు ఫీజు చెల్లిస్తేనే లైబ్రరీలోకి అనుమతిస్తారని, బయో మెట్రిక్ డోర్ ఏర్పాటు చేశారని విద్యార్థులు చెబుతున్నారు. అది తెరుచుకోకపోవడం వల్లే తెలుగమ్మాయి తాన్యా సోనిసహా ముగ్గురు ప్రాణాలు కోల్పోయారు.

ఘటన జరిగిన తరువాత ఎనిమిదిమందిని అరెస్టు చేయడం, అధికారులపై చర్య తీసుకోవడం, బుల్డోజర్లతో కొన్ని ఆక్రమణలను తొలగించడం, రావూస్ అకాడమీ సహా 13 కోచింగ్ సెంటర్ల బేస్‌మెంట్ల మూత, సెల్లార్‌లలో నిర్మాణాలకు సీల్ వేయడం చకచకా జరిగిపోయాయి. ఘటనకు ముందే ఇలాంటి ప్రమాదానికి అవకాశముందంటూ ఎందరో ఫిర్యాదులు చేసినా ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్ (ఎంసిడి) మొద్దు నిద్రపోయింది. గత వారమే ఓ ఐఎఎస్ అభ్యర్థి విద్యుత్‌షాక్‌తో మరణించినా... చలనం లేదు. 'ఎన్‌ఒసి లేకుండా బేస్‌మెంట్‌లో తరగతి గది నడుపుతున్నారు... సరైన వెంటిలేషన్ కూడా లేదు. పెద్ద ప్రమాదం జరిగే అవకాశం ఉంది. విద్యార్థుల ప్రాణాలను పణంగా పెడుతున్నారు.' అంటూ ప్రమాదానికి గురైన సంస్థ విద్యార్థి ఒకరు నెల రోజుల క్రితమే ఎంసిడికి ఫిర్యాదు చేశారు. మధ్యలో రెండుసార్లు రిమైండర్లు పంపి... 'సార్.. ఇది అత్యవసర సమస్య.. విద్యార్థుల ప్రాణాలకు భద్రత కల్పించండి...' అంటూ మొరపెట్టుకున్నా... వినేవారే కరువయ్యారు. నేటికీ ఆ ఫిర్యాదు 'ప్రాసెస్'లోనే ఉంది! కనీస సౌకర్యాలు, భద్రత, వెంటిలేషన్ కూడా లేని నరకంలో ఉన్నామంటూ... లక్షలు ఫీజు కట్టిన ఓ విద్యార్థి సిజెఐకి లేఖ రాశారు. కోచింగ్ సెంటర్ల ధనాపేక్ష, అధికార యంత్రాంగం నేరపూరిత నిర్లక్ష్యానికి ఇకనైనా స్వస్తి పలకాలి.

ఈ పాపం ఎవరిది? ప్రతిపక్షాలను వేధిస్తూ ఢిల్లీ సిఎంను అరెస్టు చేయించి, బిల్లు ద్వారా రాష్ట్ర ప్రభుత్వ అధికారాలన్నీ లెఫ్టినెంట్ గవర్నర్‌కు కట్టబెట్టిన మోడీ నేతృత్వంలోని ఎన్‌డిఎ సర్కారుది కాదా? 15 ఏళ్లపాటు ఎంసిడిని ఏలి, అక్రమ కట్టడాలను అనుమతించిన బిజెపి పాలక వర్గానిది కాక ఇంకెవరిది! 67 కేంద్రాలకే ఎన్‌ఒసి ఉంటే.... ఢిల్లీలో వెయ్యికిపైగా కోచింగ్ సెంటర్లు నడిపేందుకు ఎందుకు అనుమతించారు? ఢిల్లీలో నిజమైన అధికారం చెలాయిస్తున్న కేంద్ర హోం మంత్రి ఈ ఘటనపై సమాధానం చెప్పాలి. విద్య వ్యాపారీకరణ, కేంద్రీకరణకు స్వస్తి చెప్పాలి. బహుళ అంతస్తుల భవన నిర్మాణ దశ నుంచి ప్రభుత్వ వివిధ శాఖలు సమన్వయంతో తనిఖీలు నిర్వహించి, ప్రజల భద్రతకు పూర్తి భరోసానివ్వాలి. నిర్లక్ష్యం వహించిన శాఖలను, సంబంధిత అధికారుల్ని కఠినంగా శిక్షించాలి.

మహనీయుల మాట

అఖండ ప్రజ్ఞత్వం అంటే...
ఒక్క శాతం ప్రోత్సాహం,
99 శాతం చెమటోడ్చి సాధించడం.
- థామస్ అల్వా ఎడిసన్,
ప్రసిద్ధ శాస్త్రవేత్త.

Thomas A Edison

కొత్త ప్రభుత్వం ముందున్న సవాళ్లు

విశ్లేషణ





వి. శ్రీనివాసరావు

> కొత్త ప్రభుత్వంపై ప్రజలు కోటి ఆశలు పెట్టుకున్నారు. పెద్ద సంఖ్యలో మంత్రుల దగ్గరకు ప్రత్యేకించి లోకేష్, పవన్ కళ్యాణ్‌ల దగ్గరకు వస్తున్న జనాల్ని చూస్తే అర్థమవుతుంది. వ్యక్తిగత సమస్యలే కాదు తెలుగుదేశం ఎన్నికల వాగ్దానాలు కూడా ప్రజల్లో ఆశలను సృష్టించాయి. ఎన్నికల ప్రణాళికలో పేర్కొన్న సూపర్ 6 సహా వివిధ అంశాలే కాకుండా యువగళం పాదయాత్ర సందర్భంలోనూ, చంద్రబాబు, పవన్ కళ్యాణ్ ఎన్నికల సభల్లోనూ ఆయా తరగతుల, ప్రాంతాల సమస్యల పరిష్కారానికి నాయకులు అనేక వాగ్దానాలు చేశారు. అధికారం చేపట్టడంతోనే ఐదు ఫైళ్ళపై సంతకాలు చేయడంతో ఈ ఆశలు మరింత పెరిగాయి. ఈ ఐదు అంశాలపై మొదటి క్యాబినెట్‌లో నిర్ణయాలు కూడా జరిగిపోయాయి. అయితే కీలకమైన సూపర్ 6 హామీల అమలుపై ఇంకా స్పష్టత రాలేదు. వీటిపై రకరకాల ప్రచారాలు సాగుతున్నాయి. వీటిపై ఇప్పటి వరకు రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి స్పష్టత ఇవ్వలేదు. ఈ వాగ్దానాలు ఎప్పటి నుండి అమలవుతాయి? ఎలా అమలవుతాయన్నది ముఖ్యమైన అంశం.

2024 ప్రజా తీర్పు రాష్ట్రంలో కొత్తగా కొలువు తీరిన పాత తెలుగుదేశం ప్రభుత్వానికి అనేక సవాళ్ళు విసురుతోంది. గత ప్రభుత్వంపై విసుగెత్తి తీవ్ర వ్యతిరేకతతో జనం ఓటేశారు. వైఎస్‌ఆర్‌సిపి కి 40 శాతం ఓట్లు వచ్చినా 11 సీట్లతో సరిపెట్టుకోవాల్సి వచ్చింది. ప్రజా తీర్పునకు అనుగుణంగా ప్రతిపక్షంలో కూర్చొని పోరాడడానికి బదులు రాష్ట్రపతి పాలన కోసం డిమాండ్ చేయడం, హోదా కోసం పాకులాడటం వల్ల ప్రజలు హర్షించరు. బిజెపిని బలపరిచి మట్టి కరిచినా, కేంద్రం పట్ల అదే లొంగుబాటు వైఖరి ప్రదర్శిస్తున్నది. ఫలితాలకు ముందు తిరిగి అధికారంలోకి వస్తామన్న ధీమాతో జగన్ మోహన్ రెడ్డి ఆశ్చర్యకరమైన ఫలితాలు చూస్తారని ప్రజలకు పజిల్ విసిరారు. కానీ ఆ ఫలితమే ఇలా ఉంటుందని ఆయన కలలో కూడా ఊహించి ఉండరు. ప్రజల ఆగ్రహం అర్థమవుతున్నా దానిపై ఆత్మావలోకనం చేసుకునే పరిస్థితి కూడా లేదు. చేసిన తప్పుల్ని దిద్దుకోవాలన్న ధోరణి కన్నా ప్రజలపై నింద మోపి తప్పుకునే ధోరణే ఎక్కువగా కనిపిస్తున్నది. ఒక బాధ్యతాయుతమైన ప్రతిపక్షంగా వ్యవహరిస్తూ తిరిగి ప్రజాభిమానాన్ని చూరగొనాలన్న కాంక్ష కనిపించడం లేదు. ప్రతిపక్షం బలహీనంగా ఉన్న నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ రాజకీయాలలో ప్రజలు, వారిని కదిలించే ఉద్యమాలు, సంఘాలే ప్రతిపక్షంగా వ్యవహరించే కొత్త పరిస్థితి ఏర్పడింది. ఆ రీత్యా ప్రజా సంఘాలు, వామపక్షాలపై మరింత బాధ్యత పెరుగుతుంది.

56 శాతం ఓట్లు, 164 సీట్లతో తెలుగుదేశం సారథ్యంలోని జనసేన, బిజెపి కూటమి అధికారాన్ని చేపట్టింది. కేంద్రంలో బిజెపి నాయకత్వంలోని ఎన్డీయే ప్రభుత్వాన్ని ఊతకర్రలేసి నిలబెట్టడంలో టిడిపి ది ముఖ్య పాత్ర. అలాగే రాష్ట్రంలో ప్రజా తిరస్కారానికి గురైన బిజెపికి జవసత్వాలు కల్పించి లేని గౌరవాన్ని ఆపాదించింది కూడా తెలుగుదేశమే. ఆ రీత్యా రాష్ట్రంలో భవిష్యత్తులో మతోన్మాదం పెచ్చరిల్లినా, రాజ్యాంగ మూల స్థంభమైన లౌకికవాదానికి దెబ్బ తగిలినా దానికి తెలుగుదేశమే బాధ్యత వహించాల్సి ఉంటుంది. తెలుగుదేశం అనుసరిస్తున్న ఈ హానికరమైన రాజకీయ వైఖరిని సిపిఐ(యం) తీవ్రంగా వ్యతిరేకిస్తుంది. ఒకవైపు లౌకికవాద పరిరక్షణకు, మరోవైపు రాష్ట్రానికి కేంద్రం చేస్తున్న విద్రోహానికి వ్యతిరేకంగా పోరాడుతూనే, మరోవైపు రాష్ట్ర ప్రజల న్యాయమైన హక్కుల సాధన కోసం, సమస్యల పరిష్కారం కోసం పోరాడాల్సిన బాధ్యత నేడు వామపక్షాలపై ఉంది.

మోడీని నెత్తికెత్తుకున్న జగన్ ఓటమి

వైసిపిపై ఆగ్రహంతో ప్రజలు తెలుగుదేశం కూటమికి ఘన విజయం చేకూర్చారు. తెలుగుదేశం, జనసేన కలవడం ఈ కూటమికి బలం చేకూర్చింది. మన రాష్ట్రానికి ద్రోహం చేసిన మతోన్మాద బిజెపితో కూటమి కట్టి నప్పటికి అనేక సెక్షన్లు టిడిపికి ఓటేశాయి. జగన్ ఓడిపోతే సంక్షేమ పథకాలు ఆగిపోతాయేమోనని భయపడినవారిని సూపర్ 6 లాంటి నినాదాలు ఆకర్షిం చాయి. గత ప్రభుత్వ తప్పుడు విధానాలు కొనసాగించినా, తామిచ్చిన హామీలు అమలు జరపకపోయినా ప్రజలు అంగీకరించబోరని ప్రత్యేకంగా చెప్పుకోవాల్సిన అవసరం లేదు. గత ప్రభుత్వ ఓటమి నుండి తెలుగుదేశం పాఠాలు నేర్చుకోవాలి.

జగన్ విధ్వంసకర, అప్రజాస్వామిక పద్ధతులే అతన్ని ఓడించాయని పైకి చూసేవారికి కనిపించవచ్చు. అది వాస్తవం కూడా. కానీ తెలుగుదేశం వాళ్ళు ఒప్పుకున్నా, ఒప్పుకోకపోయినా కనపడని ఒక ముఖ్యమైన కారణాన్ని వారు గుర్తించాలి. అది మోడీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వ విధానాలను తూచా తప్పకుండా ఇక్కడ జగన్ అమలు జరపటం ప్రజల ఆగ్రహానికి ప్రధాన కారణం. ఉదాహరణకు ఎన్నికల చివరి వారంలో తెలుగుదేశం ఒక పథకం ప్రకారం పేల్చిన ల్యాండ్ టైట్లింగ్ యాక్టు కేంద్ర ప్రభుత్వ ఒత్తిడితో తీసుకువచ్చిందే. అది మన రాష్ట్రంలో ఉన్న ప్రత్యేక పరిస్థితులకు వర్తించే చట్టం కాదు. అంతర్జాతీయ పెట్టుబడిదారుల సౌకర్యార్థం నీతి ఆయోగ్ తెచ్చిన ఈ చట్టాన్ని యథాతథంగా ప్రవేశపెట్టడం, రైతుల, పట్టణ మధ్యతరగతి ప్రజల ఆగ్రహానికి కారణమైంది. అప్పటికే పట్టాదారు పాసు పుస్తకాలపై జగన్ బొమ్మ వేయడం, సర్వే అనంతరం రికార్డుల ఒరిజినల్ కాపీలను తన దగ్గర పెట్టుకొని జిరాక్సు కాపీలు ఇస్తామనడం, రాష్ట్రంలో ఖజానా ఖాళీ అయి అప్పుల కోసం దొరికిన ఆస్తులు తాకట్టు పెట్టిన నేపథ్యంలో ప్రజల్లో భయాందోళనలు పెంచింది. అలాగే వ్యవసాయ పంపుసెట్లకు స్మార్ట్ మీటర్లు బిగించడం కూడా కేంద్రం ఆదేశాల మేరకు జరిగిందే. అప్పు తెచ్చుకోవడానికి కేంద్రం అనుమతివ్వాలంటే స్మార్ట్ మీటర్లు పెట్టాలన్న షరతు విధించింది. వెనకా ముందు ఆలోచించకుండా రైతుల మెడకు ఉరి బిగిస్తున్నామన్న అంచనా లేకుండా–గతంలో వైఎస్ రాజశేఖర రెడ్డికి ఉచిత విద్యుత్ తోడ్పడిందన్న చరిత్ర కూడా మరచిపోయి–మోడీ చెప్పినట్టు ఆడటం రైతుల్లో వ్యతిరేకతను పెంచింది. తనకు మెజారిటీ సీట్లు వస్తాయనుకున్న రాయలసీమలో సైతం ఆఖరికి వైఎస్‌ఆర్‌సిపి ని బలపరిచే రైతులు కూడా ఆ పార్టీకి వ్యతిరేకంగా ఓటేశారంటే వీటి ప్రభావం అర్థమవుతుంది. మూడు వ్యవసాయ చట్టాలకు పార్లమెంటులో మద్దతునివ్వడం, దానికి వ్యతిరేకంగా సాగిన రైతుల ఆందోళనకు దూరంగా వుండటం, వ్యవసాయాన్ని అదానీ లాంటి బడా కార్పొరేట్ కంపెనీలకు తాకట్టు పెడతారన్న అభిప్రాయాన్ని బలపర్చింది. ప్రత్యేక హోదా గురించి మాట్లాడకపోవటం, విభజన చట్టంలోని హామీలను మరిచిపోయి కేంద్రాన్ని నిలదీయకపోవటం, విశాఖ ఉక్కు ప్రైవేటీకరణకు పరోక్షంగా తలూపటం, పోలవరం నిర్వాసితులకు నిధులివ్వకపోయినా మౌనంగా ఆమోదించటం, కడప ఉక్కు ఫ్యాక్టరీకి శంకుస్థాపన చేసి వదిలేయటం, కృష్ణపట్నం, గంగవరం పోర్టులను అదానీ పరం చేయడం వగైరా వాస్తవాలన్నీ జగన్ లొంగుబాటుకు నిదర్శనాలు. ఈ అంశాలన్నీ జగన్‌పై వ్యతిరేకతను పెంచాయన్న వాస్తవాన్ని తెలుగుదేశం అంగీకరించలేకపోతే ఏ పాఠం నేర్చుకోనట్లే. ఒకవైపు వైఎస్‌ఆర్‌సిపి లౌకిక పార్టీగా మైనారిటీల పక్షం ఉంటానంటూనే మరోవైపు బిజెపికి మద్దతునివ్వటం, ఆ బిజెపి తెచ్చిన సిఎఎ, యుసిసి, చట్టాలను గట్టిగా వ్యతిరేకించకపోవటం, మణిపూర్‌లో దారుణ మారణకాండను ఖండించకపోవటం, ఢిల్లీలో మైనారిటీలపై దాడులను సహించటం మైనారిటీల్లో అనేక అనుమానాలు కలిగించింది. మైనారిటీ ఓట్లు తనకు గ్యారెంటీ అనుకున్న జగన్ ఆశలు ఆవిరవ్వడానికి ఇది ముఖ్యమైన కారణం. మోడీని నమ్ముకున్న జగన్ మునిగిపోయినట్లే మన పక్కనే ఒరిస్సాలో బిజెడి, తమిళనాడులో అన్నా డిఎంకె, కర్ణాటకలో జెడిఎస్, మహారాష్ట్రలో శివసేన (షిండే), తెలంగాణలో బిఆర్ఎస్, ఉత్తరప్రదేశ్‌లో మాయావతి, పంజాబ్‌లో అకాలీదళ్ ఇలా అనేక ప్రాంతీయ పార్టీలు బిజెపితో స్నేహం చేసి లొంగుబాటు వైఖరి తీసుకొని దెబ్బతిన్నాయి. బిజెపిపై తిరుగుబాటు చేసి ఎన్‌డిఎ నుండి బయటకు వచ్చిన నితీష్ ఆఖరి క్షణంలో తిరిగి బిజెపి గూటికి చేరినా తన ఉనికిని కాపాడుకోగలిగారు. బిజెపిని ఢీకొట్టి ఎస్‌పి, ఆర్‌జెడి, డిఎంకె, ఆమ్ ఆద్మీ, తృణమూల్ కాంగ్రెస్, శివసేన (ఉద్ధవ్ థాకరే) తమ బలాన్ని నిరూపించుకున్నాయి. గతంలో ప్రతిపక్షంలో ఉన్న కేంద్ర బిజెపి విధానాలకు తెలుగుదేశం కూడా జైకొట్టింది. వైసిపి అనుభవాల నుండి తెలుగుదేశం పాఠం నేర్చుకోకపోతే అదే అనుభవం పునరావృతం అవుతుంది. తెలుగుదేశం భవిష్యత్తును నిర్ణయించే ప్రధాన రాజకీయ అంశం ఇదే.

కొత్త ప్రభుత్వంపై కోటి ఆశలు

కొత్త ప్రభుత్వంపై ప్రజలు కోటి ఆశలు పెట్టుకున్నారు. పెద్ద సంఖ్యలో మంత్రుల దగ్గరకు ప్రత్యేకించి లోకేష్, పవన్ కళ్యాణ్‌ల దగ్గరకు వస్తున్న జనాల్ని చూస్తే అర్థమవుతుంది. వ్యక్తిగత సమస్యలే కాదు తెలుగుదేశం ఎన్నికల వాగ్దానాలు కూడా ప్రజల్లో ఆశలను సృష్టించాయి. ఎన్నికల ప్రణాళికలో పేర్కొన్న సూపర్ 6 సహా వివిధ అంశాలే కాకుండా యువగళం పాదయాత్ర సందర్భంలోనూ, చంద్రబాబు, పవన్ కళ్యాణ్ ఎన్నికల సభల్లోనూ ఆ యా తరగతుల, ప్రాంతాల సమస్యల పరిష్కారానికి నాయకులు అనేక వాగ్దానాలు చేశారు. అధికారం చేపట్టడంతోనే ఐదు ఫైళ్ళపై సంతకాలు చేయడంతో ఈ ఆశలు మరింత పెరిగాయి. ఈ ఐదు అంశాలపై మొదటి క్యాబినెట్‌లో నిర్ణయాలు కూడా జరిగిపోయాయి. అయితే కీలకమైన సూపర్ 6 హామీల అమలుపై ఇంకా స్పష్టత రాలేదు. వీటిపై రకరకాల ప్రచారాలు సాగుతున్నాయి. వీటిపై ఇప్పటి వరకు రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి స్పష్టత ఇవ్వలేదు. ఈ వాగ్దానాలు ఎప్పటి నుండి అమలవుతాయి? ఎలా అమలవుతాయన్నది ముఖ్యమైన అంశం.

పాత ప్రభుత్వ తప్పులను సరిదిద్దండి

గత ప్రభుత్వ హయాంలో పరిష్కారం కాకుండా పెండింగ్‌లో ఉన్న పోలవరం నిర్వాసితుల సమస్యను, ఏజెన్సీ యువతకు ఉద్యోగాలు కల్పించే జి.వో నెం.3 పునరుద్ధరణకు కొత్త ప్రభుత్వం ప్రాధాన్యతనివ్వాలి. కార్మికుల, ఉద్యోగుల సమస్యలను తక్షణం పరిష్కరించాలి. వైఎస్‌ఆర్‌సిపి తరహాలోనే చిరుద్యోగులపై వేధింపులు, కొన్ని చోట్ల తొలగింపులు జరుగుతున్నాయి. వారి ఉద్యోగాలకు భద్రత కల్పించాలి. సిపిఎస్‌ను రద్దు చేసి ఓపిఎస్‌ను పునరుద్ధరించాలన్న బలీయమైన కోర్కెను పరిగణనలోకి తీసుకోవాలి. పేదల నుండి అన్యాక్రాంతమైన కొన్ని లక్షల ఎకరాలు తిరిగి పేదలపరం చేయాలి. 596 జి.వో ను రద్దు చేస్తేనే పేద ప్రజల భూములకు రక్షణ దొరుకుతుంది. స్మార్ట్ మీటర్లు తొలగిస్తామన్న వాగ్దానాన్ని విస్మరించారు. విద్యా విధానాన్ని అస్తవ్యస్తం చేసిన 117 జి.వో, ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లో సీట్ల అమ్మకానికి ఉద్దేశించిన 107, 108 జి.వో లను ఉపసంహరించుకొని, విద్యా వ్యవస్థ సక్రమంగా నడిచేటట్లు చూడాలి. ఈ అంశాలపై కాల పరిమితితో కూడిన ఒక షెడ్యూలు ప్రకటిస్తే ప్రజలకు స్పష్టత వస్తుంది. లేకపోతే ఎప్పటికప్పుడు ఎదురు చూస్తూ నిరాశపడే పరిస్థితి ఏర్పడుతుంది.

ప్రజావాణిని గౌరవించండి

గత ప్రభుత్వం ప్రత్యేకించి ముఖ్యమంత్రి ప్రజావాణి వినడానికి సిద్ధపడలేదు. తమ నాయకులకు సైతం కనీసం ఇంటర్వ్యూలు ఇవ్వలేదు. ప్రజలు అనివార్యమై వీధుల్లోకి వస్తే నిర్బంధంగా అణచివేశారు. ప్రజా సమస్యలు పరిష్కరిస్తారా? లేదా అన్నది ఒక అంశమైతే కనీసం వారు చెప్పే బాధలనైనా వింటారా లేదా అన్నది మరో ముఖ్యమైన అంశం. కొత్త ప్రభుత్వం నిరంకుశ పద్ధతులకు స్వస్తి చెప్పి ప్రజాస్వామ్య హక్కులను గౌరవించాలి. కానీ అక్కడక్కడ జరుగుతున్న ఘటనలు పరిశీలిస్తే ఇప్పటికీ పోలీసు వైఖరిలో మార్పు రాలేదని అనిపిస్తుంది. ప్రజల తీర్పును గౌరవించి గత ప్రభుత్వ తప్పుడు విధానాలను మరో రూపంలో అనుసరించకుండా సమస్యల పరిష్కారానికి చర్చల పద్ధతిని పునరుద్ధరించాలి. రాష్ట్రానికి సంబంధించిన ముఖ్యమైన అంశాలపై అఖిలపక్ష సమావేశాలు జరిపే గత సాంప్రదాయాన్ని కొనసాగించాలి. గత ప్రభుత్వం ఉద్యమకారులపై మోపిన అక్రమ కేసులను ఉపసంహరించుకోవడం ఈ దిశగా మొదటి అడుగు అవుతుంది.

రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై ప్రభుత్వం తెచ్చిన శ్వేతపత్రం ఖాళీ ఖజానాను ఎలా నింపుకోవాలన్న దానిపై మల్లగుల్లాలు పడుతున్నట్లు కనిపిస్తున్నది. గత ప్రభుత్వం అప్పుల చిప్ప ఇచ్చిందని చెప్పి ఆ సాకుతో దానిని నింపుకోటానికి ప్రజలపై భారాలు వేసినా, చేసిన వాగ్దానాలు అమలు చేయకపోయినా ప్రజలు ఆమోదించరు. ఒకవైపు అప్పులు పెరుగుతున్నాయంటూ మరోవైపు రాజధాని నిర్మాణానికి రూ.15 వేల కోట్లు అప్పు తేవటం ఏమిటన్న ప్రశ్నకు ప్రభుత్వం దగ్గర సమాధానం లేదు. ప్రభుత్వ అప్పులు తీర్చడానికి ప్రజల్ని అప్పులపాలు చేయకూడదు. చట్టబద్ధంగా రాజధాని నిర్మాణానికి సహాయం చేయాల్సిన కేంద్రం బాధ్యత నుండి తప్పుకుందని చెప్పటానికి టిడిపి సాహసించలేకపోతున్నది. గత ప్రభుత్వం మోడీ పాపాలను తలకెత్తుకొని ఫలితం అనుభవించింది. రాజకీయ కారణాలతో ఈ ప్రభుత్వం ఆ పని చేస్తే ఫలితం కూడా అలాగే వుంటుంది.

కేంద్రంతో పోరాడి సాధించాలి

ప్రత్యామ్నాయం ఏమిటి? కేంద్రం నుండి మనకు న్యాయంగా రావాల్సిన వాటాను రాబట్టుకోవటం. అందుకవసరమైతే అన్ని పక్షాలను కలుపుకొని కేంద్రంపై ఒత్తిడి తేవటం ఒక మార్గం. నేడు బీహార్ జెడియూ చేస్తున్న పని అదే. వారు ప్రత్యేక హోదాను బహిరంగంగా డిమాండ్ చేస్తున్నా మన ప్రభుత్వం మాట్లాడటం లేదు. రెండో మార్గం జనాన్ని దోచుకొని సహజ సంపదను కాజేసి రూ. కోట్లు కూడబెట్టుకున్న బడా కార్పొరేట్లు, అత్యంత సంపదపరులపై పన్నులు వేయటం. ఈ పని చేసే సాహసం ఈ ప్రభుత్వానికున్నదా? సంపన్నులకు కోపం వస్తే ప్రభుత్వాలను అస్థిరపరుస్తారు. ప్రజల మద్దతు వుంటే వాటిని ఎదుర్కోవచ్చు. ఇది చేయాలంటే రాజకీయ నిబద్ధత కావాలి. సొంత పార్టీలోనే రూ.వందల కోట్లు ఖర్చు పెట్టి అందలం ఎక్కిన నేతలు దీనిని అంగీకరించరు. ఎన్నికల్లో గెలవటానికి వాగ్దానాలు చేయటం, అనంతరం తెప్ప తగలేసి ఒడ్డుకు చేరటం ఇప్పటి వరకు పాలకులు అనుసరిస్తున్న రాజనీతి. ఇది ఎంతో కాలం సాగదు. అందువలన మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా ప్రజలకిచ్చిన వాగ్దానాలను నెరవేర్చడానికి కొత్త ప్రభుత్వం నిబద్ధతతో వ్యవహరించటమే ఉత్తమ మార్గం.

/ వ్యాసకర్త సిపిఎం ఎ.పి రాష్ట్ర కార్యదర్శి /

వెనిజులా ఎన్నికల్లో ఫాసిస్టులకు శృంగభంగం

అంతర్జాతీయం

ఎం. కోటేశ్వరరావు

> గత పాతిక సంవత్సరాలుగా వెనిజులాలో వామపక్ష ఉద్యమం, ప్రభుత్వాలను కూల్చివేసేందుకు దేశంలోని తిరోగామి శక్తులు, వాటికి మద్దతు ఇస్తున్న అమెరికా చేయని కుట్ర లేదు. ఫాసిస్టు శక్తులు ఎప్పటికప్పుడు ఊసరవెల్లి మాదిరి రూపాన్ని మార్చుకొని ముందుకు వస్తున్నాయి. జనంలో వాటికి ఆదరణ లేకపోవటంతో జాతీయవాదంతో ఆకర్షించాలని చూస్తున్నాయి. అమెరికా తొత్తులుగా పని చేస్తున్నాయి. ఎన్ని కుట్రలు చేసినా, ఆర్థికంగా ఎన్ని ఇబ్బందులు కలిగించినా అధికారానికి వచ్చిన వామపక్ష శక్తులు ఉన్నంతలో కార్మిక వర్గాన్ని కాపాడేందుకు చిత్తశుద్ధితో చేస్తున్న ప్రయత్నాల కారణంగా వాటి ఆటలు సాగటం లేదు.

జులై 28న జరిగిన వెనిజులా ఎన్నికల్లో అమెరికా మద్దతు ఉన్న మితవాద, ఫాసిస్టు శక్తులు చావుదెబ్బ తిన్నాయి. సోషలిస్టు పార్టీ నేత నికోలస్ మదురో మూడవసారి ఎన్నికయ్యాడు. ఆరు సంవత్సరాలు (2031 వరకు) పదవిలో ఉంటాడు. ఈ ఎన్నికల్లో మదురోను ఓడించేందుకు అమెరికా నాయకత్వంలోని వామపక్ష వ్యతిరేక శక్తులన్నీ తీవ్రంగా ప్రయత్నించాయి. ఎన్నికల ఫలితాల తరువాత కూడా అక్రమాలు జరిగాయని, గుర్తించబోమని నానా యాగీ చేస్తున్నాయి. మరోవైపు దేశమంతటా నిరసన ప్రదర్శనలకు పిలుపునిచ్చాయి. మదురోకు మద్దతుగా కూడా అనేక చోట్ల జనం వీధుల్లోకి వస్తున్నట్లు వార్తలు. ఎన్నికల కమిషన్ ప్రకటించిన వివరాల మేరకు మదురోకు 53.67 శాతం ఓట్లు రాగా ప్రత్యర్థి ఎడ్మండ్ గొంజాలెజ్‌కు 46.33 శాతం వచ్చాయి. ఎన్నికల ఫలితాలు వెల్లడి కాగానే 'నేను నికోలస్ మదురో మోరోస్. వెనిజులా బొలివేరియన్ రిపబ్లిక్ అధ్యక్షుడిగా తిరిగి ఎన్నికయ్యాను. మన ప్రజాస్వామ్యం, చట్టం, పౌరులను కాపాడతాను' అని మదురో ప్రకటించాడు.

2013లో చావెజ్ మరణించిన తరువాత అధికారానికి వచ్చిన నికోలస్ మదురో అనేక సవాళ్లు, కుట్రలను ఎదుర్కొంటున్నాడు. ప్రధాన రాబడి వనరైన చమురు అమ్మకాలు, రవాణాపై అనేక ఆంక్షలు, దిగ్బంధనాలతో అమెరికా, లాటిన్ అమెరికాలోని దాని మిత్ర దేశాలు, ఐరోపా యూనియన్ దేశాలూ ఇబ్బందులు పెట్టేందుకు, జనాన్ని రెచ్చగొట్టేందుకు చూస్తున్నాయి. ఎన్నికల ఫలితాలపై ప్రపంచ దేశాల స్పందన వెలువడింది. చైనా, రష్యా, క్యూబా మరి కొన్ని దేశాలు మదురోను అభినందించాయి. లాటిన్ అమెరికాలో వామపక్ష వాదులను సమర్థించే దేశాలు మదురోకు శుభాకాంక్షలు పలకగా...వ్యతిరేక దేశాలు ప్రతికూలంగా స్పందించాయి. వెనిజులా కమ్యూనిస్టు పార్టీతో సహా చిలీ లోని వామపక్ష ప్రభుత్వం ఎన్నికలు సక్రమంగా జరిగినట్లు, వివరాలను వెల్లడించాలని ప్రకటించటం గమనించాల్సిన అంశం. సకాలంలో ఫలితాలతో పాటు పోలింగ్ కేంద్రాల వారీగా ఓటింగ్ వివరాలను వెంటనే ప్రకటించాలని ఐరాస ప్రధాన కార్యదర్శి ఆంటోనియో గుటెరస్ కోరినట్లు ప్రతినిధి ప్రకటించాడు. మదురోను వ్యతిరేకించే దేశాలు రంగంలోకి దిగాయి. అమెరికా దేశాల సంస్థ (ఓఏఎస్) అత్యవసర సమావేశం జరిపి ఫలితాలను సమీక్షించాలని కోరుతున్నాయి. వాస్తవాలు తేలేవరకు వెనిజులాతో దౌత్య సంబంధాలను స్థంభింపచేస్తున్నట్లు పనామా ప్రకటించింది. పూర్తి సమీక్ష జరిపే వరకు కారకాస్‌లో ఉన్న తమ దౌత్య సిబ్బందిని వెనక్కు పిలిపిస్తున్నట్లు పేర్కొన్నది. ఫలితాలను అంగీకరించని, వ్యతిరేకించిన పనామా, పెరూ, అర్జెంటీనా, చిలీతో సహా ఏడు దేశాల నుంచి తాను కూడా దౌత్య సిబ్బందిని ఉపసంహరిస్తున్నట్లు మదురో ప్రకటించాడు. ఎన్నికల పరిశీలకులను పంపిన కార్టర్ సెంటర్ కూడా పోలింగ్ కేంద్రాలవారీ ఫలితాలను ప్రకటించాలని కోరింది. ఈ సారి ఎలాగైనా మదురో, వామపక్ష శక్తులను దెబ్బ తీస్తామని కలలుగన్న తిరోగామి శక్తులు ఆశాభంగం చెందినట్లు స్పందనలు వెల్లడించాయి. ఫలితాలను ఆలస్యం చేసేందుకు, లెక్కింపు ప్రక్రియను దెబ్బ తీసేందుకు జరిగిన ప్రయత్నాలపై దర్యాప్తు జరుపుతున్నట్లు అటార్నీ జనరల్ తారెక్ సాబ్ ప్రకటించాడు. తమ అంతర్గత వ్యవహారాల్లో జోక్యం చేసుకొంటున్న లిమా విదేశీ శక్తుల బృందాన్ని ఖండిస్తున్నట్లు విదేశాంగ మంత్రి యవన్ గిల్ ప్రకటించాడు. తొత్తు ప్రభుత్వాన్ని రుద్దేందుకు ఇప్పుడే కాదు, 2019లో కూడా ప్రయత్నించారని అన్నాడు. వెనిజులా చట్టం ప్రకారం స్వతంత్ర పరిశీలకులు ప్రతి పోలింగ్ కేంద్రంలో లెక్కింపు జరిగిన ఫలితాలను సరి చూసేందుకు, రాతపూర్వంగా ఫలితాలను పొందేందుకు అవకాశం ఉంది. ఫలితాలు వెలువడి మదురో గెలిచినట్లు ప్రకటించిన తరువాత అంతర్జాతీయ పరిశీలకుల తనిఖీకి అనుమతించాలని ప్రతిపక్షాలు కొత్త పల్లవి అందుకున్నాయి.

గత పాతిక సంవత్సరాలుగా వెనిజులాలో వామపక్ష ఉద్యమం, ప్రభుత్వాలను కూల్చివేసేందుకు దేశంలోని తిరోగామి శక్తులు, వాటికి మద్దతు ఇస్తున్న అమెరికా చేయని కుట్ర లేదు. ఫాసిస్టు శక్తులు ఎప్పటికప్పుడు ఊసరవెల్లి మాదిరి రూపాన్ని మార్చుకొని ముందుకు వస్తున్నాయి. జనంలో వాటికి ఆదరణ లేకపోవటంతో జాతీయవాదంతో ఆకర్షించాలని చూస్తున్నాయి. అమెరికా తొత్తులుగా పని చేస్తున్నాయి. ఎన్ని కుట్రలు చేసినా, ఆర్థికంగా ఎన్ని ఇబ్బందులు కలిగించినా అధికారానికి వచ్చిన వామపక్ష శక్తులు ఉన్నంతలో కార్మిక వర్గాన్ని కాపాడేందుకు చిత్తశుద్ధితో చేస్తున్న ప్రయత్నాల కారణంగా వాటి ఆటలు సాగటం లేదు.

చావెజ్ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి చూస్తే ఏ కమ్యూనిస్టు పార్టీగానీ లేదా వామపక్ష పార్టీగానీ ప్రతిపక్ష మితవాద శక్తులను సమర్థించిన దాఖలా లేదు. విమర్శనాత్మకంగా ఉంటూనే సోషలిస్టు ప్రభుత్వాలకు మద్దతు ఇచ్చాయి.

కవిత్వం

గుడిసెల గోడు

ఊరి పక్కన
పోరంబోకు భూముల్లో
పేదల గుడారాల
గురించి ఎవ్వరూ
పట్టించుకోరేం...
ఇక్కడ డోర్ నెంబర్ లేదు
అంతా అడ్రస్ లేని
బతుకులు మావి
ఏ గవర్నమెంట్ వచ్చినా
ఏమున్నది గర్వకారణం
మా వైపు కాసింత కూడా
చూడరు, మాట్లాడరు
మా గురించి పట్టించుకోరు...
సంచార బతుకుల్లో వెలుగేది?
మా బతుకుల్లో
ఆశలు అడియాసలేనా
అడుక్కుతిని జీవించే
అధ్వాన్నమైన జీవనాలలో
వెలుగులు నింపే ఉషోదయం
ఎక్కడ? మాకు శుభోదయం ఎక్కడ?

- ఎల్. ప్రఫుల్ల చంద్ర,
సెల్ : 6300546700

మీ రచనలను పంపాల్సిన మెయిల్ :
editpageps@ gmail.com

సమాచారశాఖలో విజిలెన్స్' అధికారులు, సిబ్బందిపై విచారణ

- మరికొన్ని ఇతర శాఖలపై కూడా

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి - అమరావతి

గత ప్రభుత్వంలో జరిగిన అవకతవకలపై విజిలెన్స్ అధికారులు తనిఖీలు ముమ్మరం చేశారు. గనుల శాఖ, అబ్కారీ శాఖ వంటి వాటిపై దృష్టిసారించిన అధికారులు సమాచారశాఖలోనూ తనిఖీలు చేపట్టారు. కొద్ది రోజుల క్రితం సమాచార శాఖలో రాత్రి వరకు విజిలెన్స్ బృందాలు పరిశీలన చేయడం విశేషం. శాసనసభలో కూడా సమాచార శాఖ ఇచ్చిన ప్రకటనలపై ప్రస్తావన చోటుచేసుకున్న నేపథ్యంలో తనిఖీలు జరిగినట్లు తెలిసింది. మార్గదర్శకాలకు విరుద్ధంగా ఒక 'పేపర్‌'కు భారీగా వందల కోట్లలో ప్రకటనలు ఇవ్వడం, ఇతర పత్రికలకు వాస్తవానికి ఇవ్వాల్సిన దానికన్నా అతి తక్కువ రేటుతో ప్రకటనలు ఇవ్వడంపై విజిలెన్స్ అధికారులు ఆరా తీసినట్లు తెలిసింది. ఈ సమయంలో ఒక్క ఉద్యోగి కూడా కార్యాలయం నుంచి బయటకు వెళ్లకుండా నియంత్రించినట్లు సమాచారం. ప్రకటనలకు సంబంధించిన పత్రాలను కూడా పరిశీలించారు. ఇదే సమయంలో మరికొన్ని శాఖల్లో కూడా విజిలెన్స్ అధికారులు ప్రాథమిక పరిశీలన చేసినట్లు తెలిసింది.

పవన్‌పై వాలంటీర్ల కేసు విచారణ నిలిపివేత

ప్రజాశక్తి-అమరావతి

వాలంటీర్లపై వ్యాఖ్యలు చేశారంటూ గత వైసిపి ప్రభుత్వం జనసేన అధినేత పవన్ కల్యాణ్‌పై దాఖలు చేసిన క్రిమినల్ కేసులో తదుపరి చర్యలను నిలిపివేస్తూ హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. గత ప్రభుత్వం గుంటూరు కోర్టులో దాఖలు చేసిన క్రిమినల్ కేసును కొట్టేయాలని కోరుతూ పవన్ కల్యాణ్ వేసిన పిటిషన్‌ను మంగళవారం జస్టిస్ వి.ఆర్.కె కృపాసాగర్ విచారించారు. పవన్‌పై నమోదైన క్రిమినల్ కేసులో తదుపరి చర్యలన్నీ నిలిపివేస్తున్నట్లు ప్రకటించారు. తదుపరి విచారణను నాలుగు వారాలకు వాయిదా వేశారు. రాష్ట్రంలో పెద్ద సంఖ్యలో ఆడ పిల్లలు కనిపించకుండా పోవడం వెనుక వలంటీర్లు ఉన్నారంటూ 2023లో ఏలూరులో జరిగిన వారాహి యాత్రలో పవన్ కల్యాణ్ చేసిన వ్యాఖ్యలపై గుంటూరు కోర్టులో క్రిమినల్ కేసు నమోదు చేయాలంటూ పిపిని ఆదేశించింది. ఆ కేసును గుంటూరు కోర్టు విచారణకు చేపట్టగా, దానిని కొట్టేయాలంటూ పవన్ హైకోర్టును ఆశ్రయించారు. పవన్ తరుపున సీనియర్ లాయర్ పోసాని వెంకటేశ్వర్లు వాదిస్తూ, రాజకీయ కక్ష సాధింపులో భాగంగా కేసు పెట్టారన్నారు. ఏజి దమ్మాలపాటి శ్రీనివాస్ వాదిస్తూ, పిపి దాఖలు చేసిన క్రిమినల్ కేసు కె కె మిశ్రా కేసులో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పునకు విరుద్ధమన్నారు. వాదనల తర్వాత హైకోర్టు, వాలంటీర్లపై పవన్ ఇతరులు చేసిన అన్ని కేసుల విచారణను నిలిపివేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. విచారణను 4 వారాలకు వాయిదా వేసింది.

ఆంధ్రజ్యోతిపై క్రిమినల్ కేసులో తదుపరి చర్యలు నిలిపివేత

వైఎస్ వివేకా హత్య కేసు కోర్టు విచారణలో ఉండగా ఆ వ్యవహారంపై కథనాలు రాసినందుకు ఆంధ్రజ్యోతి పత్రికపై గత వైసిపి ప్రభుత్వం దాఖలు చేసిన క్రిమినల్ కేసులో తదుపరి చర్యలను నిలిపివేస్తూ హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. ఆంధ్రజ్యోతి యాజమాన్యంపై నమోదైన క్రిమినల్ కేసులో తదుపరి చర్యలన్నీ నిలిపివేయవచ్చునని ప్రభుత్వం చేసిన వినతికి అనుగుణంగా హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. పరువు నష్టం కేసులో ఆంధ్రజ్యోతి యాజమాన్యంపై గుంటూరు కోర్టులో జరుగుతున్న విచారణకు చెందిన తదుపరి చర్యలను ఆరు వారాలపాటు నిలిపివేసింది. ఆంధ్రజ్యోతి ఎమ్‌డి వేమూరి రాధాకృష్ణ, ఎడిటర్ కె.శ్రీనివాస్‌లకు వ్యక్తిగత హాజరు నుంచి మినహాయింపునిచ్చింది.

అప్పుల ఊబిలో పడొద్దు

- రాష్ట్రాలకు నీతి ఆయోగ్ హెచ్చరిక
- 13 అంశాలపై మార్గదర్శకాలు జారీ

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి - అమరావతి

అప్పుల ఊబిలో చిక్కుకోకుండా సమర్థవంతమైన ద్రవ్య నియంత్రణ విధానాలు అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాలకు నీతి ఆయోగ్ సూచించింది. ఇటీవల జరిగిన ముఖ్యమంత్రుల భేటీలో చర్చకు వచ్చిన 13 అంశాలపై రాష్ట్ర ప్రభుత్వాలకు తాజాగా నీతి ఆయోగ్ మార్గదర్శకాలను జారీ చేసింది. అప్పులను పరిమితం చేసుకోవాలన్న సూచనతో పాటు, అమృత్ కాల్‌పై కూడా వీటిలో పేర్కొంది. కేంద్రం సహకారంతో అమృతకాల్ అమలు కోసం విజన్ 2047ను అమలు చేసేందుకు చర్యలు తీసుకోవాలని నిర్దేశించింది. ఆధునిక పరిజ్ఞానంతో ఇళ్లను నిర్మించాలని నీతి ఆయోగ్ సూచించింది. దీనికి సంబంధించి ఉత్తమ విధానాలను అధ్యయనం చేయాలని పేర్కొంది. పెట్టుబడులను ఆకర్షించేందుకు, ఎంఎస్‌ఎంఇల రంగాన్ని అభివృద్ధి చేసే బాధ్యతలను పరిశ్రమలశాఖకు, 50 పర్యాటక ప్రాంతాల్లో పర్యావరణహిత విధానాలను అమలు చేసే బాధ్యతలను పర్యాటక శాఖకు అప్పగించాలని సూచించింది. అన్ని రాష్ట్రాల్లో ఏక్ భారత్ శ్రేష్ట భారత్ కింద ఏక్తా మాల్స్‌ను నిర్మించాలని పేర్కొంది.

చిరుధాన్యాలపైనా సూచనలు

ఆరోగ్యానికి హితవైన చిరు ధాన్యాలపైనా అన్ని రాష్ట్రాలు దృష్టి సారించాలని పేర్కొంది. శ్రీ అన్న పేరు మీద చిరుధాన్యాలను ప్రోత్సహించాలని, ఎడిబుల్ ఆయిల్ దిగుమతిని తగ్గించేందుకు చర్యలు తీసుకోవాలని వ్యవసాయశాఖకు సూచనలు చేసింది. డిజిటల్ వ్యవసాయ విధానాన్ని అభివృద్ధి చేయాలని నిర్దేశించింది. అంతర్జాతీయ విపణిలో నైపుణ్య కార్మికులను తయారు చేసేందుకు ఐటిఐలను ప్రోత్సహించాలని స్కిల్ డెవలప్‌మెంట్ శాఖకు సూచించింది. అమృత్ సరోవర్ పథకాన్ని అనుసంధానం చేయడం ద్వారా జాతీయ ఉపాధి హామీ పథకాన్ని ముందుకు తీసుకువెళ్లాలని పేర్కొంది.

సిపిఎస్ ఉద్యోగుల గ్రాట్యూటీ బిల్లులకు సత్వరమే పరిష్కారం

- ప్రభుత్వానికి ఎపి సిపిఎస్ఇఎ విజ్ఞప్తి

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

సిపిఎస్ ఉద్యోగుల గ్రాట్యూటీ పేమెంట్లు గత ఆరు నెలలుగా పెండింగ్‌లో ఉన్నాయని, వాటిని సత్వరమే పరిష్కరించాలని ఎపిసిపిఎస్ఇఎ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. ట్రెజరీస్ అండ్ అకౌంట్స్ డైరెక్టర్ మోహనరావు, మంగళవారం యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కోరుకొండ సతీష్, ఎన్‌టిఆర్ జిల్లా అధ్యక్షులు ప్రభాకర్ కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడుతూ గతంలో సెల్ఫ్ డిక్లరేషన్‌తో పాక్షిక ఉపసంహరణకు అవకాశం ఉండేదని, ఈమధ్య సెల్ఫ్ డిక్లరేషన్‌తో జిల్లా ట్రెజరీ ఆఫీసుల్లో అనుమతి నిరాకరించడం జరిగిందని చెప్పారు. కరోనా సమయంలో ఏ విధంగా సెల్ఫ్ డిక్లరేషన్, ఆన్‌లైన్‌లో పాక్షిక ఉపసంహరణకు అవకాశం కల్పించారో అదే విధానాన్ని పునరుద్ధరణ చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ట్రెజరీ, సబ్ ట్రెజరీ కార్యాలయాల్లో ప్రాన్ అకౌంట్‌లోని మాస్టర్ డిటైల్స్ మార్పు కోసం స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని, ఎస్‌టిఇఒ, డిటిఓ, డిటిఎ ద్వారా ఎన్ఎస్‌డిఎల్, సిఆర్‌ఎ వద్ద మాస్టర్ మార్పు అభ్యర్థనలపై సత్వరమే స్పెషల్‌డ్రైవ్ నిర్వహించాలని ఎపి సిపిఎస్ఇఎ నేతలు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. గత ఎనిమిది నెలలుగా సిపిఎస్ ఉద్యోగులకు మ్యాచింగ్ గ్రాంట్ క్రెడిట్ కావడం లేదన్నారు.

రద్దయిన ఆర్‌టిసి సర్వీసుల పునరుద్ధరణ

- మంత్రికి ఇయు విజ్ఞప్తి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలో గత ప్రభుత్వ హయాంలో రద్దయిన నాలుగు వేల ఆర్‌టిసి సర్వీసులనూ పునరుద్ధరించాలని ఎపిపిటిడి ఎంప్లాయిస్ యూనియన్ డిమాండ్ చేసింది. కొత్తబస్‌లను కొనుగోలు చేయాలని కోరింది. రవాణా శాఖ మంత్రి ఎం రాంప్రసాద్‌రెడ్డిని ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షకార్యదర్శులు పలిశెట్టి దామోదరరావు, జివి నర్సయ్య, ఎపిఎస్‌ఆర్‌టిసి అవుట్‌సోర్సింగ్, ఎంప్లాయిస్ అసోషియేషన్ నాయకులతో కలిసి మంగళవారం వినతిపత్రం అందజేశారు. ప్రభుత్వంలో విలీనం తర్వాత ఆర్‌టిసిలో ఉద్యోగుల సమస్యలు పెరిగిపోయాయని వివరించారు. ఆర్‌టిసిలో తక్షణం డ్రైవర్, కండక్టర్, గ్యారేజీ, క్లరికల్ సిబ్బందిని నియమించాలన్నారు. ఉద్యోగుల వేతనం నుండి రికవరీ చేసిన పిఎఫ్ రూ.70 కోట్లు, సిసియస్‌కు చెందిన రూ.60 కోట్లు తిరిగి ఉద్యోగులకు చెల్లించాలని విజ్ఞప్తి చేశారు. విలీనం తర్వాత రద్దు చేసిన అలవెన్సులను, ఇన్సెంటివ్ స్కీమ్స్‌ను, రిటైర్డ్ ఎంప్లాయిస్ మెడికల్ స్కీమ్‌ను పునరుద్ధరించాలన్నారు. కాంట్రాక్టు అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని కోరారు. మంత్రిని కలిసిన వారిలో ఎపిఎస్‌ఆర్‌టిసి అవుట్‌సోర్సింగ్, ఎంప్లాయిస్ అసోషియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ముత్యాలరావు, నాయకులు గజపతి, కుమార్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

గురుకుల సిబ్బంది వేతనాలు చెల్లించాలి : ఎస్‌టియు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

బిఆర్ అంబేద్కర్ గురుకులాల సిబ్బందికి జూన్ వేతనాలు చెల్లించాలని ఎస్‌టియు కోరింది. రెగ్యులర్, కాంట్రాక్టు, పార్ట్‌టైం, ఔట్‌సోర్సింగ్ విధానంలో దాదాపు ఏడు వేల మంది సిబ్బంది ఉన్నారని అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎల్ సాయిశ్రీనివాస్, మల్లు రఘునాథ్‌రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. చాలాకాలం నుంచి సొసైటీ సక్రమంగా వేతనాలు అందజేయడం లేదని పేర్కొన్నారు.

పాఠశాల విద్యాశాఖ జెడి రామలింగంపై విచారణ

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

పాఠశాల విద్యాశాఖ జాయింట్ డైరెక్టర్ (సర్వీస్) మువ్వా రామలింగంపై రాష్ట్రప్రభుత్వం విచారణకు ఆదేశించింది. ఈ మేరకు పాఠశాల విద్యాశాఖ కార్యదర్శి కోన శశిధర్ జివో 322ను విడుదల చేశారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన బదిలీల్లో అక్రమాలు జరిగాయంటూ ఆరోపణలు రావడంతో ఆయనపై బదిలీవేటు వేసింది. వెంటనే ప్రభుత్వానికి రిపోర్టు చేయాలని ఆదేశించింది. పెండింగ్‌లో ఉన్న క్రమశిక్షణ చర్యలపై విచారణకు ఆదేశించింది. ప్రస్తుత పాఠశాల విద్య డైరెక్టర్ పయ్యావుల పార్వతికి సర్వీస్ విభాగం బాధ్యతలు అప్పగించారు.

టెన్త్ పరీక్షల మాధ్యమంపై స్పష్టత

తెలుగునాడు ఉపాధ్యాయ సంఘం విజ్ఞప్తి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

పదో తరగతి విద్యార్థులు పరీక్షలు ఏ మాధ్యమంలో రాయాలో వెంటనే స్పష్టత ఇవ్వాలని తెలుగునాడు ఉపాధ్యాయ సంఘం కోరింది. గత ప్రభుత్వం నిర్బంధంగా 1 నుంచి పదో తరగతి వరకు ఆంగ్ల మాధ్యమం బోధనకు ఉపక్రమించిందని ఆ సంఘం అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మన్నం శ్రీనివాస్, రామిశెట్టి వెంకటేశ్వర్లు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. న్యాయస్థానాల సూచనలు పెడచెవిన పెట్టి, బలవంతంగా ఉపాధ్యాయులపై మౌఖికంగా ఆంగ్లమాధ్యమం కోసం ఒత్తిడి చేశారని పేర్కొన్నారు. ప్రస్తుత విద్యాసంవత్సరంలో పదో తరగతి పరీక్షలు ఏ మాధ్యమంలో రాయాలో తెలియని అనిశ్చితి నెలకొందని పేర్కొన్నారు. తక్షణమే ఈ సందేహాన్ని నివృత్తిచేయాలని, తెలుగు, ఆంగ్లం రెండు మాధ్యమాల్లో పరీక్షలు జరిగేలా స్పష్టత ఇవ్వాలని కోరారు.

రైతాంగ సమస్యలపై పోరాటాలు : సిపిఐ రామకృష్ణ

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

రైతాంగ సమస్యల పరిష్కారం కోసం గ్రామీణ ప్రాంతాల నుంచి రైతులను సమీకరించి పెద్ద ఎత్తున పోరాటాలకు సిద్ధం కావాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ కోరారు. మంగళవారం స్థానిక ఓ కల్యాణ మండపంలో ఎపి రైతు సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి సమ్మేళనం రెండవ రోజు నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత పదేళ్ల బిజెపి పాలనలో దేశంలో రైతు ఆత్మహత్యలు పెరిగాయన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద పోరాటం ఢిల్లీ రైతాంగ పోరాటమని అభివర్ణించారు. ప్రధాని మోడీకి ఎటువంటి విజన్ లేదన్నారు. దేశ సంపద అంతా కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టేందుకు మోడీ ప్రభుత్వం పాలన చేస్తోందని ఆరోపించారు. దేశ రాజకీయాలను కార్పొరేట్లు శాసిస్తున్నారని, వారి ప్రయోజనాల కోసం కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పరిపాలన సాగించడం సిగ్గు చేటన్నారు.

కెనరా బ్యాంక్ Canara Bank (భారత ప్రభుత్వరంగ సంస్థ) సిండికేట్ Syndicate
నాగార్జున నగర్ బ్రాంచ్ (6080)
48-13-1/4A, శ్రీరామచంద్రనగర్, నాగార్జుననగర్, విజయవాడ, ఆంధ్రప్రదేశ్.

సెక్షన్ 13(4) స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (చట్టం 54, 2002) ప్రకారం **కెనరా బ్యాంక్** యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సెక్షన్ 13 (12) కు అనుబంధమైన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని 3వ నిబంధన ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగించి **ఋణగ్రహీత(లు): శ్రీ తిలక్ భోగినేని** గారిని నోటీసులో ఉదహరించబడిన బకాయిసొమ్ము **రూ. 32,28,339.63/- (అక్షరాల ముప్పై రెండు లక్షల ఇరవై ఎనిమిది వేల మూడు వందల ముప్పై తొమ్మిది రూపాయలు మరియు అరవై మూడు పైసలు)** మొత్తంను నోటీస్ అందిన తేది నుండి 60 రోజుల లోపు చెల్లించవలసినదిగా కోరుతూ తేది **06.05.2024 న డిమాండ్ నోటీసును జారీచేయడమైనది.**

ఋణగ్రహీత సదరు బకాయిసొమ్మును చెల్లించుటలో విఫలమైనందున, దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని సెక్షన్ 13(4) కు అనుబంధమైన సదరు రూల్ 8 & 9 ప్రకారము సంక్రమించిన అధికారములను వినియోగిస్తూ దిగువ ఆస్తిని **29-07-2024 వ తేదీన స్వాధీనపరచుకున్నారని** ఋణగ్రహీత, హామీదారు మరియు యావన్మంది ప్రజానీకమునకు ఈ నోటీసు ద్వారా తెలియజేయడమైనది.

ప్రత్యేకముగా ఋణగ్రహీత, హామీదారు మరియు యావన్మంది ప్రజానీకమును హెచ్చరించునది ఏమనగా ఈ ఆస్తి విషయమై ఎవ్వరూ ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఒకవేళ లావాదేవీలు జరిపిన అవి **కెనరా బ్యాంక్, విజయవాడ నాగార్జుననగర్ బ్రాంచ్** వారికి తేది. 30.06.2024 నాటికి చెల్లించవలిసిన బకాయి **రూ.32,76,909.00** + వడ్డీ మరియు కలిపి మొత్తమునకులోబడివుంటాయి.

సెక్షన్ 13(8) చట్ట ప్రకారము ఋణగ్రహీత'లు తమ తనఖా ఆస్తులను విడిపించుకోవటానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించుకోగలరని సూచించడమైనది.

స్థిరాస్తి వివరములు:

ఎ-షెడ్యూల్: కృష్ణా జిల్లా, విజయవాడ ఈస్ట్ రిజిస్ట్రార్, కంకిపాడు సబ్-రిజిస్ట్రార్ ఆఫీసు, పెనమలూరు మండలం, పోరంకి గ్రామం, ఆర్. ఎస్ నెం. 405/4 నందు మొత్తం 326.70 చ॥గ॥. **హద్దులు:** తూర్పు: తోటకూర రాఘవేంద్రరావు & ఇతరుల ఆస్తి-46.9', దక్షిణం: మాగంటి సుభాష్ చంద్రబోస్ ఆస్తి-63.0', పడమర: 45 లింకుల వెడల్పు పంచాయితీ రోడ్డు-44.6'', ఉత్తరం: కోనేరు రామచంద్ర చౌదరి ఆస్తి-63.6'. ఈ హద్దులలో 326.70 చ॥గ॥ లేదా 273.153 చ॥మీ॥ స్థలంలో అవిభాజ్యపు ఉమ్మడి వాటా 34.335 చ॥గ॥ లేదా 28.70 చ॥గ॥ స్థలం.

బి-షెడ్యూల్: పైన తెలిపిన ఎ-షెడ్యూల్ ఆస్తిలో నిర్మించిన అపార్ట్‌మెంట్ "శ్రీ సాయి నిలయం", 2వ అంతస్తులో 750 అ॥ ప్లింత్ ఏరియా, 100 అ॥ ఉమ్మడి ఏరియా, 70 అ॥ (దక్షిణంవైపు దక్షిణం-పశ్చిమ మూల) కారు పార్కింగ్ ఏరియా కలిగిన **ఫ్లాట్ నెం. ఎస్.ఎఫ్-2. హద్దులు:** తూర్పు: శూన్యాకాశం, దక్షిణం: శూన్యాకాశం, పడమర: ఉమ్మడి వరండా మరియు మెట్లు, ఉత్తరం:ఈ ఫ్లాట్‌కు మరియు ఫ్లాట్ నెం. ఎస్.ఎఫ్.1కి మధ్య ఉమ్మడి గోడ. **టైటిల్ హోల్డర్: శ్రీ తిలక్ భోగినేని.**

తేది: 29.07.2024
ప్రదేశం: నాగార్జుననగర్
సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

IDBI BANK
ఐడిబిఐ బ్యాంక్ లిమిటెడ్,
డి.నెం.27-37-20, సాంభవ్ ఎన్‌క్లేవ్, రాజగోపాలాచారి స్ట్రీట్, విజయవాడ-520 002

అక్నాలెడ్జ్‌మెంట్ డ్యూతో రిజిస్టర్డ్ పోస్ట్ ద్వారా

రెఫరెన్స్ నెం. IDBI/SARFAESI-PSN/RO/2024-25/79050693 తేది. 15.07.2024

చిరునామాదారు నెం. 1) మెసర్స్ గన్‌రాస్క్ ఇండియా మార్కెటింగ్, ('రుణగ్రహీత')
ఏఆర్ఆర్ ఫార్మా ప్లాజా, షాప్ నెం.52, 1వ అంతస్తు, హెచ్ఆర్టీ సాయి నిర్మాణ్ అపార్ట్‌మెంట్స్, ఎపిహెచ్‌బి కాలనీ మెయిన్ రోడ్, భవానీపురం పోలీస్ స్టేషన్ దగ్గర, విజయవాడ-520012.
ఇక్కడ కూడా: గన్‌రాస్క్ ఇండియా మార్కెటింగ్, డోర్ నెం.19-61/1, గ్రౌండ్ ఫ్లోర్, టెంపుల్ స్ట్రీట్, టెలికాం కాలనీ, మహేంద్ర నగర్, గొల్లపూడి, విజయవాడ-521225.
చిరునామాదారు నెం.2: శ్రీ.డొక్కు వసంత్ కుమార్, ("రుణగ్రహీత" మరియు హామీదారు')'
మేనేజింగ్ పార్ట్నర్, మెసర్స్ గన్‌రాస్క్ ఇండియా మార్కెటింగ్, ఏఆర్ఆర్ ఫార్మాప్లాజా, షాప్ నెం.52, 1వ అంతస్తు, హెచ్ఆర్‌టి సాయి నిర్మాణ అపార్ట్‌మెంట్స్, ఎపిహెచ్‌బి కాలనీ మెయిన్ రోడ్, భవానీపురం పోలీస్ స్టేషన్ దగ్గర, విజయవాడ-520012. ఇక్కడ కుడా:
శ్రీ. డొక్కు వసంత్ కుమార్, మేనేజింగ్ పార్ట్నర్, మెసర్స్ గన్‌రాస్క్ ఇండియా మార్కెటింగ్, డోర్ నెం.19-61/1, గ్రౌండ్ ఫ్లోర్, టెంపుల్ స్ట్రీట్, టెలికాం కాలనీ, మహేంద్ర నగర్, గొల్లపూడి, విజయవాడ-521225
చిరునామాదారు నెం.4: శ్రీ డొక్కు గోపయ్య, ('తాకట్టుదారు మరియు హామీదారు), డోర్ నెం.2-8-219, ఇండస్ట్రియల్ హౌసింగ్ బోర్డ్ కాలనీ, విద్యాధరపురం, విజయవాడ.-520012.
చిరునామాదారు నెం.6: శ్రీ కొణతం దుర్గా ప్రసాద్ ('తాకట్టుదారు మరియు హామీదారు), డి.నెం. 18-9- 13, జీరో లేన్ ఎదురుగా, కేదాశ్వరపేట, విజయవాడ, కృష్ణా జిల్లా-520003.
డియర్ సర్/మేడం,

సర్ఫేసి చట్టం, 2002లోని నిబంధనల ప్రకారం మెసర్స్ గన్‌రాస్క్ ఇండియా మార్కెటింగ్ ద్వారా ఆర్థిక సహాయం పొందడం కోసం సెక్యూరిటీగా తనఖా పెట్టబడిన స్థిరమైన సెక్యూర్డు ఆస్తుల విక్రయ నోటీసు. దిగువ సంతకందారు ఐడిబిఐ బ్యాంక్ లిమిటెడ్ (ఐడిబిఐ బ్యాంక్) యొక్క అధీకృత అధికారి అయినందున, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్సియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటి ఇంట్రెస్ట్ చట్టం, 2002 (ది చట్టం)లోని సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను ఉపయోగించడం ద్వారా మీకు నోటీసు ఇచ్చారు మరియు సదరు నోటీసు స్వీకరణ తేది నుండి 60 రోజుల్లోపు నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని 01.05.2016 నాటికి ఆర్థిక సహాయానికి సంబంధించి రూ.82,02,316/- (రూపాయలు ఎనభైరెండు లక్షల రెండువేల మూడువందల పదహారు మాత్రమే), 02.05.2016 నుండి దానిపై వ్యయాలు, చార్జీలు మరియు తదుపరి వడ్డీతోపాటు తిరిగి చెల్లించమని కోరుతూ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 ("ది యాక్ట్"), తేది.27.06.2016 నాటి సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 ("నియమాలు")లోని రూల్ 3తో చదవబడిన చట్టంలోని సెక్షన్ 13 (2) కింద డిమాండు నోటీసు జారీ చేయబడింది.

పై మొత్తాలను తిరిగిచెల్లింపులో మీరు విఫలం అయినందున, దిగువ సంతకందారు రూల్స్‌లోని రూల్ 8(1)తో చదవగల చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ వరుసగా 05.10.2018 & 07.01.2022న ఐడిబిఐ బ్యాంకు (సదరు స్థిరాస్తులు)కు తాకట్టుపెట్టిన స్థిరాసెక్యూర్డు అసెట్స్‌ను లాంఛప్రాయంగా మరియు భౌతికంగా స్వాధీనంలోకి తీసుకున్నారు. సదరు స్థిరా సెక్యూర్డు అసెట్స్ వివరాలు దిగువ ఇవ్వబడినవి.

స్థిర సెక్యూర్డు అసెట్స్ వివరణ: ఎస్ఆర్‌టి నెం.219, డోర్ నెం.2-5-14(పాత), డోర్ నెం.2-8-219(కొత్త), ఇండస్ట్రియల్ హౌసింగ్ బోర్డ్ కాలనీ, విద్యాధరపురం, విజయవాడ, కృష్ణా జిల్లా-520012లోగల నివాసిత ఆస్తి మొత్తం, 124చ.గ.ల విస్తీర్ణం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని కృష్ణా జిల్లా విజయవాడ సబ్ రిజిస్ట్రార్ పరిధిలో కలదు మరియు ఈ క్రింది విధంగా సరిహద్దులుగా ఉన్నాయి: తూర్పు: ఎస్ఆర్టీ 218 ఎండి ఫాజిల్‌కు చెందినది, పడమర: ఎస్ఆర్టీ త220 సాలి లక్ష్మన్ రావుకు చెందినది, ఉత్తరం: ఎస్ఆర్టీ 230 సిహెచ్.సుశీలకు చెందినది, దక్షిణం: మున్సిపల్ రోడ్డు
తనఖాదారు పేరు: శ్రీ.డొక్కు గోపయ్య

దిగువ సంతకందారు రూల్స్‌లోని రూల్ 8 (1) మరియు రూల్ 8 (2) నిబంధనలకు అనుగుణంగా స్వాధీనం నోటీసును జారీ చేశారు మరియు దానిని 09.10.2024న ఆంధ్రభూమి (తెలుగు) మరియు డెక్కన్ క్రానికల్ (ఇంగ్లీష్) న్యూస్ పేపర్స్‌లో ప్రచురించారు.

రుణగ్రహీత యొక్క స్థిరమైన సెక్యూర్డు ఆస్తులను స్వాధీనం చేసుకునేందుకు అనుగుణంగా, దిగువ సంతకందారురు వాటిని విక్రయించడానికి ప్రతిపాదించారు. దీని ప్రకారం, రూల్ 8 (5)లో పేర్కొన్న క్రింది పద్ధతుల్లో దేనినైనా అనుసరించడం ద్వారా ఈ నోటీసు తేదీ నుండి 30 రోజుల తర్వాత పైన పేర్కొన్న స్థిరమైన సెక్యూదరుడ ఆస్తి విక్రయించబడుతుందని రూల్స్‌లోని రూల్స్ 8 (6) కింద మీకు నోటీసు ఇవ్వబడింది.
(ఎ) సెక్యూర్డు ఆస్తులలో వ్యవహరించే పార్టీల నుండి కొటేషన్లు పొందడం ద్వారా లేదా అలాంటి ఆస్తులను కొనుగోలు చేయడానికి ఆసక్తి చూపడం ద్వారా; లేదా
(బి) ప్రజల నుండి టెండర్లను ఆహ్వానించడం ద్వారా; లేదా
(సి) ఇ-వేలం విధానంతో సహా బహిరంగ వేలం నిర్వహించడం ద్వారా; లేదా
(డి) ప్రైవేట్ ట్రిటీ ద్వారా

అయితే, మీరు 14.07.2024 నాటికి మొత్తం బకాయిలు రూ.2,99,10,798.70 (రూపాయలు రెండు కోట్ల తొంభై తొమ్మిది లక్షల పదివేల ఏడు వందల తొంభై ఎనిమిది మరియు డెబ్బై పైసలు మాత్రమే), 15.04.2024 నుండి తదుపరి వడ్డీతో కలిపి చెల్లించాలి మరియు పైన పేర్కొన్న కాల పరిమితిలోపు సందేహాస్పద స్థిరమైన సెక్యూర్డు ఆస్తుల స్వాధీనాన్ని తిరిగి తీసుకోండి.

మీరు పైన పేర్కొన్న మొత్తాన్ని చెల్లించడంలో విఫలమైతే, ఈ నోటీసు తేదీ నుండి 30 రోజులలోపు, ఐడిబిఐ బ్యాంక్ యొక్క ఉత్తమ ప్రయోజనాల దృష్ట్యా, పైన పేర్కొన్న పద్ధతుల్లో దేనినైనా అనుసరించడం ద్వారా స్థిరమైన సెక్యూర్డు ఆస్తుల విక్రయాన్ని కొనసాగించడానికి దిగువ సంతకందారు వారికి స్వేచ్ఛ ఉంటుంది.
దయచేసి ఈ నోటీసు రూల్స్‌లోని రూల్ 8(6) నియమాల పరంగా మీకు జారీ చేయబడిందని గమనించండి.
దయచేసి అక్నాలెడ్జ్‌మెంట్ రసీదు పొందండి.

మీ విధేయులు
తేది: 31-07-2024,
ప్రదేశం: విజయవాడ
అధీకృత అధికారి
ఐడిబిఐ బ్యాంక్ లిమిటెడ్

SMFG Grihashakti Nayi Asha. Naya Vishwas.
ఎస్ఎమ్ఎఫ్‌జి ఇండియా హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్
(గతంలో ఫుల్లెర్టన్ ఇండియా హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్)
కార్పొరేట్ ఆఫీసు: 503 మరియు 504, 5వ అంతస్తు, జి-బ్లాక్, ఇన్స్‌పైర్ బికెసి, బికెసి మెయిన్ రోడ్డు, బాంద్రా కుర్లా కాంప్లెక్స్, బాంద్రా (ఈ), ముంబై-400 051
నమోదిత కార్యాలయం: మేఫ్ టవర్స్, 3వ అంతస్తు, పాత నం.307, కొత్త నం.165, పూనమల్లీ హైరోడ్, మదురావోయల్, చెన్నై600 095.

((అనుబంధరా4) రూల్ 8(1)) స్థిరాస్తి కొరకు స్వాధీనతా ప్రకటన

ఏదైతే, దిగువసంతకందారు ఎస్ఎమ్ఎఫ్‌జి ఇండియా హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ (గతంలో ఫుల్లెర్టన్ ఇండియా హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్) ఒక హౌసింగ్ ఫైనాన్స్ కంపెనీ (నేషనల్ హౌసింగ్ బ్యాంక్ (ఆర్‌బిఐ ద్వారా పూర్తి యాజమాన్యత్వం) తో రిజిస్టర్ చేయబడింది (ఇకపై "ఎస్ఎమ్‌హెచ్ఎఫ్‌సి"గా పిలువబడుతుంది) అధీకృత అధికారి, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్, 2002 (54 ఆఫ్ 2002) క్రింద మరియు సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని, దిగువ పేర్కొన్న తేదీనాటి డిమాండ్ నోటీసు జారీచేసి, సదరు చట్టం యొక్క సెక్షన్ 13(2) క్రింద రుణగ్రహీతలు **(పేర్లు దిగువ పేర్కొనబడినవి)**లను సదరు నోటీసులో పేర్కొన్న మొత్తాలను దానిపై వడ్డీని సదరు నోటీసు స్వీకరించిన తేది నుండి **60 రోజుల్లోగా** తిరిగి చెల్లించవలసిందిగా కోరబడినది. ఇందు దిగువ పేర్కొన్న రుణగ్రహీతలు మొత్తాలను తిరిగి చెల్లించుటలో విఫలమైనందున, దిగువ పేర్కొన్న రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజలకు ప్రకటన ఇవ్వడమేమనగా, దిగువసంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8తో చదువబడే చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (4) క్రింద అతనికి సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని ఇందు దిగువ వివరించిన ఆస్తిని లాంఛనప్రాయంగా స్వాధీనపరుచుకోవడం జరిగింది. ప్రత్యేకంగా పైన పేర్కొన్న రుణగ్రహీతలు మరియు సాధారణ ప్రజలను హెచ్చరించడమేమనగా, సదరు ఆస్తితో లావాదేవీలు జరుపరాదని మరియు ఆస్తితో ఏవేని లావాదేవీలు జరుపుట అనునది ఇందు దిగువ పేర్కొన్నట్లుగా మొత్తాలను మరియు దానిపై వడ్డీని "ఎస్ఎమ్‌హెచ్ఎఫ్‌సి" కు చెల్లించుటకు లోబడి జరుపుకోవచ్చును.

క్ర. సం	రుణగ్రహీతలు/హామీదారుల పేరు ఎల్ఏఎన్	సెక్యూర్డ్ అసెట్స్ (స్థిరాస్తి) వివరణ	డిమాండ్ నోటీసు తేది మరియు మొత్తం	స్వాధీనతా తేది
1.	లోన్ ఎకౌంట్ నం.: **605707210202778** 1. పొట్నూరి పూర్ణ చంద్రారావు, తండ్రి. కృష్ణారావు (లేట్), 2. పి.రాజ్యలక్ష్మి (సహ దరఖాస్తుదారు), 3. చిన్ని కృష్ణ ఎంటర్‌ప్రైజెస్	గుంటూరు జిల్లా, మంగళగిరి మండలం, ఎర్రబలెం గ్రామ పంచాయతీ, నవులూరు గ్రామం వద్ద ఉన్న మూల్యాంకనం నం.2027, సైట్ విస్తీర్ణం 76.2 చ.గ.లు. లేదా 64.0 చ.మీ.లు. మరియు ఆర్.ఎస్.నం.783/సి లో ఆర్‌సిసి రూఫ్డ్ నిర్మాణం అందులో డో.నం.11-217/18 విస్తీర్ణం ఎ.లు. 1.83 సెంట్లు. ఉన్న హద్దులు : తూర్పు : 23 అ.లు. వెడల్పు ఉమ్మడి రోడ్డు, దక్షిణం : పలగాని అనసూయమ్మ ద్వారా అమ్మిన స్థలం, పడమర : ప్లాట్ నం.5 సైట్, ఉత్తరం : ప్లాట్ నం.4 బాల త్రిపుర సుందరి.	09.05.2024 రూ.30,90,478/- (ముప్పై లక్షల తొంభై వేల నాలుగు వందల డెబ్బై ఎనిమిది రూపాయలు మాత్రమే)	29.07.2024

ప్రదేశం: గుంటూరు, ఆంధ్రప్రదేశ్
తేది: 29.07.2024
సం/-అధీకృత అధికారి,
ఎస్ఎమ్ఎఫ్‌జి ఇండియా ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్
(గతంలో ఫుల్లెర్టన్ ఇండియా హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్)

రెలిగేర్ హౌసింగ్ డెవలప్‌మెంట్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ RELIGARE Values that bind HOME LOANS
రిజిష్టర్డు ఆఫీసు: 1407, 14వ అంతస్తు, చిరంజీవ్ టవర్, 43, నెహ్రూ ప్లేస్, న్యూఢిల్లీ-110019
కార్పొరేట్ ఆఫీసు: 8వ అంతస్తు, మాక్స్ హౌస్, బ్లాక్ ఏ, డాక్టర్ ఝా మార్గ్, ఓఖ్లా ఫేజ్ 3, ఓఖ్లా ఇండస్ట్రియల్ ఎస్టేట్, న్యూఢిల్లీ-110020

సెక్యురిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్, 2002 ("సర్ఫేసి చట్టం, 2002") సెక్షన్ 13(2) కింద నోటీసు

మేము రిలిగేర్ హౌసింగ్ డెవలప్‌మెంట్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్‌గా మా అధీకృత అధికారి ద్వారా సెక్యురిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(2) కింద సంబంధించిన డిమాండ్ నోటీసు జారీ చేసాము. మీరు అసలు వడ్డీని ఇన్‌స్టాల్‌మెంట్ చెల్లింపులో మీరు డిపాల్ట్ చెందినారు. బకాయి మొత్తం క్రింద పేర్కొన్న విధంగా ఉన్నాయి.

రుణగ్రహీత/ సహారుణగ్రహీత పేరు	రుణ ఖాతా నెంబరు & రుణ మొత్తం	13(2) నోటీసు తేది / ఎన్‌పిఏ తేదీ	సెక్షన్ 13(2) చట్టం ప్రకారం డిమాండ్ నోటీసు మొత్తం	మెయిలింగ్ చిరునామా
1) క్రాంతి కుమార్ కునిశెట్టి తండ్రి కునిశెట్టి నాగేశ్వరరావు 2) కునిశెట్టి నాగేశ్వరరావు తండ్రి సుబ్రహ్మణ్యం కునిశెట్టి	XMHDVWJ00075 216 Application ID 656300 & Rs. 24,00,000/-	29.06.2024 / 16-05-2024	24.06.2024 నాటికి **రూ.17,19,487.55/-** (రూపాయలు పదిహేడు లక్షల పంతొమ్మిది వేల నాలుగువందల ఎనభై ఏడు మరియు యాభై ఐదు పైసలు మాత్రమే)	అడ్రస్ 1: 9-11-31/ఏ, దేవిసెట్టి వారి వీధి, నేరెళ్ల భవన్, గుంటూరు, కొత్తపేట (గుంటూరు), ఆంధ్రప్రదేశ్-522001 అడ్రస్ 2: ఫ్లాట్ 503, మహావీర్ వాసవి విల్లా అపార్ట్‌మెంట్స్, వాసవీ నగర్ మెయిన్‌రోడ్, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522001 అడ్రస్ 3: డి.నెం:286, 287, అసెస్‌మెంట్ నెం:691, డోర్ నెం:8-99, అక్కిరెడ్డిపాలెం గ్రామం, లాలుపురం గ్రామ పంచాయతీ ప్రాంతం, అక్కిరెడ్డిపాలెం శివారు, నల్లపాడు సబ్ డివిజన్, గుంటూరు, గుంటూరు జిల్లా.

తాకట్టుపెట్టిన ఆస్తి: అక్కిరెడ్డిపాలెం గ్రామం, లాలూపురం గ్రామపంచాయతీ ప్రాంతం, అక్కిరెడ్డిపాలెం శివారు, నల్లపాడు సబ్ డివిజన్, గుంటూరు, గుంటూరు జిల్లాలోని అసెస్‌మెంట్ నెం.691, డోర్ నెం.8-99తో అక్కిరెడ్డిపాలెం గ్రామ డోర్ నెం.286 వద్దగల కప్పబడిన షెడ్‌తోపాటుగా ఎక 0.05 సెంట్లు లేదా 242 చ.గ.లు లేదా 202.33 చ.మీ.ల నివాసిత సైటు విస్తీర్ణపు మొత్తం భాగం. **సరిహద్దులు:** ఉత్తరం: శృంగారపు వెంకటేశ్వరరావు ఆస్తి, 120 లింక్‌లు, దక్షిణం: కాలువ, 120 లింక్‌లు, తూర్పు: 2-1/52 వెడల్పు రోడ్డు, 42 లింక్‌లు, పడమర: కాలువ, 42 లింక్‌లు.

తదుపరిగా, కారణాలతో పాటు, మీరు డిమాండ్ నోటీసు సేవ నుండి తప్పించుకుంటున్నారని మేము విశ్వసిస్తున్నాము. అందుకే ఈ డిమాండ్ నోటీసు ప్రచురణ. మిమ్మల్ని ఇందుమూలంగా కోరడమేమనగా తదుపరి వడ్డీ, ఖర్చులు, ఇన్సిడెంటల్ వ్యయాలు, చార్జీలతోపాటుగా సదరు మొత్తాలను ఈ డిమాండ్ నోటీసు ప్రచురణ తేది నుండి 60 రోజుల వ్యవధిలోపు రెలిగేర్ హౌసింగ్ డెవలప్‌మెంట్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ చెల్లించాలి, విఫలం చెందినచో రిలిగేర్ హౌసింగ్ డెవలప్‌మెంట్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ వారు రుణగ్రహీత/ల ఈ సెక్యూర్డు ఆస్తులను స్వాధీనం చేసుకోవడంతో సహా అన్నీ లేదా ఏదైనా ఒకటి లేదా అంతకుమించి సెక్యూర్డు అసెట్స్‌పై సదరు చట్టంలోని సెక్షన్ 13(4)లోని అన్ని లేదా ఏదైనా నిబంధన ప్రకారం అవసరమైన చర్య తీసుకుంటుంది, ఇంకా మీరు, పైన పేర్కొన్న సెక్యూర్డు ఆస్తులను అమ్మకం/లీజు పద్ధతిలో లేదా మరే ఇతర మార్గంలోనైనా బదిలీ చేయకుండా పేర్కొన్న చట్టంలోని చట్టంలోని 13(13) క్రింద నిషేధించబడినారు. తదుపరి డిమాండ్ నోటీసు జారీ చేయబడదని దయచేసి గమనించండి.

ప్రదేశం: ఆంధ్రప్రదేశ్
తేదీ: 31.07.2024
అధీకృత అధికారి
మెసర్స్ రెలిగేర్ హౌసింగ్ డెవలప్‌మెంట్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్

ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్
ఆంధ్ర లయోలా కాలేజ్ క్యాంపస్ బ్రాంచ్-1531, విజయవాడ,
ఆంధ్రప్రదేశ్-520008. ఫోన్: 0866-2486140/2476810, ఇ మెయిల్: iob1531@iob.in

స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ - వేలం బహిరంగ ప్రకటన

సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 (నెం.54 ఆఫ్ 2002) క్రింద స్థిరాస్థుల అమ్మకము కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన)

ఇందుమూలంగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా **ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్** అధీకృత అధికారి గారు దిగువ ఋణం సొమ్ము వసూలు కొరకు, బ్యాంకుకు రావలసిన బకాయిలు మరియు దిగువ తెలిపిన వడ్డీతో సహా రాబట్టుకొనుటకు దిగువ ఆస్తులను **"ఎక్కడ ఉన్నది అక్కడ అలాగే" & "ఏది ఉంటే అది"** అను పద్ధతిలో అమ్మకం చేసే హక్కుతో సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని సెక్షన్ 13(2) ప్రకారం జారీచేసిన నోటీసును అనుసరించి స్వాధీనం చేసుకున్నారు. సదరు బకాయిలు మరియు రావలసిన సొమ్మును చెల్లించనందున, దిగువ సంతకందారు సదరు చట్టంలోని సెక్షన్ 13(4) ప్రకారం సంక్రమించిన అధికారములతో బ్యాంకుకు రావలసిన బకాయి సొమ్ములు మొత్తం రాబట్టుకొనుటకు సదరు ఆస్తి అమ్మకం చేయుటకు నిర్ణయించినారు. దిగువ సంతకందారు వెబ్‌పోర్టల్ **https://ebkray.in/eauction-psb/bidder-registration** నందు గల ఇ-వేలం ఫ్లాట్‌ఫారంపై సదరు అమ్మకంను నిర్వహించెదరు.

ఋణగ్రహీత పేరు మరియు చిరునామా: మెస్సర్స్ సెవన్ స్టార్ ట్రేడింగ్ కంపెనీ, **ప్రొప్రయిటర్: శ్రీమతి తొండెపు నాగశ్రీ,** 2/37, 1వ అంతస్తు, ఎంజిడబ్ల్యుసి కాంప్లెక్స్, గొల్లపూడి, విజయవాడ, కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్ -521225. **ప్రొప్రయిటర్: శ్రీమతి తొండెపు నాగశ్రీ ఎస్ రావు,** డి.నెం.21-25/15, ఫ్లాట్ నెం.ఎఫ్ఎఫ్-5, 1వ అంతస్తు, వినాయక టవర్స్, గొల్లపూడి, విజయవాడ, ఆంధ్రప్రదేశ్ -521225. **హామీదారుల పేరు & చిరునామా 1. శ్రీ భూమా వెంకటేశ్వర ప్రసాద్,** డి.నెం.29-27-69, 4వ ఫ్లోర్, సూర్యనారాయణ వీధి, సూర్యారావుపేట, విటిసి, బకింగ్‌హామ్‌పేట పోస్ట్, విజయవాడ, ఆంధ్రప్రదేశ్ - 520002 **(తనఖాదారు). 2. శ్రీ తొండెపు దుర్గ శ్రీనివాసరావు,** డి.నెం.21-25/15, ఫ్లాట్ నెం.ఎఫ్ఎఫ్-5, 1వ అంతస్తు, వినాయక టవర్స్, గొల్లపూడి, విజయవాడ-521225.

NPA తేది. 24.10.2022 — **డిమాండ్ నోటీసు తేది : 03.11.2022**

డిమాండ్ నోటీసు నందు పేర్కొన్న బకాయి : **తేది.31.10.2022 నాటికి రూ.13,48,963/-** + తదుపరి వడ్డీ, కాస్ట్స్, ఇతర ఖర్చులు.

స్వాధీనత నోటీసు తేది: **19.01.2023.**

స్వాధీనత నోటీసు నందు పేర్కొన్న బకాయి: **తేది.31.12.2022 నాటికి రూ.13,77,123/-** + తదుపరి వడ్డీ, కాస్ట్స్, ఇతర ఖర్చులు.

స్థిరాస్తి వివరములు: ఆస్తి -ఎ : కృష్ణా జిల్లా - 521101, గన్నవరం సబ్ రిజిస్ట్రీ, బాహుబలేంద్రునిగూడెం గ్రామ పంచాయితీ, బాహుబలేంద్రునిగూడెం గ్రామం, ఆర్‌యస్ నెం.79, ప్లాటు నెం.53తో గల 200 చ॥గ॥లు లేదా 168 చ॥మీ॥ల ఖాళీ స్థలం యావత్తు ఆస్తి శ్రీ భూమా వెంకటేశ్వర ప్రసాద్, తండ్రి: (లేటు) సుబ్బారాయుడు గారికి చెందినది. **హద్దులు: తూర్పు:** 40 అ॥ల వెడల్పు రోడ్డు, **దక్షిణం:** అమ్మకందారునికి చెందిన ప్లాటు నెం.52 ఆస్తి, **పడమర:** ప్లాటు నెం.62 ఆస్తి, **ఉత్తరం:** ప్లాటు నెం.54 ఆస్తి.

ఆస్తి - బి: కృష్ణా జిల్లా - 521101, గన్నవరం సబ్ రిజిస్ట్రీ, బాహుబలేంద్రునిగూడెం గ్రామ పంచాయితీ, బాహుబలేంద్రునిగూడెం గ్రామం, ఆర్‌యస్ నెం.79, ప్లాటు నెం.62తో గల 200 చ॥గ॥లు లేదా 168 చ॥మీ॥ల ఖాళీ స్థలం యావత్తు ఆస్తి శ్రీ భూమా వెంకటేశ్వర ప్రసాద్, తండ్రి: లేటు సుబ్బారాయుడు గారికి చెందినది. **హద్దులు: తూర్పు:** కొనుగోలుదారునికి చెందిన ప్లాటు నెం.53 ఆస్తి, **దక్షిణం:** అమ్మకందారునికి చెందిన ప్లాటు నెం.63 ఆస్తి, **పడమర:** 40 అ॥ల వెడల్పు రోడ్డు, **ఉత్తరం :** ప్లాటు నెం.61 ఆస్తి.

ఐటమ్ ఎ & బి ల మొత్తం విస్తీర్ణం 400 చ॥గ॥లు., పైన తెలిపిన ఆస్తుల మొత్తం విస్తీర్ణం 400 చ॥గ॥లు., శ్రీ భూమా వెంకటేశ్వర ప్రసాద్, తండ్రి: లేటు సుబ్బారాయుడు గారి పేరున కలదు.

రిజర్వుధర: రూ.14,40,000/- — **ధరావత్తు ధర : రూ.1,45,000/-**

ఇ-వేలం తేది మరియు సమయం: తేది.20-08-2024, ఉ॥ 11.00 గం॥ల నుండి మ॥ 1.00 గం॥ల వరకు మరియు https://ebkray.in/eauction-psb/bidder-registration ప్లాట్‌ఫాం నందు వేలం పూర్తి అయ్యే వరకు ప్రతి 10 ని॥లకు ఒక సారి ఆటోటైమ్ ఎక్స్‌టెన్షన్ ఉండును.

ధరావత్తు చెల్లించువిధానం : ఆసక్తి గల బిడ్డర్లు / కొనుగోలుదారులు వారి మొబైల్ నెంబర్ మరియు ఇ-మెయిల్ ఐడి ఉపయోగించి **https://ebkray.in/eauction-psb/bidder-registration** పోర్టల్ నందు నమోదు చేసుకొనవలెను. తదుపరి అవసరమైన కెవైసి పత్రాలను అప్‌లోడ్ చేయవలసిందిగా కోరడమైనది. కెవైసి పత్రాలను ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్ ధృవీకరించిన తర్వాత (2 పని రోజులు పట్టవచ్చు), ఆసక్తి గల బిడ్డర్లు/ కొనుగోలుదారులు సదరు గ్లోబల్ ధరావత్తు వాలెట్ ఖాతా నందు ఆన్‌లైన్ విధానం ద్వారా ధరావత్తు మొత్తాన్ని **19-08-2024, సాయంత్రం 4.00** గంటలలోపు బదిలీ చేయవలెను.

బిడ్ పెంపుదల మొత్తం: రూ.50,000/- — బ్యాంకుకు తెలిసిఉన్నంత వరకు ఎలాంటి జంఝాటములు (ఎన్‌కంబరెన్స్) : లేదు

అస్తుల తనిఖీ తేది మరియు సమయం : ముందుగా బ్యాంకు వారి అనుమతి తీసుకొని బ్యాంకు పనివేళలలో తేది.30-07-2024 నుండి

ఆన్‌లైన్ ద్వారా ధరావత్తుతో కలిపి బిడ్స్ సమర్పించుట: తేది:30-07-2024 నుండి

ఆన్‌లైన్ ద్వారా ధరావత్తుతో కలిపి బిడ్స్ దాఖలు చేయు చివరి తేది.19-08-2024, సా॥ 4.00 గం॥ల వరకు

* ప్రభుత్వ స్థానిక పన్నులు (ఆస్తులకు సంబందించిన స్థానిక పన్నులు, ప్రోపర్టీ టాక్స్, వాటర్, డ్రైనేజ్ నిర్వహణ ఛార్జీలు, ఎలక్ట్రికల్ బిల్స్ మొదలగునవి) పాల్గొనదలిచిన బిడ్డర్ల ద్వారా నిర్ధారించబడాలి. సఫలీకృతులైన బిడ్డరుదారులే భరించాలి.

* చట్టబద్ధ బకాయిలు కన్నా బ్యాంక్ బకాయిలకు ప్రాధాన్యత ఉంటుంది.

అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కోసం, సర్వీస్ ప్రొవైడర్ యొక్క వెబ్‌సైట్ : (1) https://ebkray.in/eauction-psb/bidder-registration, (2) www.psballiance.com లేదా బ్యాంక్ వెబ్‌సైట్ : www.iob.in మరిన్ని వివరముల కొరకు : బ్యాంకు పని వేళలో బ్రాంచి మేనేజర్, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్, ఆంధ్ర లయోలా కాలేజ్ బ్రాంచ్, రమేష్ హాస్పిటల్ దగ్గర, విజయవాడ - 520008. ఫోన్: 0866-2486140 / 2476810 లేదా సర్వీస్ ప్రొవైడర్ : M/s PSB Alliance, రిజిష్టర్డు ఆఫీస్ : యూనిట్ -1, 3వ ఫ్లోర్, VIOS కమర్షియల్ టవర్, వడాలా ట్రక్ టెర్మినల్ దగ్గర, వడాలా ఈస్ట్, ముంబయి - 400037, email: psba@psballiance.com (సంప్రదించవలసిన నెం.: 8291220220, హెల్ప్ డెస్క్ పనిచేయు సమయం : ఉ॥ 8.00 గం॥ల నుండి రా॥ 8.00 గం॥ల వరకు) వారిని సంప్రదించగలరు.

తేది : 29-07-2024, ప్రదేశం : విజయవాడ — **సం/- అధీకృత అధికారి, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్**

IDBI BANK
ఐడిబిఐ బ్యాంక్ లిమిటెడ్
డి.నెం.46-22-11, కర్రి సూరి రెడ్డి ప్లాజా, దానవాయిపేట పార్క్‌రోడ్డు, రాజమండ్రి - 533103, ఆంధ్రప్రదేశ్. వెబ్‌సైట్: www.idbibank.in.

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూల్ 9(1)తో చదువబడు రూల్ 8(6) ప్రకారం అమ్మకం ప్రకటన

వీరికి, **ఋణగ్రహీత & హామీదారు చిరునామా : 1. శ్రీ గణేశుల రామాంజనేయులు,** తండ్రి : వెంకటరావు, డి.నెం.4-222/1, దొడ్డిపట్ల, ఎలమంచిలి మండలం, పశ్చిమ గోదావరి జిల్లా. **2. శ్రీ పెన్మెత్స సత్యనారాయణ రాజు,** తండ్రి : గోపాలరాజు, డి.నెం. 3-1, మెయిన్ రోడ్డు, లంకల కోడేరు, పాలకొల్లు మండలం, పశ్చిమ గోదావరి జిల్లా. **3. శ్రీ కుడక ప్రసాదరావు,** తండ్రి : బాబురావు, డి.నెం.3-132/2, ఇల్లపకుర్రు, ఎలమంచిలి మండలం, పశ్చిమ గోదావరి జిల్లా. **4. శ్రీ బండారు కనకారావు,** తండ్రి : వెంకన్న, డి.నెం.3-124, ఇల్లపకుర్రు, ఎలమంచిలి మండలం, పశ్చిమ గోదావరి జిల్లా. **5. శ్రీ నేదునూరి శ్రీనివాసరావు,** తండ్రి : సూర్యనారాయణ, డి.నెం. 4-158, దొడ్డిపట్ల, ఎలమంచిలి మండలం, పశ్చిమ గోదావరి జిల్లా. **6. శ్రీ తాడి వెంకటేశ్వరరావు,** తండ్రి : పెద వీరాస్వామి, డి.నెం. 1-21, బూరుగుపల్లి గ్రామం, ఎలమంచిలి మండలం, పశ్చిమ గోదావరి జిల్లా. **7. శ్రీ రావులపాటి భాస్కరరావు,** తండ్రి : రామచంద్రరావు, డి.నెం. 1-80, కాకరవాడ, ముదినేపల్లి మండలం, కృష్ణాజిల్లా, ఆంధ్రప్రదేశ్. **8. శ్రీ లావేటి మురళి,** తండ్రి : వీరభద్రయ్య, డి.నెం. 3-187, భుజబలపట్నం, కైకలూరు మండలం, కృష్ణాజిల్లా, ఆంధ్రప్రదేశ్. **9. శ్రీ చినిమిల్లి రాజేష్ కుమార్,** తండ్రి : పుల్లారావు, డి.నెం. 6-9-15, జోస్యుల వారి వీధి, వార్డు నెం.11, నరసాపురం, పశ్చిమ గోదావరి జిల్లా. **10. శ్రీ శివనాగరాజు ముత్తిరెడ్డి,** తండ్రి : సత్యనారాయణ, డి.నెం. 3-46/2, సాయిబాబా వీధి, గుమ్ములూరు, ఆకివీడు, పశ్చిమ గోదావరి జిల్లా. **11. శ్రీ అల్లూరి విజయ రామరాజు,** తండ్రి : సత్యనారాయణ, నెం.105, శాంతి అపార్ట్‌మెంట్, భాగ్యనగర్ కాలనీ, కూకట్‌పల్లి, హైదరాబాద్. **12. శ్రీ కె వి సత్యనారాయణ,** తండ్రి : చినసత్యం, డి.నెం.3-144, ఇల్లపకుర్రు, ఎలమంచిలి మండలం, పశ్చిమ గోదావరి జిల్లా.

విషయం : SARFAESI చట్టం, 2002 ప్రకారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, పశ్చిమ గోదావరి జిల్లా, భీమవరం-534201 వద్ద ఆర్.నెం.188/3 మరియు 188/4 లోని ప్లాట్ నెం.బి-1, డి.నెం.3-14-7 దగ్గర 542.86 చ॥గ॥ల మొత్తం విస్తీర్ణంలో 22.3 చ॥గ॥ల అవిభాజ్యపు వాటా విస్తీర్ణంతో "నందుల హోమ్స్" అను పేరు గల అపార్ట్‌మెంట్ కాంప్లెక్స్ మొదటి అంతస్తు నందు 600 చ॥అ॥ల బిల్టప్ ఏరియాతో గల ఫ్లాట్ నెం.బి-1 వద్ద గల శ్రీ అల్లూరి విజయరామరాజు గారి యొక్క స్థిర సెక్యూర్డు ఆస్తుల అమ్మకం ప్రకటన.

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (ది యాక్ట్) ప్రకారము **ఐడిబిఐ బ్యాంక్ లిమిటెడ్ (ఐడిబిఐ బ్యాంక్)** యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు, 2002 (ది రూల్స్) నందలి సెక్షన్ 13(2)కు అనుబంధమైన రూలు 3 ప్రకారము సంక్రమించిన అధికారములతో మీరు సంబంధిత లోన్లకు చెల్లించవలసిన బకాయి **నవంబరు 30, 2015** నాటికి **రూ.6,88,03,082/-** (అక్షరాల ఆరు కోట్ల ఎనభై ఎనిమిది లక్షల మూడు వేల ఎనభై రెండు రూపాయలు మాత్రమే) మరియు **మే 01, 2015** నాటి నుండి వర్తించు వడ్డీ, ఛార్జీలు మరియు ఖర్చులు నోటీసు తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా **డిసెంబరు 11, 2015న** డిమాండ్ నోటీసు జారీ చేసినారు (ప్రతి రుణ ఖాతాపై దిగువ సూచించిన విధంగా).

వ. సం.	ఋణగ్రహీత పేరు	SARFAESI చట్టం లోని సెక్షన్ 13(2) ప్రకారం డిమాండ్ నోటీసు జారీ చేసిన తేది.	SARFAESI చట్టం లోని సెక్షన్ 13(2) ప్రకారం జారీ చేసిన నోటీసులోని చెల్లించవలసిన బకాయి మొత్తం (రూ.)
1	గణేశుల రామాంజనేయులు	11-12-2015	68,83,214
2	పెన్మెత్స సత్యనారాయణ రాజు	11-12-2015	69,19,305
3	కుడక ప్రసాద్‌రావు	11-12-2015	68,64,631
4	బండారు కనకారావు	11-12-2015	68,86,078
5	నేదునూరి శ్రీనివాసరావు	11-12-2015	68,85,658
6	తాడి వెంకటేశ్వరరావు	11-12-2015	68,85,712
7	రావులపాటి భాస్కరరావు	11-12-2015	68,85,006
8	లావేటి మురళి	11-12-2015	68,64,734
9	చినిమిల్లి రాజేష్ కుమార్	11-12-2015	68,64,734
10	శివనాగరాజు ముత్తిరెడ్డి	11-12-2015	68,64,010
		మొత్తం	**6,88,03,082**

మీరు బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున అధీకృత అధికారి సదరు చట్టములోని సెక్షన్ 13(4)కు అనుబంధమైన సదరు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 నందలి రూలు 8(1) ప్రకారము **మార్చి 01, 2018న** స్థిర సెక్యూర్డ్ ఆస్తులను **భౌతికంగా స్వాధీనత** తీసుకున్నారు. స్థిర సెక్యూర్డ్ ఆస్తుల వివరాలు దిగువ తెలుపబడినవి. దిగువ సంతకందారు రూల్స్ లోని రూల్ 8 (1) మరియు రూల్ 8 (2) ప్రకారం **సెప్టెంబరు 13, 2017న** స్వాధీనత నోటీసు జారీ చేసినారు. సదరు నోటీసును **సెప్టెంబరు 17, 2017న "సాక్షి" (తూర్పు గోదావరి ఎడిషన్) మరియు " ఇండియన్ ఎక్స్‌ప్రెస్" (తాడేపల్లిగూడెం ఎడిషన్)** దినపత్రికలలో ప్రచురించబడినది.

సెక్యూర్డు ఆస్తుల స్వాధీనం చేసుకున్నప్పటికీ మీరు డిమాండ్ చేసిన బకాయి చెల్లించుటలో విఫలమైనారు. దీని ప్రకారం, రూల్స్ లోని రూల్ 9(1)తో చదువబడు రూల్ 8(6) క్రింద మీకు ముందస్తు అమ్మకం ప్రకటన ఇవ్వబడినది, దిగువ తెలిపిన స్థిర/చర సెక్యూర్డ్ ఆస్తులను ఈ తేది నుండి 30 రోజుల తరువాత విక్రయించబడతాయి. రూల్స్ లోని రూల్ 8(5) & రూల్ 6(1)లో పేర్కొన్న ఈ క్రింది ఏదైనా పద్ధతుల ద్వారా ఆస్తులు విక్రయించబడతాయి. (ఎ) ఇటువంటి సెక్యూర్డ్ ఆస్తులతో లావాదేవీలు చేస్తున్న వ్యక్తులు లేదా ఆస్తులు కొనుగోలు చేయుటలో ఇతరత్రా ఆసక్తి కల వ్యక్తులు నుండి కొటేషన్లు పొందుట ద్వారా లేదా (బి) పబ్లిక్ నుండి టెండర్లు కోరుట ద్వారా లేదా (సి) ఇ-వేలం పద్ధతి ద్వారాతో పాటు బహిరంగ వేలం నిర్వహించుట ద్వారా లేదా (డి) ప్రైవేటు ఒప్పందం ద్వారా.

అయితే, **డిసెంబరు 11, 2015** నాటి సెక్షన్ 13(2) నోటీసులో డిమాండ్ చేసిన మొత్తం బకాయిలను తదుపరి వడ్డీ, ఛార్జీలు, కాస్ట్ మరియు ఖర్చులతో కలిపి చట్టంలోని సెక్షన్ 13(8) లోని నిబంధనల ప్రకారం, ఈ నోటీసు తేదీ నుండి 30 రోజులలోపు / బహిరంగ అమ్మకం నోటీసు ద్వారా లేదా కొటేషన్లు ఆహ్వానించడం ద్వారా లేదా పబ్లిక్ నుండి టెండర్లు కోరుట ద్వారా లేదా ప్రైవేట్ ఒప్పందం ద్వారా అమ్మకం జరగడానికి ముందు చెల్లించవచ్చు మరియు ప్రశ్నార్థకమైన స్థిర/చర సెక్యూర్డు ఆస్తుల స్వాధీనాన్ని తిరిగి తీసుకోవచ్చు. ఈ నోటీసు రూల్స్ లోని రూల్ 3(3) ప్రకారం ప్రచురించబడినది.

స్థిరాస్తి వివరములు

"నందుల హోమ్స్" అను పేరుగల అపార్ట్‌మెంట్ కాంప్లెక్స్ 1వ అంతస్తులో 600 చ॥అ॥లు బిల్టప్ ఏరియా (కామన్ ఏరియాతో సహా కలిపి) నెం.బి.1 గా గల ఫ్లాటు యావదాస్తికను **హద్దులు : తూర్పు :** ఫ్లాటు నెం.బి1 మరియు బి-2ల ఉమ్మడి గోడ, **పడమర :** మున్సిపల్ రోడ్డు, **దక్షిణం :** ముస్తి వెంకట సుబ్బారావు గారికి చెందిన స్థలము, **ఉత్తరం :** అనపర్తి చలపతిరావు గారికి చెందిన స్థలము.

ఆంధ్రప్రదేశ్, పశ్చిమ గోదావరి జిల్లా, భీమవరం వద్ద ఆర్.ఎస్.నెం.188/3 మరియు 188/4లలోని ప్లాటు నెం.బి-1, సమీప డి.నెం.3-14-7 లో 542.86 చ॥గ॥లు మొత్తం విస్తీర్ణంలో 22.3 చ॥గ॥లు అవిభాజ్యపు వాటా శ్రీ అల్లూరి విజయరామరాజు గారి పేరున కలదు. **హద్దులు: ఉత్తరం :** అనపతి చలపతిరావు గారికి చెందిన స్థలము, **దక్షిణం :** ముస్తి వెంకట సుబ్బారావు గారికి చెందిన స్థలం, **తూర్పు :** నందుల అలివేలు మంగతాయారు గారి స్థలము & ఇతరులు, **పడమర :** మున్సిపల్ రోడ్డు.

అందలి గల ప్రస్తుత మరియు భవిష్యత్తు నందలి ఏర్పాటు చేసుకోబడు అన్ని మరియు విడిగా ఉన్న నిర్మాణాలతో సహా.,

స్థలం : రాజమండ్రి
తేది : 29-07-2024
సం/- అధీకృత అధికారి
ఐడిబిఐ బ్యాంక్ లిమిటెడ్

రాష్ట్రం పేరు చెప్పకుంటే నిధులివ్వనట్లేనా?

• కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

ప్రజా కేంద్రీకృతంగా తమ ప్రభుత్వం విధానాలను రూపొందిస్తోందని కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు. బడ్జెట్ ప్రసంగంలో ఏదైనా రాష్ట్రం పేరు ప్రస్తావించకపోతే..ఆ రాష్ట్రానికి కేటాయింపులు జరపనట్లు కాదని తెలిపారు. ప్రతిపక్ష పాలిత రాష్ట్రాలకు బడ్జెట్‌లో కనీస కేటాయింపులు కూడా జరగలేదని, బడ్జెట్ ప్రసంగంలో పల్లెత్తు ప్రస్తావన చేసేందుకు కూడా కేంద్రానికి మనసు రాలేదంటూ తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్, కేరళ సిఎం పినరయి విజయన్ తదితర ముఖ్యమంత్రులు తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించిన నేపథ్యంలో ఆమె ఈ విషయం చెప్పారు. బడ్జెట్‌లో లోక్‌సభలో జరిగిన చర్చకు మంగళవారం ఆమె బదులిచ్చారు. 2047 నాటికి వికసిత్ భారత్ లక్ష్యంగా ద్రవ్యోల్బణాన్ని 2025-26 నాటికి దాన్ని 4.5 శాతం దిగువకు తీసుకువస్తామని చెప్పారు. 2004-05 నుంచి కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రాల పేర్లు ప్రస్తావించలేదని ఆమె చెప్పుకొచ్చారు. ఈ సారి రెండు రాష్ట్రాలకే అధిక కేటాయింపులు చేశామనడం సరికాదన్నారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ సహ దేశంలోని అనేక రాష్ట్రాలకు వేల కోట్ల రూపాయలు ఇచ్చామని తెలిపారు. హిమాచల్ ప్రదేశ్‌లో బల్క్ డ్రగ్ పార్కుకు ప్రధాని నరేంద్ర మోడీ రూ.1900 కోట్లు ప్రకటించారని చెప్పారు.

కౌలు రైతుకు దక్కని గుర్తింపు

• అవగాహన కార్యక్రమాలతో సరి
• ఇప్పటికీ 12 .4 శాతమే కార్డులు మంజూరు

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

కౌలు రైతు గుర్తింపునకు నోచుకోవడం లేదు. కౌలు రైతులను గుర్తించి కార్డులు మంజూరు చేసే ప్రక్రియ నామ మాత్రంగా నడుస్తోంది. అధికారులు అవగాహన కార్యక్రమాలతోనే సరిపెడుతున్నారు. అనంతపురం జిల్లాలో సుమారు ఒకటిన్నర లక్షల మందికిపైగా కౌలు రైతులున్నారు. వీరందరూ ప్రకృతి వైపరీత్యాల నడుమ ఎన్నో వ్యయ ప్రయాసలకోర్చి పంటలు సాగు చేస్తున్నారు. ఏదైనా పంట నష్టం సంభవిస్తే పరిహారం అందివ్వాలంటే ప్రధానంగా కౌలు రైతుకు గుర్తింపు కార్డు ఉండాల్సి ఉంటుంది. దీన్నే సిసిఆర్‌సి (క్రాప్ కల్టివేషన్ రైట్ కార్డు) అంటారు. ఇది ఉంటేనే రైతుకు ప్రభుత్వం ద్వారా ఏదైనా సహాయం అందుకునే వీలుంటుంది. పంట అమ్ముకోవాలన్న ఈ కార్డును చూపించాల్సి ఉంటుంది. ఇంతటి కీలకమైన ఈ కార్డును రైతులకు అందజేసే ప్రక్రియ నత్తనడకన సాగుతోంది. ఇప్పటికే వర్షాభావంతో రైతులు నష్టపోయే పరిస్థితి కూడా నెలకొంది. ఈ నష్టానికి సంబంధించి పరిహారం రావాలన్న ఈ కార్డు ఉంటేనే సాధ్యమవుతుంది.

లక్ష్యంలో 12.4 శాతమే పంపిణీ

అనంతపురం జిల్లాలో ఒకనటిన్నర లక్షల మంది కౌలు రైతులుంటారన్నది అంచనా. అయితే ఇందులో ఈ ఏడాది 8330 మంది రైతులకు సిసిఆర్‌సి కార్డులు అందజేయాలన్నది వ్యవసాయ శాఖ ముందున్న లక్ష్యం. అది కూడా పూర్తవలేదు. ఇప్పటి వరకు 31 మండలాల్లో కలిపి 1048 మందికి మాత్రమే సిసిఆర్‌ఎస్ కార్డుల మంజూరుకు సిద్ధమయ్యారు. కొన్ని మండలాల్లో అయితే ఇద్దరిని మాత్రమే సిసిఆర్‌సి కార్డులకు అర్హులుగా గుర్తించడం గమనార్హం. జిల్లాలోనే అత్యధికంగా కౌలు రైతులుండే కణేకల్ మండలంలో ఇద్దరికి మాత్రమే సిసిఆర్‌సి కార్డులు మంజూరుకు అర్హులని గుర్తించారు. ఈ మండలంలో 370 మంది రైతులకు కార్డులు మంజూరు చేయాలన్నది లక్ష్యం. ఇక కళ్యాణదుర్గంలో ఇద్దరే అర్హులను గుర్తించారు. ఇలా మొత్తంగా సిసిఆర్‌సి పంపిణీ నత్తనడకన సాగుతోంది.

సిసిఆర్‌సి కార్డులు అందజేయాలి
ఎపి కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి

అనంతపురం జిల్లాలో అత్యధికంగా కౌలు రైతులున్నారు. ఉరవకొండ ప్రాంతంలోనూ, రాయదుర్గం ప్రాంతంలోనూ కౌలు రైతులు అధికంగానున్నారు. కొన్ని చోట్ల దేవాదాయ భూములు కౌలుకు చేస్తున్న రైతులూ ఉన్నారు. అటువంటి వారికి కూడా సిసిఆర్‌సిల్లేవు. ఇప్పటికైనా అధికారులు వీటిపై దృష్టి సారించి కార్డులు అందజేసే విధంగా చర్యలు తీసుకోవాలి. లేకపోతే పంటనష్టపోతే వారికి ఎటువంటి సాయం అందే పరిస్థితి ఉండదు.

బాలరంగయ్య,

ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్

(గతంలో క్యాపిటల్ ఫస్ట్ లిమిటెడ్‌గా తెలిసినది, ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్‌తో అమల్గామేట్ చేయబడినది మరియు ప్రస్తుతం ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్‌గా తెలిసినది)
CIN :L65110TN2014PLC097792
IDFC FIRST Bank
రిజిస్టర్డు ఆఫీసు: కెఆర్‌ఎం టవర్స్, 8వ అంతస్తు, హర్రింగ్టన్ రోడ్, చెట్‌పేట్, చెన్నై-600031.
Tel : +91 44 4564 4000 1 Fax: +91 44 4564 4022

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 యొక్క సెక్షన్ 13(2) క్రింద ప్రకటన

దిగువ రుణగ్రహీతలు మరియు సహ-రుణగ్రహీతలు ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్ (గతంలో క్యాపిటల్ ఫస్ట్ లిమిటెడ్‌గా తెలిసినది, ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్‌తో అమల్గామేట్ చేయబడినది మరియు ప్రస్తుతం ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్‌గా తెలిసినది) నుండి దిగువ పేర్కొన్న సెక్యూర్డ్ రుణాలను పొంది యున్నారు. దిగువ పేర్కొన్న రుణగ్రహీతలు మరియు సహ-రుణగ్రహీతల రుణాలకు వారి సంబంధించిన ఆస్తుల తాకట్టు ద్వారా హామీగా చూపబడినవి. ఆ విధంగా వారు సంబంధిత రుణ ఒప్పందాల నియమ& నిబంధనలు పాటించుటలో ఇర్రెగులర్ అయినందున, వారి రుణాలు ఆర్‌బిఐ మార్గదర్శకాల ప్రకారం ఎన్‌పిఏగా వర్గీకరించబడినవి. ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్ (గతంలో క్యాపిటల్ ఫస్ట్ లిమిటెడ్‌గా తెలిసినది, ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్‌తో అమల్గామేట్ చేయబడినది మరియు ప్రస్తుతం ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్‌గా తెలిసినది)కి వారిచే బాకీయున్న మొత్తాలు దిగువ పట్టికలో మరింత స్పష్టంగా వివరించబడిన సదరు నోటీసుల ప్రకారం పేర్కొనబడినవి మరియు సదరు మొత్తాలను తదుపరి వడ్డీతో వర్తించబడును మరియు దానిని వారి సదరు తేదీల నుండి వర్తించు ఒప్పంద రేటు ప్రకారం చెల్లించవలెను.

క్ర. సం.	రుణ ఖాతా నెం.	రుణం రకం	రుణగ్రహీతలు మరియు సహ-రుణగ్రహీతలపేరు	సెక్షన్ 13(2) నోటీసు తేది	సెక్షన్ 13(2) నోటీసు ప్రకారం బాకీపడిన మొత్తం
1	103217399	ఆస్తి పై రుణం	1) కొమ్మూరి శ్రీనివాసరావు 2) కొమ్మూరి సంగీత	17.06.2024	INR 10,14,993.41/-

ఆస్తి చిరునామా: గుంటూరు జిల్లా, తెనాలి ఉప-జిల్లా, తెనాలి మునిసిపాలిటీ, వార్డ్ నెం.12, బ్లాక్ నెం.8, టి.ఎస్.నెం.512/7, డోర్ నెం.4-28-47, అసెస్‌మెంట్ నెం.1028007938 కలిగిన ఆంధ్రప్రదేశ్-522201లోని 219చ.గ.లు లేదా 183.12 చ.మీ.ల విస్తీర్ణంతో సైటు, దీనిలో 0.17 సెంట్ల భూమిలో 1280చ.అ.లో రెండు ఆర్‌సిసి రెసిడెన్షియల్ బిల్డింగ్‌ని నిర్మించిన స్థలం కలిగిన ఆస్తి మొత్తం భాగం, కింది సరిహద్దులలోపు: **తూర్పు: మందలపు వీరభద్రయ్య మరియు ఇతరుల ఆస్తి-52.0 అ.లు, పడమర:** పెనుమక్క పరశురామ్ మరియు ఇతరులఆస్తి ప్రక్కన ఈ ఆస్తియొక్క స్వంత ప్రహారిగోడ-56.04అ.లు, **ఉత్తరం:** యలవర్తి వెంకటేశ్వర్లు స్వంత ప్రహారి గోడ-38.8 అ.లు, **దక్షిణం:** పాలాద్రికాలువ కాట రోడ్-38.08 అ.లు.

మిమ్మలను ఇందుమూలంగా కోరబడునది ఏమనగా, ఈ ప్రకటన తేది నుండి 60 రోజుల్లోగా వారి సంబంధిత తేదీల నుండి దానిపై ఒప్పంద రేటుతో వడ్డీ మరియు ఇతర ఖర్చులు, చార్జీలు మొ॥న వాటితో పై పట్టికలో చూపిన వివరాల ప్రకారం **ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్ (గతంలో క్యాపిటల్ ఫస్ట్ లిమిటెడ్‌గా తెలిసినది, ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్‌తో అమల్గామేట్ చేయబడినది మరియు ప్రస్తుతం ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్‌గా తెలిసినది)** వారికి బకాయి మొత్తాలను చెల్లించవలసిందిగా కోరబడుచున్నది, విఫలం చెందినచో, క్రింది సంతకందారు **ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్ (గతంలో క్యాపిటల్ ఫస్ట్ లిమిటెడ్‌గా తెలిసినది, ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్‌తో అమల్గామేట్ చేయబడినది మరియు ప్రస్తుతం ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్‌గా తెలిసినది)** వారికి బకాయి మొత్తాలను రాబట్టుటకు ఇందు పై పేర్కొన్న తాకట్టుపెట్టిన ఆస్తులపై, SARFAESI చట్టంలోని సెక్షన్ 13(4) మరియు సెక్షన్ 14 క్రింద ప్రొసీడింగ్ ప్రారంభించెదరు. తదుపరి మీరు, అమ్మకం/ లీజు లేదా ఇతర రూపాల ద్వారా గాని సదరు సెక్యూర్డ్ అసెట్‌ను బదిలీచేయుట నుండి సదరు చట్టం యొక్క సెక్షన్ 13(13) క్రింద మీరు నిషేధింపబడినారు.

సం/- అధీకృత అధికారి
ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్
(గతంలో క్యాపిటల్ ఫస్ట్ లిమిటెడ్‌గా తెలిసినది, ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్‌తో అమల్గామేట్ చేయబడినది మరియు ప్రస్తుతం ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్‌గా తెలిసినది)
తేది: 31-07-2024
ప్రదేశం: ఆంధ్రప్రదేశ్

బ్రిటన్‌లో కత్తితో ఉన్మాది దాడి

• ఇద్దరు చిన్నారుల మృతి

లండన్ : బ్రిటన్‌లో ఒక ఉన్మాది కత్తితో రెచ్చిపోయాడు. నార్త్-వెస్ట్ ఇంగ్లాండ్ సౌత్‌పోర్ట్‌లోని ఓ కమ్యూనిటీ సెంటర్‌లో ఉన్మాది చేసిన కత్తి దాడిలో ఇద్దరు చిన్నారులు చనిపోయారు. మరో 9 మంది తీవ్రంగా గాయపడ్డారు. వారిలో పలువురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు పోలీసులు వెల్లడించారు. వేల్స్‌కు చెందిన 17 ఏళ్ల నిందితుడిని అరెస్టు చేసి, అతడి నుంచి కత్తిని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. సోమవారం ఉదయం హార్ట్ స్ట్రీట్‌లోని టౌన్ హార్ట్ సెంటర్‌లో జరిగిన డ్యాన్స్ ప్రోగ్రామ్‌కు హాజరైనవారిపై ఉన్మాది దాడికి పాల్పడినట్లు తెలిసింది. స్థానిక సమాచారంతో ఘటనాస్థలికి చేరుకున్న పోలీసులు బాధితులను వివిధ ఆస్పత్రులకు తరలించారు. అయితే ఇది ఉగ్రవాది అయి ఉండకపోవచ్చని పోలీసులు ప్రాథమికంగా భావిస్తున్నారు. దాడికి గల కారణాలు తెలియాల్సివుంది. ఈ ఘటనపై బ్రిటన్ రాజు కింగ్ చార్లెస్, క్వీన్ కెమిల్లాతో పాటు ప్రధాని కీయర్ స్టార్మర్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. బాధిత కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

DCB BANK

రిజిష్టర్డు ఆఫీసు: 6వ అంతస్తు, టవర్ ఏ, పెనిన్సులా బిజినెస్ పార్క్, సేనాపతి బాపట్ మార్గ్, లోయర్ ప్యారేల్, ముంబయి-400013.

SARFAESI చట్టం, 2002లోని సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసు

మీరు దిగువ పేర్కొన్న రుణగ్రహీత(లు), సహ-రుణగ్రహీత(లు) మీ స్థిరాస్తులను (సెక్యూరిటీలు) తనఖా పెట్టి డిసిబి బ్యాంక్ లిమిటెడ్ నుండి లోన్/సౌకర్యం(ల)పే పొందారు. మీ డిఫాల్ట్‌ల ఫలితంగా మీ రుణాలు నిరర్థక ఆస్తులుగా వర్గీకరించబడ్డాయి. **డిసిబి బ్యాంక్ లిమిటెడ్** బకాయిల రికవరీ కోసం, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్, 2002 (చట్టం) సెక్షన్ 13(2) కింద డిమాండ్ నోటీసును జారీ చేసింది. సెక్యూరిటి ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3(1)తో చదవగల చట్టంలోని సెక్షన్ 13(2) ప్రకారం అందులోని విషయాలు ఇక్కడ ప్రచురించబడుతున్నాయి మరియు మీరు సర్వీస్ రూపంలో పంపబడినది. రుణగ్రహీతలు, సహ-రుణగ్రహీతలు, తనఖా పెట్టిన ఆస్తులు, బాకీపడిన బకాయిలు, సెక్షన్ 13(2) కింద పంపిన డిమాండ్ నోటీసు మరియు దిగువ క్లెయిమ్ చేసిన మొత్తం వివరాలు ఈ క్రింది విధంగా ఇవ్వబడ్డాయి:

క్ర. సం.	రుణగ్రహీత(ల) & సహ-రుణగ్రహీత/హామీదారు పేరు & చిరునామా, రుణ ఖాతా నెం., రుణ మొత్తం	సెక్యూర్డు ఆస్తి చిరునామా	1) డిమాండ్ నోటీసు తేది 2) బాకీపడిన బకాయిలు 3) ఎన్‌పిఏ తేది
1	1) మెసర్స్ ఎస్ ఎస్ లైఫ్ సైన్సెస్, బత్తిన శేషాగిరిరావు, 2) శ్రీ బత్తిన సేహసగిరి రావు, 3) శ్రీమతి బత్తిన రాజ రాజేశ్వరి. అందరి చిరునామా: డోర్ నెం.9/80/బి, నెహ్రూ నగర్, కైకలూరు, కృష్ణ, విజయవాడ, ఆంధ్ర ప్రదేశ్-521333 రుణ ఖాతా నెం: 12042600000028. మంజూరు చేయబడిన రుణ మొత్తం:రూ.15,62,677/-	పటమట, విజయవాడ మునిసిపల్ కార్పోరేషన్ లిమిట్స్ మరియు ఎస్‌ఆర్‌ఓ పటమట లిమిట్స్‌లోపు ఆర్‌ఎస్ నెం.81, ఎంపిఎల్ వార్డు నెం.27ఏ, ప్రస్తుత ఎంపిఎల్ వార్డునెం.50, పాత అసిస్ట్ నెం.32733, తర్వాతి అసిస్ట్ నెం.261270, తదుపరి అసిస్ట్ నెం.2733/4, న్యూ అసిస్ట్ నెం.580622, పాత డోర్ నెం.67-4-14, ప్రస్తుత డోర్ నెం.67-4-14/1 కలిగియున్న 107చ.గ.లు లేదా 89.39 చ.మీ.ల విస్తీర్ణంలో నిర్మించిన గ్రౌండ్ మరియు మొదటి అంతస్తుతో కలిగియున్న ఆర్‌సిసి రూఫ్డ్ బిల్డింగ్ మొత్తం. (ది సెక్యూర్డు అసెట్)".	1) 19-06-2024. 2) 19 జూన్, 2024 నాటికి రూ.9,48,491.76/- (రూపాయలు తొమ్మిది లక్షల ఎనభైఎనిమిది వేల నాలుగువందల తొంబై ఒకటి& డెబ్బైఆరు పైసలు మాత్రమే) 3) ఎన్‌పిఏ తేది: 30-06-2024

మీరు రుణగ్రహీతలు/లు మరియు సహ-రుణగ్రహీతలు/హామీదారులు పైన పేర్కొన్న డిమాండ్‌చేసిన మొత్తాన్ని తదుపరి వడ్డీతో పాటుగా ఈ నోటీసు వచ్చిన 60 రోజులలోపు పూర్తిగా చెల్లించవలసిందిగా కోరుతున్నారు విఫలం చెందితే పైన పేర్కొన్న సెక్యూరిటీల ఎన్‌ఫోర్స్‌కు చట్టం క్రింద దిగువ సంతకందారు చర్య తీసుకుంటారు. **చట్టంలోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ (8)లోని నిబంధనలపై మీ దృష్టిని ఆహ్వానిస్తున్నాము, దీని ద్వారా మీరు పైన పేర్కొన్న నిబంధనలో నిర్దేశించిన వ్యవధిలోపు సెక్యూర్డు ఆస్తిని రీడీమ్ చేసుకోవచ్చు.** దయచేసి పేర్కొన్న చట్టంలోని సెక్షన్ 13(13) ప్రకారం, పైన సూచించిన సెక్యూరిటీలను మా సమ్మతి లేకుండా అమ్మకం, లీజు లేదా ఇతర మార్గాల ద్వారా బదిలీ చేయకుండా మీరు నిరోధించబడ్డారు.

తేదీ: 31-07-2024,
ప్రదేశం: విజయవాడ
డిసిబి బ్యాంక్ లిమిటెడ్ తరపున
అధీకృత అధికారి

ప్రజా సమస్యలకు సత్వర పరిష్కారం

• ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్

ప్రజాశక్తి - అనంతపురం కలెక్టరేట్

ప్రజాదర్బార్‌లో వచ్చిన సమస్యలకు వెంటనే పరిష్కారం చూపాలని రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. మంగళవారం అనంతపురం ఆర్‌అండ్‌బి అతిథిగృహంలో మంత్రి ప్రజాదర్బార్ నిర్వహించారు. ఇందులో భాగంగా పలువురు ప్రజలు, నాయకులు నుంచి అర్జీలను మంత్రి స్వీకరించారు. అక్కడికక్కడే పరిష్కరించదగిన సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ సిఎం చంద్రబాబు నాయుడు నాయకత్వంలో సుపరిపాలన దిశగా తమ ప్రభుత్వం అడుగులు వేస్తోందన్నారు. ప్రజాదర్బార్‌లో వచ్చిన సమస్యలను ఎలాంటి ఆలస్యం చేయకుండా వెంటనే పరిష్కరించాలని ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు నాయకులు పాల్గొన్నారు.

గోవాలో మత్స్యకారుడు మృతి

ప్రజాశక్తి- వజ్రపుకొత్తూరు

బతుకుతెరువు కోసం చేపల వేటకు గోవాకు వలస వెళ్లిన శ్రీకాకుళం జిల్లా వజ్రపుకొత్తూరు మండలం హుకుంపేటకు చెందిన మత్స్యకారుడు కొమర ఎర్రన్న (42) సోమవారం మృతి చెందారు. సముద్రం మధ్యలో చేపల కోసం వల వేస్తుండగా జారిపడి మృతి చెందినట్లు కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. ఆరు నెలల కిందట చేపల వేట నిమిత్తం ఆయన గోవాకు వలస వెళ్లాడు. మృతునికి భార్య నూకమ్మ, కుమారుడు హరీష్, కుమార్తె అఖిల అన్నారు. కుటుంబం పెద్ద దిక్కు కోల్పోయిన తమను ప్రభుత్వం ఆదుకోవాలని, మృతదేహాన్ని స్వగ్రామానికి తీసుకురావడానికి సహాయం చేయాలని మృతుని కుటుంబసభ్యులు కోరారు. ఈ విషయంపై స్థానిక టిడిపి నాయకులు వంక రామారావు, సూరాడ మోహనరావు ఎమ్మెల్యే గౌతు శిరీష దృష్టికి తీసుకెళ్లారు. బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని కోరారు.

వరల్డ్ క్లాస్ యూనివర్సిటీగా ఎయును తీర్చిదిద్దాలి

• ఉన్నత విద్యశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సౌరభ్ గౌర్

ప్రజాశక్తి-విశాఖపట్నం

వరల్డ్ క్లాస్ యూనివర్సిటీగా ఎయును తీర్చిదిద్దాలని రాష్ట్ర ఉన్నత విద్యశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సౌరభ్ గౌర్ అన్నారు. మంగళవారం ఏయూను సందర్శించిన ఆయన పాలక మండలి సమావేశ మందిరంలో వివిధ శాఖల అధికారులతో ఎయు ఇంచార్జి వీసీ ఆచార్య జి.శశిభూషణరావు సమక్షంలో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా సౌరభ్ గౌర్ మాట్లాడుతూ, నైపుణ్యాలను విద్యలో అంతర్భాగం చేయాలని సూచించారు. వర్సిటీలోని ప్రతి విభాగంలోనూ ఇండస్ట్రీ ల్యాబ్స్‌ను స్థాపించాలన్నారు. నైపుణ్యాభివృద్ధి రంగంలో పనిచేస్తున్న విభిన్న శాఖలు సమన్వయంతో కలసి పనిచేయాలని తెలిపారు. ప్రవేశాల విధానం, ప్రక్రియ, వార్షిక కాలెండర్, విద్యార్థులకు అవసరమైన సౌకర్యాల కల్పన, విభాగాలు, ప్రాజెక్టులు, సిఇఒల పనితీరును పరిశీలించడానికి వచ్చానన్నారు. విద్యాసంస్థల్లో మత్తు పదార్థాల వినియోగాన్ని ఎట్టిపరిస్థితుల్లో ఉపేక్షించేది లేదన్నారు. ఎవరైనా వీటిలో భాగస్వాములైతే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

Chola Enter a better life
చోలమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్

కార్పోరేట్ ఆఫీసు: చోలా క్రెస్ట్, సూపర్ బి, సి54 మరియు సి55, 4, తిరు వి క ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600032, టి.ఎన్.

డిమాండ్ నోటీసు

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 (రూల్స్) మరియు సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్స్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్ 2002 ("చట్టం") యొక్క నిబంధనల క్రింద

దిగువసంతకందారు చోలమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ యొక్క ఆధీకృత అధికారి (సెక్యూర్డ్ క్రెడిటార్) చట్టంలోని సెక్షన్ 13(12) కింద అందించబడిన అధికారాలను అమలు చేస్తూ, నిబంధన 3తో చదివిన సెక్షన్ కింద డిమాండ్ నోటీసు(లు) జారీ చేయబడింది. చట్టంలోని 13 (2) పేర్కొన్న నోటీసు అందిన తేదీ నుండి 60 రోజులలోపు సంబంధిత నోటీసు (ల)లో పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించవలసిందిగా రుణగ్రహీత(లు)ని పిలవడం జరిగింది. రుణగ్రహీత (లు) డిమాండ్ నోటీసు (ల) సేవలను తప్పించుకుంటున్నారని/ నివారిస్తున్నారని దిగువసంతకందారు వారు సహేతుకంగా విశ్వసిస్తున్నారు. కాబట్టి నిబంధనల ప్రకారం అనుబంధం చేయడం మరియు ప్రచురించడం ద్వారా నోటీసు సేవ ప్రభావితమవుతుంది. డిమాండ్ నోటీసు(ల)లోని విషయాలు ఇక్కడ దిగువన సంగ్రహించబడ్డాయి.

క్ర. సం	రుణగ్రహీత/సహ-రుణగ్రహీతల పేరు మరియు చిరునామా	రుణం మొత్తం	డిమాండ్ నోటీసు తేది మరియు బాకీపడిన మొత్తం	సెక్యూర్డ్ అసెట్/ ఆస్తి వివరాలు
1	రుణ ఖాతా నెం. HL21VJI000085029 1) శ్రీ/శ్రీమతి.చంద్రశేఖర్ సుంకర (అలియాస్) చంద్ర సుంకర, 2. శ్రీ/శ్రీమతి.సుంకర దేవి ఇరువురి నివాసం: 30-20/1-7, దామర్ల కోటిలింగం, చుట్టుగుంట, కృష్ణ, ఆంధ్రప్రదేశ్-520 004 ; ఇక్కడ కూడా : డో.నం.43-6/18-24, ప్లాట్ నం.20, ఆర్.ఎస్.నం.27/1బిపి, 27/3బి ఆర్‌ఎన్‌బి ఎంప్లాయిస్ కాలనీ వద్ద ఉన్న 2వ రోడ్డు, 'డిఎస్‌ఆర్ ఎన్‌క్లేవ్' మొత్తం ఒకటవ అంతస్తు, విజయవాడ గ్రామం, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్, ఎన్‌టిఆర్ జిల్లా, ఆంధ్రప్రదేశ్-520 001.	₹ 30,00,000/-	25.07.2024 రూ.28,52,727/- - (ఇరవై ఎనిమిది లక్షల యాభై రెండు వేల ఏడు వందల ఇరవై ఏడు రూపాయలు మాత్రమే) 23.07.2024 నాటికి	ఎన్.టి.ఆర్. జిల్లా, విజయవాడ రిజిస్ట్రార్ జిల్లా, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా, విజయవాడ, విజయవాడ గ్రామం భాగం వద్ద ఉన్న డో.నం.43-6/18-24 వద్ద, ప్లాట్ నం.20, విజయవాడ గ్రామ భాగం ఆర్.ఎస్.నం.27/1బి2 మరియు ముత్యాలంపాడు ఆర్.ఎస్.నం.4/3బి1, 5/2, 8/1బి1 లో "డిఎస్‌ఆర్ ఎన్‌క్లేవ్" యొక్క ఒకటవ అంతస్తులో ఫ్లాట్ ఆస్తి తో ఫ్లింత్ ఏరియా 1000.0 చ.అ.లు., కామన్ ఏరియా 35.0 అ.లు. పార్కింగ్ ఏరియా 100.0 చ.అ.లు. తో కలిపి అవిభక్త ఉమ్మడి విస్తీర్ణం 37.0 చ.గ.లు. మొత్తం బయట విస్తీర్ణం 149.833 చ.గ.లు. ఉన్న హద్దులు : స్థలం సరిహద్దులు : తూర్పు : ప్లాట్ నం.19లో ఎన్.భద్రావతి ఆస్తి 31.0 అ.లు., దక్షిణం : ప్లాట్ నం.9 లో డి.బాలయ్య ఆస్తి 43.5 అ.లు., పడమర : ప్లాట్ నం.21 లో మునిపల్లి సంగమహేశ్వరి ఆస్తి 31.0 అ.లు., ఉత్తరం : 33.0 అ.లు. వెడల్పు రోడ్డు 43.5 అ.లు.. ఫ్లాట్ సరిహద్దులు : తూర్పు : మెట్లకేస్, లిఫ్ట్ మరియు కారిడార్, దక్షిణం : ఓపెన్ టు స్కై, పడమర : ఓపెన్ టు స్కై, ఉత్తరం : ఓపెన్ టు స్కై తో అన్నీ సౌలభ్య హక్కులు.
2	రుణ ఖాతా నెం. HL03VJI000042414 1. శ్రీ/శ్రీమతి.లీలా లావణ్య పరిమి, 2. శ్రీ/శ్రీమతి.దినేష్ బొడ్డు ఇరువురి నివాసం: ఫ్లాట్ నం.105, పాలెం బజారు, రోహిత్ శ్రీనివాస్ అపార్టుమెంట్, రామవరప్పాడు, బాలాజీ టవర్స్, కృష్ణ-521 108, ఆంధ్రప్రదేశ్ ; ఇక్కడ కూడా : 105, రామవరప్పాడు, పాలెంబజారు, కృష్ణ-521 108, ఆంధ్రప్రదేశ్	₹ 20,00,000/-	26.07.2024, రూ.20,97,039/- - (ఇరవై లక్షల తొంబై ఏడు వేల ముప్పై తొమ్మిది రూపాయలు మాత్రమే) 23.07.2024 నాటికి	కృష్ణాజిల్లా, విజయవాడ తూర్పు రిజిస్ట్రేషన్ జిల్లా, గుణదల ఎస్.ఆర్.ఓ. విజయవాడ రూరల్ మండలం, రామవరప్పాడు గ్రామ పంచాయతీలో ఉన్న మొత్తం ఆ ఆస్తి, ఆర్.ఎస్.నం.121/1 సైట్ విస్తీర్ణం 30 చ.గ.లు. లేదా 25.08 చ.మీ.లు. అవిభక్త మరియు పేర్కొనబడని ఉమ్మడి వాటా బయట 180 చ.గ.లు. ఉన్న హద్దులు : తూర్పు : పాలెం పుల్లయ్య ఆస్తి 54.0 అ.లు., దక్షిణం : కస్తూరి ఉదయశ్రీ ఆస్తి-30.0 అ.లు., పడమర : మల్లెముడి సీతయ్య ద్వారా ఇతరులకు విక్రయించిన ఆస్తి- 54.0 అ.లు., ఉత్తరం : పంచాయతీ రోడ్డు - 30.0 అ.లు. పై స్థలం "రోహిత్ సాయి ఎన్‌క్లేవ్-2" లోని ఒకటవ అంతస్తులో ఫ్లాట్ నం.ఎఫ్1 బేరింగ్ మూల్యాంకనం నం.5987, డో.నం.5-109/1-102 (ఫ్లింత్ ఏరియా 850 చ.అ.లు., కామన్ ఏరియా 163 చ.అ.లు. స్కూటర్ పార్కింగ్ ఏరియా 20 చ.అ.లు.) ఉన్న హద్దులు : తూర్పు : కామన్ కారిడార్ మరియు లిఫ్ట్, దక్షిణం : ఓపెన్ టు స్కై, పడమర : ఓపెన్ టు స్కై, ఉత్తరం : ఓపెన్ టు స్కై, తో అన్నీ సౌలభ్య హక్కులు.

రుణగ్రహీత(లు) డిమాండ్ నోటీసు (లు)కు కట్టుబడి ఉండాలని మరియు ఈ ప్రచురణ తేదీ నుండి 60 రోజులలోపు వర్తించే వడ్డీ, అదనపు వడ్డీ, బౌన్స్ ఛార్జీలు, ఖర్చులు మరియు ఖర్చులతోపాటు అందులో పేర్కొన్న డిమాండ్ మొత్తాన్ని చెల్లింపు యొక్క సాక్షాత్కార తేదీ వరకు చెల్లించాలని దీని ద్వారా సూచించారు. చోలమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ సురక్షిత రుణదా అని మరియు రుణగ్రహీత (లు) పొందే రుణ సదుపాయం స్థిరాస్తి/ ఆస్తులు తనఖాగా ఉంచిన సురక్షి ఆస్తి (లు)కి వ్యతిరేకంగా సురక్షి రుణం అని రుణగ్రహీత (లు) గమనించవచ్చు. రుణగ్రహీతలు నిర్ణీ గడువులోగా తమ బాధ్యతలను పూర్తి చేయడంలో విఫలమైతే, సురక్షితమైన ఆస్తులు (లు) స్వాధీనం చేసుకోవడానికి చట్టంలోని సెక్షన్ 13 (4) ప్రకారం అన్ని హక్కులను వినియోగించుకోడానికి సురక్షి రుణదాకు అర్హత ఉంటుంది. విక్రయం ద్వారా చట్టం మరియు దాని క్రింద ఉన్న నిబంధనల ప్రకారం అందుబాటులో ఉన్న ఏదైనా ఇతర పరిష్కారాన్ని అమలు చేయడం ద్వారా మరియు ద్వారా వాటిని బదిలీ చేయడానికి మాత్రమే పరిమితం కాకుండా. సురక్షిత రుణదాతకు అమ్మకం లేదా బదిలీ హక్కును అమలు చేయడానికి ముందు సురక్షి ఆస్తులు(లు) **అటాచ్ మరియు/లేదా సీల్** చేయడానికి కూడా అధికారం ఉంది. సురక్షిత ఆస్తుల (ల) విక్రయం ర్వా, సెక్యూర్డ్ క్రెడిటార్‌కు చెల్లించాల్సిన బకాయిలను కవర్ చేయడానికి తనఖా పెట్టబడిన ఆస్తుల విలువ సరిపోకపోతే, బ్యాలెన్స్ బకాయిలను తిరిగి పొందటానికి ప్రత్యేక చట్టపరమైన చర్యలను ప్రారంభించే హక్కు కూడా సెక్యూర్డ్ క్రెడిటార్‌కు ఉంది. ఈ పరిహారం అదనంగా మరియు ఏదైనా ఇతర చట్టం ప్రకారం సెక్యూర్డ్ క్రెడిటార్‌కు అందుబాటులో ఉన్న అన్ని ఇతర నివారణలకు స్వతంత్రంగా ఉంటుంది.

అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13(8) కి, సురక్షిత ఆస్తులను మరియు చట్టంలోని సెక్షన్ 13(13)కి రుణగ్రహీతల దృష్టిని ఆహ్వానిస్తున్నారు. దీని ద్వారా రుణగ్రహీత (లు) సురక్షిత ఆస్తి (ల)ను పాడు చేయడం లేదా వాటితో వ్యవహరించడం లేదా అమ్మకం, లీజు లేదా ఇతరత్రా (సాధారణ వ్యాపారంలో కాకుండా) ఏదైనా సురక్షి ఆస్తి(ల) యొక్క ముందస్తు వ్రాతపూర్వక అనుమతి లేకుండా బదిలీ చేయడం నుండి నిరోధించబడింది/నిషేధించబడింది సెక్యూర్డ్ క్రెడిటార్ మరియు పైన పేర్కొన్న వాటిని పాటించకపోవడం, పేర్కొన్న చట్టంలోని సెక్షన్ 29 ప్రకారం శిక్షార్హమైన నేరం. డిమాండ్ నోటీసు కాపీ కింద సంతకం చేసిన వారి వద్ద అందుబాటులో ఉంటుంది మరియు రుణగ్రహీత (లు) వారు కోరుకున్నట్లయితే, సాధారణ కార్యాలయ వేళల్లో ఏదైనా పని దినాన దిగువ సంతకం చేసిన వారి నుండి సేకరించుకోవచ్చును.

సం/-
ప్రదేశం: విజయవాడ, ఆంధ్రప్రదేశ్
అధీకృత అధికారి
తేది: 25.07.2024/ 26.07.2024
చోలమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్. తరపున

హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

HINDUJA HOUSING FINANCE
కార్పొరేట్ ఆఫీసు: 167-169, 2వ అంతస్తు, లిటిల్ మౌంట్, సాయిదాపేట, చెన్నై-600 015, ఇండియా
రీజినల్ కార్యాలయం : డో.నం.54-20-10/1ఎ, 3వ అంతస్తు, గురునానక్ కాలనీ మెయిన్ రోడ్డు, ఎస్‌బిఐ బ్యాంక్ ఎదురు, విజయవాడ, కృష్ణాజిల్లా, ఆంధ్రప్రదేశ్-520 008. www.hindujahousingfinance.com

అనుబంధం-IV-A {రూల్ 8 (6) నిబంధనను చూడండి} ఇ-వేలం కం విక్రయం కొరకు పబ్లిక్ నోటీసు (అనుబంధం-IV-A) (రూల్ 8 (6))

హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (హెచ్‌హెచ్‌ఎఫ్) **167-169, 2వ అంతస్తు, లిటిల్ మౌంట్, సాయిదాపేట, చెన్నై-600 015** వద్ద దీని కార్పొరేట్ కార్యాలయం మరియు **డో.నం.54-20-10/1ఎ, 3వ అంతస్తు, గురునానక్ కాలనీ మెయిన్ రోడ్డు, ఎస్‌బిఐ బ్యాంక్ ఎదురు, విజయవాడ, కృష్ణాజిల్లా, ఆంధ్రప్రదేశ్-520008**వద్ద ఉన్న దీని శాఖా కార్యాలయానికి తనఖా పెట్టిన స్థిరాస్తి యొక్క విక్రయం. సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్, 2002 (ఇకపై 'చట్టం') క్రింద అయితే, హెచ్‌హెచ్‌ఎఫ్ యొక్క అధీకృత అధికారి ("ఏఓ") కింది రుణ ఖాతాలు/ప్రాస్పెక్ట్ నంబర్లలో చట్టంలోని యు/ఎస్ 13(2) జారీ చేసిన నోటీసుకు అనుగుణంగా సెక్షన్ 13(4) కింద కింది ఆస్తి/స్తులను స్వాధీనం చేసుకున్నారు. బకాయిల అమౌంట్‌ను రియలైజ్ చేయడానికి "ఎక్కడ ఆధారం మరియు ఏది ఆధారం" అనే దానిపై విక్రయించే హక్కుతో వెబ్‌సైట్ **https://bankauctions.in** లో అందించబడిన ఇ-వేలం ప్లాట్‌ఫారమ్ ద్వారా దిగువ సంతకం చేసిన వారిచే విక్రయం చేయబడుతుంది.

క్ర సం.	రుణగ్రహీత(లు)/సహ రుణగ్రహీత(లు)/ హామీదారు(లు)/ ఎల్ఎఎన్ నం.	డిమాండ్ నోటీసు తేది మరియు మొత్తం	స్వాధీనతా తేది	రిజర్వు ధర	ఆస్తి తనిఖీ తేది
1.	1. శ్రీ. తిరుపతి నీలంరాజు, తండ్రి. తిరుపతి లక్ష్మయ్య (రుణగ్రహీత) 2. శ్రీమతి.తిరుపతి శివకుమారి, భర్త. తిరుపతి నీలంరాజు, నివాసం: డో.నం.62/2ఎ/ఎ, బ్లాక్ నం.10, నారాయణపురం, నడికుడి గ్రామం మరియు గ్రామ పంచాయతీ, దాచేపల్లి మండలం, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్-522414. లోన్ నం.: AP/VWD/BENZ/A000000410	12.10.2021 Rs.16,01,057	19-03-2024	Rs. 42,93,211/-	24-అగస్ట్-2024, 11.00 గం.- 14.00 గం. ఇఎమ్‌డి చివరి తేది : 09-సెప్టెంబరు-2024, సా.5 గం. వరకు
		బిడ్ పెంపుదల మొత్తం : 10,000	12.10.2021 తేది నాటికి బకాయి మొత్తం రూ.16,01,507/-	బయానా (ఇఎమ్‌డి) రూ. 4,29,321/-	ఇ-వేలం తేది మరియు సమయం 10-సెప్టెంబరు-2024, 11.00గం. 13.00గం.

స్థిరాస్తి/సెక్యూర్డ్ అసెట్ వివరణ : గుంటూరు జిల్లా, గురజాల ఎస్‌ఆర్‌ఓ పరిధిలోని దాచేపల్లి మండలం, నడికుడి గ్రామం మరియు గ్రామ పంచాయతీ, నారాయణపురం, బ్లాక్ నం.10, 62/2ఎ/ఎ వద్ద ఉన్న ఆస్తి మొత్తం ఆ ముక్క మరియు పార్సిల్ ఆస్తి విస్తీర్ణం 232.01 చ.గ.లు. లేదా 194.89 చ.మీ.లు. ఉన్న హద్దులు : తూర్పు : 4 అ.లు. వెడల్పు గల్లి బజారు, పడమర : బజారు, ఉత్తరం : కొమ్ము శివ సుబ్రమణ్యం ఆస్తి 77.0 అ.లు., దక్షిణం : టి.నీలం రాజు ఆస్తి.

చెల్లింపు మోడ్ : 'హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్'కు అనుకూలంగా డిమాండ్ డ్రాఫ్ట్ ద్వారా అన్నీ చెల్లింపులు విజయవాడలో చెల్లించబడతాయి లేదా ఆర్‌టిజిఎస్/ఎన్ఇఎఫ్‌టి ద్వారా చెల్లించబడతాయి. ఎకౌంట్ వివరాలు క్రింది విధంగా : ఎ) ఎకౌంట్ పేరు : హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, బి) బ్యాంక్ పేరు : హెచ్‌డిఎఫ్‌సి, సి) ఎకౌంట్ నం. HHFLTDAPVWDBENZA000000410 డి) ఐఎఫ్‌ఎస్‌సి కోడ్ : HDFC0004989.

క్ర సం.	రుణగ్రహీత(లు)/సహ రుణగ్రహీత(లు)/ హామీదారు(లు)/ ఎల్ఎఎన్ నం.	డిమాండ్ నోటీసు తేది మరియు మొత్తం	స్వాధీనతా తేది	రిజర్వు ధర	ఆస్తి తనిఖీ తేది
2.	1. శ్రీ. ఫణీంద్ర గొల్ల, తండ్రి. మురళీధరరావు గొల్ల (రుణగ్రహీత) 2. శ్రీమతి. జి.పార్వతి, భర్త. గొల్ల మురళీధరరావు నివాసం: డో.నం.6డి-3-27, దూదేకుల వారి వీధి, ఏలూరు, పశ్చిమ గోదావరి జిల్లా, ఎ.పి. పిన్‌కోడ్- 534001. ఎల్ఎఎన్ నం. : AP/VWD/BENZ/A000000123	14.10.2021 Rs. 37,16,299/-	03-11-2022	Rs. 20,23,200	24-అగస్టు-2024, 11.00 గం. - 14.00 గం. ఇఎమ్‌డి చివరి తేది : 09-సెప్టెంబరు-2024 సా.5గం. వరకు
		బిడ్ పెంపుదల మొత్తం 10,000	28-05-2024 తేది నాటికి బకాయి మొత్తం రూ.46,76,084/-	ధరావత్తు డిపాజిట్ మొత్తం ఇఎమ్‌డి) : రూ. 2,02,320/-	ఇ-వేలం తేది/సమయం : 10-సెప్టెంబరు-2024 11.00 గం.-13.00 గం.

స్థిరాస్తి/సెక్యూర్డ్ అసెట్ వివరణ : షెడ్యూల్-1 అంశం నం.1 : కృష్ణాజిల్లా, కంకిపాడు ఎస్‌ఆర్‌ఓ పరిధిలోని కంకిపాడు మండలం, కంకిపాడు గ్రామం మరియు గ్రామ పంచాయతీలో ఉన్న మూల్యాంకనం నం.3942, కొత్త డో.నం.10-69, పాత డో.నం.10-132, ఆర్.ఎస్.నం.24/3 లో "శ్రీ వెంకటాద్రి" పేరుతో ఉన్న ఆస్తి 26.70 చ.గ.లు. లేదా 22.32 చ.మీ.లు. యుడిఎస్ బయట 427.2 చ.గ.లు. లేదా 357.19 చ.మీ.లు. ఉన్న హద్దులు : తూర్పు : పంచాయతీ రోడ్డు, పడమర : అడప పాండురంగారావుకు చెందిన సరిహద్దు గోడ, ఉత్తరం : అంశం నం.2, దక్షిణం : వెలివల వెంకాయమ్మ ఆస్తి. షెడ్యూల్-1 : అంశం నం.2 : తూర్పు : వంగూరు సాంబయ్య ఆస్తి, పడమర : అడపా పాండురంగారావు ఆస్తి, ఉత్తరం : పంచకర్ల ఆంజనేయులు, పిల్లి వెంకటేశ్వర్లు ఆస్తి, దక్షిణం : అంశం నం.1, షెడ్యూల్ 2 : "శ్రీ వెంకటాద్రి-1" లోని ఒకటవ అంతస్తులో ఫ్లాట్ నం.103 ఫ్లింత్ ఏరియా కొలత 675.0 చ.అ.లు., 168.0 చ.అ.లు. కామన్ ఏరియా మరియు 80.0 చ.అ.లు. కార్ పార్కింగ్ తో పాటు పై షెడ్యూల్ 1 ఆస్తిలో అన్నీ ఇతర ఉమ్మడి సౌకర్యాలు. తూర్పు : ఓపెన్ టు స్కై, పడమర : లిఫ్ట్, మెట్లకేస్ మరియు కామన్ కారిడార్, ఉత్తరం : ఓపెన్ టు స్కై, దక్షిణం : ఓపెన్ టు స్కై.

చెల్లింపు మోడ్ : హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్‌కు అనుకూలంగా డిమాండ్ డ్రాఫ్ట్ ద్వారా అన్నీ చెల్లింపులు విజయవాడలో చెల్లించబడతాయి లేదా ఆర్‌టిజిఎస్/ఎన్ఇఎఫ్‌టి ద్వారా చెల్లించబడతాయి. ఎకౌంట్ వివరాలు క్రింది విధంగా : ఎ) ఎకౌంట్ పేరు : హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, బి) బ్యాంక్ పేరు : హెచ్‌డిఎఫ్‌సి, సి) ఎకౌంట్ నం. HHFLTDAPVWDBENZA000000123 డి) ఐఎఫ్‌ఎస్‌సి కోడ్ : HDFC0004989.

ఆన్‌లైన్ ఇ-వేలం యొక్క నియమాలు & నిబంధనలు: 1. ఆస్తి అనునది "ఎక్కడ ఏది ఎలా ఉన్నది అక్కడ అది అలాగే ప్రాతిపదికన" విక్రయించబడుతుంది. అటువంటి అమ్మకం ఏలాంటి హామీలు మరియు నష్టపరిహారం లేకుండా ఉంటుంది. 2. ఆస్తి/అసెట్స్ వివరాలు (అనగా., విస్తీర్ణం మరియు కొలతలు సెక్యూర్డ్ క్రెడిటర్‌కు తెలిసినంత వరకు ఇ-వేలం అమ్మకం ప్రకటనలో సూచించబడినవి మరియు సెక్యూర్డ్ క్రెడిటర్ ఏవేని లోపాలు, తప్పులుకు జవాబుదారు కారు. వాస్తవ విస్తీర్ణం మరియు కొలతలు మారవచ్చును. 3. ఇ-వేలం అమ్మకం ప్రకటన సాధారణ ప్రజలు వారి బిడ్స్‌ను దాఖలు చేయుట కొరకు సెక్యూర్డ్ క్రెడిటర్ ద్వారా జారీచేయబడింది మరియు దానికి సెక్యూర్డ్ క్రెడిటర్ ఏదేని నిబద్ధత లేదా ఏదేని బాధ్యత తీసుకోరు. ఆసక్తిగల బిడ్డరుదారులుకు సలహా ఇవ్వడమేమనగా, బిడ్స్ దాఖలుచేయుటకు ముందుగానే ఆస్తికి సంబంధించిన టైటిల్ డీడ్స్ కాపీలు మరియు ఆస్తి పై విచారణలు/ ఏవేని డిలిగెన్స్‌ను స్వంతంగా విచారణ జరుపుకొని సెక్యూర్డ్ క్రెడిటర్‌కు బిడ్స్ దాఖలుచేయవలెను. 4. వేలం/బిడ్డింగ్ కేవలం "ఆన్‌లైన్ ఎలక్ట్రానిక్ విధానం" ద్వారా వెబ్‌సైట్ https://www.bankeauctions.com ద్వారా లేదా సర్వీస్ ప్రొవైడర్ మెసర్స్. 4 క్లోజర్, ఎవరైతే ఇ-వేలం ప్లాట్‌ఫారం ద్వారా వేలం యొక్క అన్ని ఏర్పాటులను నిర్వహిస్తున్నారో వారి ద్వారా వేలం నిర్వహించబడుతుంది. 5. బిడ్డరుదారులు వారు ఉన్న చోటు నుండే బిడ్డింగ్ కొరకు ఇ-వేలంలో పాల్గొనువచ్చును. ఇంటర్నెట్ సదుపాయాన్ని తమంతటతాముగానే బిడ్డరుదారు సమకూర్చుకోవలెను. ఇంటర్నెట్ కనెక్టివిటీ, నెట్‌వర్క్ సమస్యలు, స్వంత సిస్టమ్ క్రాష్, పవర్ ఫెయిలూర్ మొదలైన వాటిపట్ల సెక్యూర్డ్ క్రెడిటర్/సర్వీస్ ప్రొవైడర్ బాధ్యులు కారు. 6. వివరాలు, సహకారం, విధానం మరియు ఇ-వేలం పై ఆన్‌లైన్ బిడ్డింగ్ కొరకు, ఆసక్తిగల బిడ్డరుదారులు, సర్వీస్ ప్రొవైడర్, మెసర్స్ సి1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, ప్లాట్ నం.68, 3వ అంతస్తు, సెక్టార్ 44 గుర్‌గావ్ హర్యాణ-122003 (సంప్రదించాల్సిన నం. 7291981124,25,26,) సపోర్టు ఇ మెయిల్ :Support@bankeauctions.com, శ్రీ.పి.ధరణి కృష్ణ, మొబైల్ నం.9948182222. ఇ మెయిల్ : andhra@c1india.com ను సంప్రదంచవచ్చును. 7. ఇ-వేలం అమ్మకంలో పాల్గొనుట కొరకు ఆసక్తిగల బిడ్డరుదారులు వారి పేర్లను తప్పనిసరిగా https://www.bankeauctions.com వద్ద నమోదుచేసుకోవలసిందిగా కోరబడుచున్నది అదే విధంగా ముందుగానే వారి యూజర్ ఐడి మరియు పాస్‌వర్డ్‌ను పొందవలసిందిగా సలహా ఇవ్వబడుచున్నది. ఆసక్తిగల బిడ్డరుదారులు సర్వీస్ ప్రొవైడర్ నుండి స్వీకరించిన వెంటనే పాస్‌వర్డ్‌ను మార్చుకోవలసిందిగా సలహా ఇవ్వబడుచున్నది. 8. ఇ-వేలంలో పాల్గొనుట కొరకు, ఆసక్తిగల బిడ్డరుదారులు తిరిగి ఇవ్వబడు ధరావత్తు ఇఎమ్‌డి రిజర్వు ధరలో 10%గా (పై పేర్కొన్నట్లుగా)ను ఆసక్తిగల బిడ్డరుదారులు **09-సెప్టెంబరు-2024**న లేదా ముందుగా "హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్" పేరున డిమాండ్ డ్రాఫ్టు/ఎన్ఇఎఫ్‌టి/ఆర్‌టిజిఎస్ ద్వారా చెల్లించవలెను. 9. ఆసక్తిగల బిడ్డరుదారులు బిడ్డు ఫారం (ఫార్మేటు https://www.bankeauctions.com పై లభిస్తుంది) డిమాండు డ్రాఫ్టుతోపాటు సీల్డు కవరులో **అధీకృత అధికారి, హెచ్‌హెచ్‌ఎఫ్ ఆఫీసు, నం.54-20-10/1ఎ, 3వ అంతస్తు, గురునానక్ కాలనీ, మెయిన్ రోడ్డు, ఎస్‌బిఐ బ్యాంకు ఎదురుగా, విజయవాడ, కృష్ణాజిల్లా, ఆంధ్రప్రదేశ్-520008 వద్దకు 09-సెప్టెంబరు-2024**న సా॥05:00గం.లలోగా దాఖలుచేయవలెను. పై పేర్కొన్నట్లుగా "ఆస్తి కొరకు రుణ ఖాతా నం.లో ఇవేలం అమ్మకం లో పాల్గొనుట కొరకు బిడ్డు"గా వ్రాసిన వారి బిడ్లను సీల్డు కవరులో పెద్ద అక్షరాలలో వ్రాసి దాఖలుచేయవలెను. 10. ధరావత్తుతో బిడ్లు దాఖలుచేయుటకు చివరి తేది ముగిసిన తరువాత, అధీకృత అధికారి అతనిచే స్వీకరించబడిన బిడ్డును పరిశీలించి మరియు అర్హతగల బిడుల వివరాలను ఆమోదిస్తారు (ఎవరైతే వారి బిడ్స్‌పై పైన రిజర్వు ధర మరియు సూచించిన ధరావత్తుతో సెక్యూర్డ్ క్రెడిటర్‌కు) సర్వీస్ ప్రొవైడర్ మెసర్స్ సి1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ అనుమతిస్తారు వారు మాత్రమే ఇ-వేలం అమ్మకపు ప్రకటనలో ఇవ్వబడిన తేది మరియు సమయాన ఆన్‌లైన్ ఇంటర్‌సే బిడ్డింగ్/వేలం ప్రక్రియల్లో పాల్గొనవలసి ఉంటుంది. 11. అర్హతగల బిడ్డరుదారులచే బిడ్డింగ్ ద్వారా గరిష్ట ధర కోట్‌చేసిన అర్హత గల బిడ్డర్లు నుండి ఇంటర్ సె బిడ్డింగ్ ప్రక్రియ కొనుసాగునప్పుడు ప్రతి 10 నిమిషాల అపరిమిత పొడిగింపు ఉంటుంది. అనగా., ఇ-వేలం సమయం ముగింపు చివరి క్షణాల్లో బిడ్ వేయబడినచో ప్రతిసారి 10 నిమిషాలు పొడిగింపు ఉంటుంది. ఒకసారి వేసిన తరువాత బిడ్‌ను మార్చుకోలేరు లేదా ఉపసంహరించుకోలేరు. అన్ని బిడ్స్ బిడ్డరుకు యూజర్ ఐడి ఇవ్వబడుతుంది. 12. ఇ-వేలం ప్రక్రియ ముగిసిన వెంటనే, గరిష్ట బిడ్డరుదారు ద్వారా కోట్‌చేయబడిన బిడ్ తుది మొత్తాలను ఇ-మెయిల్ ద్వారా బిడ్డరుదారుకు మరియు అధీకృత అధికారి, రీజినల్ కార్యాలయం నం.డోర్ నం.54-20-10/1ఎ, 3వ అంతస్తు, గురునానక్ కాలనీ మెయిన్ రోడ్, ఎస్‌బిఐ బ్యాంకు ఎదురుగా, విజయవాడ, కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్-520008 వారికి కూడా తెలియజేయబడుతుంది మరియు గెలుపొందిన బిడ్డరుదారుగా ప్రకటన పొందుట కొరకు సర్వీస్ ప్రొవైడర్‌తో ఇ-వేలం అమ్మకం ప్రక్రియల్లో పాల్గొనవలెను. 14. గెలుపొందిన బిడ్డరు వెంటనే అదే రోజున బిడ్ మొత్తాలు (ధరావత్తుతో కలిపి) 25%ను డిపాజిట్‌చేయవలెను, మిగతా మొత్తాలను హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ పేరున డిడి/పే ఆర్డర్/ఎన్ఇఎఫ్‌టి/ఆర్‌టిజిఎస్/చెక్కు ద్వారా అమ్మకం తేదీ నుండి 15 రోజుల్లోగా మిగతా 75%ను డిపాజిట్‌చేయవలెను. 15. గెలుపొందిన బిడ్డరుదారు/వేలం కొనుగోలుదారుచే నిర్ణయించిన 15 రోజుల్లోగా చెల్లింపులుచేయుటలో విఫలం చెందితే, అమ్మకం రద్దుచేయబడుతుంది మరియు ఇప్పటి వరకు చెల్లించిన మొత్తాలు (ధరావత్తుతోకలిపి) జప్తుచేయబడుతుంది మరియు ఆస్తి తిరిగి విక్రయించబడుతుంది. 16. గెలుపొందిన బిడ్డరుదారు, అధీకృత అధికారికి బిడ్ మొత్తాలలో మిగతా మొత్తాన్ని ఎప్పటి వరకు చెల్లిస్తారో వ్రాతపూర్వకంగా వ్రాసి ఇవ్వవలసి ఉంటుంది. 17. గెలుపొందిన బిడ్డరుదారు టిడిఎస్ (అమ్మకపు ప్రక్రియలకుగాను)నకుగాను అమ్మకం ధరలో 1% చెల్లించవలెను, ఆఫర్ ఆమోదించబడిన 15 పనిదినముల్లోగా లేదా అట్టి పొడిగింపు రోజుల్లోగా ధరావత్తు అధీకృత అధికారిచే సర్దుబాటుచేయబడుతుంది. విఫలం చెందినచో, ధరావత్తు జప్తుచేయబడుతుంది. 18. మున్సిపల్/పంచాయత్ పన్నులు, విద్యుత్ బకాయిలు (ఏవేని ఉన్న) మరియు ఏవేని ఇతర బకాయిలును అమ్మకం సర్టిఫికేట్ జారీచేయుటకు ముందే గెలుపొందిన బిడ్డరుదారుచే చెల్లించవలసి ఉంటుంది. 19. గెలుపొందిన బిడ్డరుదారు పేరున మాత్రమే అమ్మకం సర్టిఫికేట్ జారీచేయబడుతుంది వారి పూర్తి కొన్న ధర/బిడ్ మొత్తం డిపాజిట్‌చేసిన వారుగా ఉంటారు మరియు వారు అవసరమైన రుజువులు అన్ని పన్నులు/చార్జీలుకు సంబంధించి రుజువులు దాఖలుచేయాల్సి ఉంటుంది. 20. వేలం కొనుగోలు ద్వారా కన్వేయెన్స్, స్టాంపు డ్యూటీ, రిజిస్ట్రేషన్ చార్జీలు మరియు ఇతర ఇన్సిడెంటల్ చార్జీలును భరించవలసి ఉంటుంది. 21. అధీకృత అధికారి ఏవేని కారణాలు చూపకుండానే ఇ-వేలం అమ్మకం ప్రక్రియలను వాయిదావేయుట/రద్దుచేయవచ్చును. ఇ-వేలం అమ్మకం షెడ్యూలు వాయిదా పడిన విషయంలో తరువాతి రోజున అమ్మకం షెడ్యూలు తేది నుండి 30 రోజుల ముందుగా, దీనిని సర్వీస్ ప్రొవైడర్ వెబ్‌సైట్ పై ఉంచబడుతుంది. 22. అధీకృత అధికారి నిర్ణయమే తుది నిర్ణయం, దానికి అందరు కట్టుబడియుండవలెను మరియు ప్రశ్నించటానికి వీలు ఉండదు. 23. బిడ్డరుదారులందరు వారిచే ఇ-వేలం అమ్మకం యొక్క నియమ మరియు షరతులను క్షుణ్ణంగా చదివి మరియు అర్థంచేసుకొని బిడ్స్ దాఖలుచేయవలెను. 24. **తదుపరి వివరాలు మరియు సందేహాలు కొరకు, సంప్రదించండి: అధీకృత అధికారి, హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, ఎం. రామకృష్ణ మూర్తి, మొబైల్ నం.9515154512.** 25. పై పేర్కొన్న తేది/ప్రదేశంలో వేలం అమ్మకం నిర్వహించుటకు సంబంధించి సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8(6)ను అనుసరించి పై సదరు రుణ ఖాతా యొక్క రుణగ్రహీత/తానఖాదారు/హామీదారులుకు ఇది 30(ముప్పై) రోజుల ముందస్తు ప్రకటనగా భావించవలెను.

తేది: 30-07-2024, ప్రదేశం: విజయవాడ
సం/- అధీకృత అధికారి, హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

ప్రత్యేక సూచనలు/హెచ్చరికలు: బిడ్డరుదారులు వారంతటవారుగా చివరి క్షణాల్లో బిడ్‌వేయుటను నివారించండి. అట్టి విషయాలలో బిడ్డరుచే ఏవేని లాప్స్/ఫెయిలూర్ (ఇంటర్నెట్ ఫెయిలూర్, పవర్ ఫేయిలూర్ మొ॥)వంటికి సర్వీస్ ప్రొవైడర్ బాధ్యులు కారు. అట్టి విషయాలలో వారే స్వంతంగా ఏర్పాట్లు చేసుకోవలెను. అట్టి విషయంలో బిడ్డరుదారులను కోరునది ఏమనగా, బ్యాక్-అప్ పవర్ సప్లైగా ఏర్పాట్లను చేసుకొని గెలుపొందిన బిడ్డరుదారుగా పాల్గొవలసిందిగా సలహా ఇవ్వబడుచున్నది.

AXIS BANK LIMITED

రిటైల్ లెండింగ్& పేమెంట్ గ్రూప్ (లోకల్ ఆఫీసు/బ్రాంచి): యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్, డోర్ నం.30-22-79, శ్రీ టవర్స్, 1వ అంతస్తు, ఏలూరు రోడ్డు, సీతారాంపురం సర్కిల్, విజయవాడ-520002.

డిమాండ్ నోటీసు

(ది సెక్యూరిటీ ఇంటెరెస్ట్ ఎన్ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002 యొక్క రూల్ 3తో సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటెరెస్ట్ యాక్ట్ 2002 యొక్క సెక్షన్ 13(2) క్రింద)

ఏదైతే. మీ, దిగువ పేర్కొన్న వ్యక్తుల అభ్యర్ధన పై, బ్యాంకు పేరున వివిధ ఆస్తులను తాకట్టుపెట్టి ఆర్ధిక సహాయం రూపేనా సమయానుసారం వివిధ రుణ సదుపాయాల మంజూరు పొందియున్నారు. బ్యాంకు పేరున టైటిల్ డీడ్స్ హామీగా డిపాజిట్‌చేసి మీ చేత తాకట్టుపెట్టిన ఆస్తుల వివరాలు ఇందు దిగువ పేర్కొనబడినవి. ఆ విధంగా బ్యాంకుకు బకాయి పడిన డెట్ ను తిరిగి చెల్లించుటలో విఫలంచెందుట ద్వారా, **రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా**చే జారీచేయబడిన మార్గదర్శకాల ప్రకారం మీ ఖాతాలు నాన్-పెర్ఫామింగ్ అసెట్స్‌గా వర్గీకరించబడినవి. ఆ విధంగా బ్యాంకుకు బకాయిగా ఉన్న మొత్తాలను తిరిగి చెల్లించవలసిందిగా కోకరుతూ, ఇందు దిగువ పేర్కొన్న తేదీన డిమాండ్ నోటీసులు రిజిస్టర్డు పోస్టు ద్వారా పంపబడినవి కాని అవి తపాలా శాఖచేత వెనుదిరిగినవి, అందుకుగాను ఈ నోటీసు జారీచేయబడుచున్నది.

క్ర. సం	దరఖాస్తుదారు పేరు/సహ-అభ్యర్ధి/ హామీదారులు/ఖాతా నం	బకాయి రూ.లలో	ఈక్విటేబుల్ తాకట్టు ఆఫర్‌చేసిన ఆస్తులు
2	1. **శ్రీ గుండు కోటేశ్వర రావు,** తండ్రి గుండు కనక మల్లేశ్వర రావు, ఫ్లాట్ నం.ఎస్‌ఎఫ్-2, ఇష్టా ఆర్కెడ్ అపార్టుమెంట్, శ్రీ దుర్గా ఎస్టేట్, గరికపారు రోడ్, వార్డు నం.7, వుయ్యూరు, కృష్ణా జిల్లా, ఆం.ప్ర.-521165. **మరియు: శ్రీ గుండు కోటేశ్వరరావు (ప్రొప్రైటర్),** కేరాఫ్ శ్రీ లక్ష్మి వేంకటేశ్వర టెక్స్‌టైల్స్, ఫ్లాట్ నం.ఎస్‌ఎఫ్-2, ఇష్టా ఆర్కెడ్ అపార్టుమెంట్, శ్రీ దుర్గా ఎస్టేట్, గరికపారు రోడ్, వార్డు నం.7, వుయ్యూరు, కృష్ణా జిల్లా, ఆం.ప్ర.-521165. **2. శ్రీమతి గుండు సునీతా,** భర్త గుండు కోటేశ్వర రావు, ఫ్లాట్ నం.ఎస్‌ఎఫ్-2, ఇష్టా ఆర్కెడ్ అపార్టుమెంట్, శ్రీ దుర్గా ఎస్టేట్, గరికపారు రోడ్, వార్డు నం.7, వుయ్యూరు, కృష్ణా జిల్లా, ఆం.ప్ర.-521165. **లోన్ ఖాతా నం.: పిహెచ్‌ఆర్006906740249 & హెచ్‌టిఆర్006906851307. డిమాండ్ నోటీసు తేది: 21.06.2024 ఎన్‌పిఏ తేది: 20.05.2024**	ఒప్పందం నిలిపివేయు వరకు బకాయి మొత్తాలుగా **21.06.2024** నాటికి **రూ.23,32,526/-** (రూపాయలు ఇరువై మూడు లక్షల ముప్పై రెండు వేల ఐదు వందల ఇరువై ఆరు మాత్రమే)(ఈ మొత్తాలు **21.06.2024** వరకు వడ్డీ ప్లస్ **22.06.2024** నుండి తదుపరి వడ్డీతో కలిగి ఉన్నాయి)	**షెడ్యూలు-ఎ:** కృష్ణా జిల్లా, వుయ్యూరు సబ్-రిజిస్ట్రార్ పరిధిలో కృష్ణా జిల్లా, వుయ్యూరు మున్సిపల్ కార్పొరేషన్, వుయ్యూరు పరిధుల్లో ఆర్.ఎస్.నం.648, 649 మరియు 993, డోర్ నం.7-497 దగ్గర, ప్లాట్ నం.137, విస్తీర్ణం 266.66చ.గ.లు, ప్లాట్ నం.134 విస్తీర్ణం 346.66చ.గ.లు, ప్లాట్ నం.135, విస్తీర్ణం 266.66చ.గ.లు, ప్లాట్ నం.136 విస్తీర్ణం 266.66చ.గ.లు మొత్తం విస్తీర్ణం 1146.64చ.గ.ల ఆస్తి యొక్క మొత్తం భాగం. **సరిహద్దులు: తూర్పు:** ప్లాట్ నం.లు 148, 149 & 150 యొక్క ఆస్తులు, **దక్షిణం:** 33అ.ల వెడల్పు రోడ్డు, **పడమర:** 33అ.ల వెడల్పు రోడ్, **దక్షిణం:** ప్లాట్ నం.138 ఆస్తి. ఈ పై నాలుగు సరిహద్దుల మధ్యలో సైటు విస్తీర్ణం 1146.64చ.గ.లు లేదా 958.59చ.మీ.లు దేనిలోనైతే షెడ్యూల్డు ఆస్తిని విడదీయలేని మరియు సూచించజాలని 1/20వ ఉమ్మడి వాటా విస్తీర్ణం 57.33చ.గ.లు లేదా 47.92చ.మీ.లు పై సైటెనకుగాను ఈజిమెంట్ హక్కులన్నింటితోసహా. **షెడ్యూలు-బి:** పై సదరు ఎ-షెడ్యూలు ఆస్తిలో రెండవ అంతస్తులో "ఇష్టా అపార్టుమెంట్స్", ఫ్లాట్ నం.ఎస్‌ఎఫ్-2 పేరు& స్టైల్ ద్వారా నిర్మించిన 57.33చ.గ.ల విస్తీర్ణంతో విడదీయలేని& సూచించజాలని ఉమ్మడి భాగం. **సరిహద్దులు: తూర్పు:** ఉమ్మడి కారిడార్, **దక్షిణం:** ఓపెన్ టు స్కై, **పడమర:** ఓపెన్ టు స్కై, **ఉత్తరం:** మెట్లు& ఓపెన్ టు స్కై.
3	1. **శ్రీ కన్నెగంటి ప్రవీణ్ కుమార్, తండ్రి కన్నెగంటి సాంబశివరావు,** డోర్ నం.417, 3వ క్రాస్ రోడ్, 1వ మెయిన్, మంజునాథ్ లేఅవుట్, మురాతహలి, బెంగళూరు, కర్నాటక-560037. **మరియు: శ్రీ కన్నెగంటి ప్రవీణ్ కుమార్,** అసోసియేటివ్ ఐటి కన్సల్టెంట్, ఐటిసి ఇన్ఫోటెక్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, పులికేషినగర్ పోస్టు, బెంగళూరు, కర్నాటక-560005. **2. శ్రీమతి కన్నెగంటి సీతామహాలక్ష్మి,** భర్త కన్నెగంటి సాంబశివ రావు, డోర్ నం.3-180-134, హిమాని నగర్, 3వ లైన్, నాగరాలు పోస్టు, గుంటూరు, ఆం.ప్ర.-522034. **మరియు: శ్రీమతి కన్నెగంటి సీతామహాలక్ష్మి, భర్త కన్నెగంటి సాంబశివ రావు,** డోర్ నం.9-54, లలిత నగర్, రైల్వే రిజర్వేషన్ ప్రక్కన, దిల్‌సుఖ్‌నగర్, సరూర్ నగర్, రంగారెడ్డి, తెలంగాణ-500035. **లోన్ ఖాతా నం.: పిహెచ్‌ఆర్006900714409. డిమాండ్ నోటీసు తేది: 25.06.2024, ఎన్‌పిఏ తేది: 03.01.2024**	ఒప్పందం నిలిపివేయు వరకు బకాయి మొత్తాలుగా **25.06.2024** నాటికి **రూ.6,94,489/-** (రూపాయలు ఆరు లక్షల తొంబై నాలుగు వేల నాలుగు వందల ఎనభై తొమ్మిది మాత్రమే)(ఈ మొత్తాలు **25.06.2024** వరకు వడ్డీ ప్లస్ **26.06.2024** నుండి తదుపరి వడ్డీతో కలిగి ఉన్నాయి)	గుంటూరు జిల్లా, గుంటూరు సబ్-డిస్ట్రిక్ట్, గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా (రెడ్డిపాలెం గ్రామం, పంచాయతి ఏరియా), గుంటూరు గ్రామంలో డోర్ నం.276/5, విస్తీర్ణం ఎక.1.45సెంట్లు ఇందు వెండర్ హక్కుగా 120చ.గ.లు గిఫ్టెడ్ సైటు. **సరిహద్దులు: తూర్పు:** 20అ.ల వెడల్పు రోడ్డు-27అ.లు, **దక్షిణం:** తడిబోయిన వీర స్వామి సైటు-40అ.లు, **పడమర:** తడిబోయిన వీర స్వామిచేత ఇతరులకు విక్రయించిన సైటు-27అ.లు, **ఉత్తరం:** గుడివాడ రామ కోటేశ్వర రావు సైటు-40అ.లు, ఈ సరిహద్దుల్లో విస్తీర్ణం 120చ.గ.లు లేదా 100.33చ.మీ.ల సైటు మాత్రమే
4	1. మెసర్స్ కెఎస్‌జె ఇమిటేషన్ జెవెలరీ, ప్రతినిధియైన దీని యజమాని: షేక్ ఖలీల్, డోర్ నం.3/5, పోతెపల్లి, మిజ్‌పార్క్, మచిలీపట్నం, కృష్ణా జిల్లా, ఆం.ప్ర.-521002. **2. షేక్ ఖలీల్,** తండ్రి దావూద్ షేక్, డోర్ నం.3/90-1, వర్రెగూడెం, చెంపచెరువు, మచిలీపట్నం, కృష్ణా జిల్లా, ఆం.ప్ర.-521001. **మరియు:** షేక్ ఖలీల్, తండ్రి దావూద్ షేక్, డోర్ నం.14/176/5-3, బైపాస్ రోడ్, పంబలగూడెం, మచిలీపట్నం, కృష్ణా జిల్లా, ఆం.ప్ర-521001. **3. హసీనా షేక్, భర్త షేక్ ఖలీల్,** డోర్ నం.3/90-1, వర్రెగూడెం, చెంపచెరువు, మచిలీపట్నం, కృష్ణా జిల్లా, ఆం.ప్ర.-521001. **మరియు: హసీనా షేక్, భర్త ఖలీల్ షేక్,** డోర్ నం.14/176/5-3, బైపాస్ రోడ్, పంబలగూడెం, మచిలీపట్నం, కృష్ణా జిల్లా, ఆం.ప్ర-521001. **4. షేక్ ఖాజా, తండ్రి షేక్ ఖలీల్,** డోర్ నం.3/90-1, వర్రెగూడెం, చెంపచెరువు, మచిలీపట్నం, కృష్ణా జిల్లా, ఆం.ప్ర.-521001. **లోన్ ఖాతా నం.: 921060054709427, డిమాండ్ నోటీసు తేది: 06.06.2024, ఎన్‌పిఏ తేది: 30.05.2024**	ఒప్పందం నిలిపివేయు వరకు బకాయి మొత్తాలుగా **05.06.2024** నాటికి **రూ.33,54,011.51**పై.లు (రూపాయలు ముప్పై మూడు లక్షల యాభై నాలుగు వేల పదకొండు మరియు యాభై ఒక పైసలు మాత్రమే)(ఈ మొత్తాలు **05.06.2024** వరకు వడ్డీ ప్లస్ **06.06.2024** నుండి తదుపరి వడ్డీతో కలిగి ఉన్నాయి)	**ఆస్తి-1: డాక్యుమెంట్ నం.2104/2020 క్రింద కవరైన (116.40చ.గ.ల విస్తీర్ణం):** కృష్ణా జిల్లా, సబ్-రిజిస్ట్రార్ మచిలీపట్నం పరిధిలో మచిలీపట్నం టౌన్, దేసాయిపేట్ (వర్రెగూడ) వద్దగల ప్లాట్ నం.1, డోర్ నం.3/90-1, ప్లాట్ నం.1, అసెస్మెంట్ నం. 1070006051లో ఆర్‌సిసి రూఫ్డ్ భవనముతోపాటు 116.40చ.గ.లు లేదా 97.19చ.మీ.ల విస్తీర్ణపు సైటు మొత్తం. **సరిహద్దులు: తూర్పు:** మున్సిపల్ రోడ్, **దక్షిణం:** ఉమ్మడి బాట, **పడమర:** షేక్ ఖాజా ఆస్తి, **ఉత్తరం:** టి. రామ నర్సింహా రావు ఆస్తి. పై సరిహద్దుల్లో ఈజిమెంట్ హక్కులన్నింటితో వాటర్ వేస్‌తో ఆర్‌సిసి భవనముతోపాటు 116.40చ.గ.లు లేదా 97.19చ.మీ.ల విస్తీర్ణపు సైటు. **ఆస్తి-2: డాక్యుమెంట్ నం.2105/2020 క్రింద కవరైన (116.25చ.గ.ల విస్తీర్ణం):** కృష్ణా జిల్లా, సబ్-రిజిస్ట్రార్ మచిలీపట్నం పరిధిలో మచిలీపట్నం టౌన్, దేసాయిపేట్ (వర్రెగూడ) వద్దగల ప్లాట్ నం.1, డోర్ నం.3/90-1, ప్లాట్ నం.1, అసెస్మెంట్ నం. 1070006051లో ఆర్‌సిసి రూఫ్డ్ భవనముతోపాటు 116.25చ.గ.లు లేదా 97.19చ.మీ.ల విస్తీర్ణపు సైటు మొత్తం. **సరిహద్దులు: తూర్పు:** షేక్ హసీనా ఆస్తి, **దక్షిణం:** ఉమ్మడి బాట, **పడమర:** టి. రామ నర్సింహా రావు ఆస్తి, **ఉత్తరం:** టి. రామ నర్సింహా రావు ఆస్తి. పై సరిహద్దుల్లో ఈజిమెంట్ హక్కులన్నింటితో వాటర్ వేస్‌తో ఆర్‌సిసి భవనముతోపాటు 116.25చ.గ.లు లేదా 97.00చ.మీ.ల విస్తీర్ణపు సైటు.
8	1. **శ్రీ వెలిశెట్టి రామకోటేశ్వర రావు,** తండ్రి వెలిశెట్టి వెంకటాద్రి, డోర్ నం.32-13-55, ఫ్లాట్ నం.జి-4, జగదీష్ అపార్టుమెంట్స్, బోయపాటి మాధవ రావు స్ట్రీట్, మొఘలరాజపురం, విజయవాడ, కృష్ణా జిల్లా, ఆం.ప్ర.-520010. **మరియు: శ్రీ వెలిశెట్టి రామ కోటేశ్వరరావు, తండ్రి తమ్మినేని నరసింహులు,** ఫ్లాట్ నం.119, పి& టి న్యూ కాలనీ నం.2, రోడ్ నం.4, గురునానక్ రోడ్, విజయవాడ, కృష్ణా జిల్లా, ఆం.ప్ర.-520008. **మరియు: శ్రీ వెలిశెట్టి రామ కోటేశ్వర రావు, తండ్రి వెలిశెట్టి వెంకటాద్రి,** ఫ్లాట్ నం.152, టీచర్స్ కాలనీ, వికాస్ కాలేజి దగ్గర, నున్నా, విజయవాడ, కృష్ణా జిల్లా, ఆం.ప్ర.-521212. **మరియు:** శ్రీ వెలిశెట్టి రామ కోటేశ్వర రావు డోర్ నం.32-13-55, ఫ్లాట్ నం.జి4, జగదీష్ అపార్టుమెంట్స్, బోయపాటి మాధవ రావు స్ట్రీట్, మొఘలరాజపురం, విజయవాడ, కృష్ణా జిల్లా, ఆం.ప్ర.-520010. **మరియు: శ్రీమతి వెలిశెట్టి సుహాసిని, భర్త వెలిశెట్టి రామ కోటేశ్వర రావు,** ఫ్లాట్ నం.119, పి& టి న్యూ కాలనీ నం.2, రోడ్ నం.4, గురునానక్ రోడ్, విజయవాడ, కృష్ణా జిల్లా, ఆం.ప్ర.-520008. **లోన్ ఖాతా నం. పిహెచ్‌ఆర్006902310639 & ఎల్‌టిఆర్006903304539 & ఇసిఆర్006906293496. డిమాండ్ నోటీసు తేది: 21.06.2024** ఎన్‌పిఏ తేది: **08.06.2024**	ఒప్పందం నిలిపివేయు వరకు బకాయి మొత్తాలుగా **21.06.2024** నాటికి **రూ.56,53,633/-** (రూపాయలు యాభై ఆరు లక్షల యాభై మూడు వేల ఆరు వందల ముప్పై మూడు మాత్రమే)(ఈ మొత్తాలు **21.06.2024** వరకు వడ్డీ ప్లస్ **22.06.2024** నుండి తదుపరి వడ్డీతో కలిగి ఉన్నాయి)	కృష్ణా జిల్లా, విజయవాడ జిల్లా రిజిస్ట్రార్, విజయవాడ రూరల్, నున్నా గ్రామం వద్దగల ఆర్.ఎస్.నం.348, 351 & 352పి, ఎల్.పి.నం.385/81, మున్సిపల్ కొ-ఆపరేటివ్ బిల్డింగ్ సొసైటీ కాలనీ, ప్లాట్ నం.152 గల ప్రతిపాదిత ఆర్‌సిసి రూఫ్డ్ గ్రౌండ్& మొదటి అంతస్తు భవనముతో 300చ.గ.లు లేదా 250.83చ.మీ.ల విస్తీర్ణపు రెసిడెన్షియల్ సైటు మరియు సరిహద్దులు: **తూర్పు:** ప్లాట్ నం.135, **దక్షిణం:** ప్లాట్ నం.153, **పడమర:** 33అ.ల వెడల్పు రోడ్డు, **ఉత్తరం:** ప్లాట్ నం.151

ఒకవేళ పై పేర్కొన్న వ్యక్తులైన మీరు ఈ నోటీసు తేది నుండి 60 రోజుల్లోగా షార్ఫసీ యాక్ట్ యొక్క సెక్షన్ 13(2) క్రింద ఈ నోటీసు యొక్క నియమాలలో పైన చూపినట్లుగా తదుపరి వడ్డీ మరియు ఇన్సిడెంటల్ వ్యయాలు, ఖర్చులుతో మీచేత బకాయిపడిన పై పేర్కొన్న మొత్తాలను తిరిగి చెల్లించుటలో విఫలం చెందినయెడల, బ్యాంకు, షార్ఫసీ యాక్ట్ యొక్క సెక్షన్ 13(4) క్రింద మరియు సదరు చట్టం యొక్క ఇతర వర్తించు నియమాలు అనుసరించి అన్ని లేదా ఏవేని అధికారాలను వినియోగిస్తుంది. చట్టం యొక్క ఏవేని ఇతర నియమాల క్రింద ఇది అవసరమైనట్లుగా అట్టి ఇతర చర్యలు లేదా చట్టపరమైన చర్యలు ప్రారంభించుటకు బ్యాంకుకుగల అధికారాలతో పక్షపాతంలేకుండా ఈ ప్రకటన జారీచేయబడినది.

తేది: 31.07.2024, ప్రదేశం: ఆం.ప్ర.
సం/- అధీకృత అధికారి, యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్

వయనాడ్‌లోని చరల్మలలో సహాయక చర్యలు చేపడుతున్న సిబ్బంది

బురదలో చిక్కుకుపోయిన చిన్నారిని రక్షించి ఆసుపత్రికి తరలిస్తున్న సహాయక సిబ్బంది

మాటలకు అందని మహా విషాదం

శోకసంద్రంగా వయనాడ్

ప్రజాశక్తి ప్రతినిధి - తిరువనంతపురం

కేరళలో మంగళవారం తెల్లవారుజామున పెను విషాదం చోటుచేసుకుంది. వాయనాడ్ జిల్లాలోని మెప్పాడి,. ముండక్కై, చురల్ మల ప్రాంతాల్లో కొండచరియలు విరిగి పడి వందలాదిమంది బలిగొన్నాయి. మంగళవారం రాత్రి 11 గంటలక వరకు ఈ ప్రమాదంలో ప్రమాదంలో 123 మంది మరణించినట్లు గుర్తించారు. అనేక మంది గల్లంతయ్యారు. ఇప్పటి వరకు 52 మృతదేహాలను మెప్పాడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. వీటిలో 41 మృతదేహాలను గుర్తించారు. ఈ ప్రమాదంలో గల్లంతైన వారి సంఖ్య కూడా భారీగా ఉండటంతో మృతుల సంఖ్య ఇంకా పెరిగే అవకాశం ఉంది. సమీప జిల్లా మలప్పురంలో ప్రవహించే చలియార్ నదిలో అనేక మృతదేహాలు, శరీర భాగాలు కొట్టుకుని వస్తున్నాయి. పలువురి మృత దేహాలను నిలంబూరులోని ప్రభుత్వ ఆసుపత్రిలో భద్రపరిచారు. పోస్టుమార్టం ప్రక్రియ ప్రారంభించి, మృత దేహాలను గుర్తించడానికి డిఎన్ఎ పరీక్ష నిర్వహిస్తారు. మెప్పాడి సమీపంలోని మండక్కైలోని చూరల్‌మాల వద్ద మంగళవారం తెల్లవారు జామున 2 నుంచి 4 గంటల మధ్య భారీగా కొండచరియలు విరిగిపడ్డాయి. దీంతో ఆకస్మిక వరద అనేక గ్రామాలు, ఇళ్లను, పాఠశాలలను ముంచెత్తింది.

ఇళ్లలో నిద్రిస్తున్న వారిపై కొండచరియలతో పాటు బురద, వరద ప్రవాహం పడిపోవడంతో నిద్రలోనే వీరంతా మృత్యు ఒడికి చేరుకున్నారు. ఇంకా అనేక మృతదేహాలు శిథిలాల మధ్య కూరుకుపోయి ఉంటాయని భయపడుతున్నారు. ఈ ప్రాంతాన్ని కలిపే వంతెన కూలిపోవడంతో సహాయక, రక్షణ కార్యక్రమాలు నిలిచిపోయాయి. ప్రమాద స్థలానికి చేరుకోవడానికి సహాయక బృందాలు తాళ్లను ఉపయోగించారు. మండక్కై నుంచి 100 మందికి పైగా స్థానికులను అగ్నిమాపక, ఆర్మీ, నేవీ, కోస్ట్‌గార్డ్‌కు చెందిన సహాయక బృందాలు ఖాళీ చేయించాయి. ఐఎఫ్ ఎయిర్‌క్రాఫ్ట్ అనేక మందిని వాయుమార్గంలో తరలించింది. ఈ తరువాత రెస్క్యూ టీమ్ ఇక్కడ తాత్కాలిక వంతెనను కూడా ఏర్పాటు చేసింది.

కొండచరియలు విరిగిపడ్డంతో మండక్కైలోని ఇళ్ళన్నీ కూడా నేలమట్టమయ్యాయి. అనేక మంది గల్లంతయ్యాయి. కేంద్రానికి చెందిన సహాయక బృందాలతో పాటు తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల నుంచి కూడా బృందాలు మెప్పాడికి చేరుకున్నాయి. అలాగే ఆర్మీకి చెందిన 130 మందితో కూడిన బృందం కూడా అక్కడకు బయలుదేరింది. ఈ సంఘటనా స్థలంలో జరుగుతున్న సహాయక చర్యలను రాష్ట్ర పిడబ్ల్యూడి మంత్రి పిఎ మహమ్మద్ రియాస్, రెవెన్యూ మంత్రి కె రాజన్, అటవీ శాఖ మంత్రి ఎకె శశీంద్రన్, గిరిజన వ్యవహారాల మంత్రి ఒ ఆర్ కేలు పర్యవేక్షిస్తున్నారు. సహాయక బృందాలను సమన్వయం చేస్తున్నారు.

45 పునరావాస శిబిరాలను ప్రారంభించామని, 3,069 మంది ఈ శిబిరాల్లో తలదాచుకుంటున్నారని ముఖ్యమంత్రి పినరయి విజయన్ తెలిపారు. కొండచరియలు విరిగిపడిన కేంద్రం (ఎపిక్ సెంటర్) నివాస ప్రాంతం కాదని ముఖ్యమంత్రి తెలిపారు. ముఖ్యమంత్రి సహాయనిధికి అందరూ విరాళాలు ఇవ్వాలని విజయన్ ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. ఈ విషాద ఘటన నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం రెండు రోజుల సంతాప దినాలను ప్రకటించింది. ఈ ప్రమాదాన్ని జాతీయ విపత్తుగా ప్రకటించాలని కేంద్రాన్ని కోరింది.

ఈ ప్రమాదంపై రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాని నరేంద్ర మోడీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రధానమంత్రి జాతీయ సహాయ నిధి నుండి రెండు లక్షల రూపాయలు, గాయపడిన వారికి యాభై వేల రూపాయలు పరిహారం ఇస్తామని మోడీ తెలిపారు. ప్రతిపక్ష నేత, వాయనాడ్ మాజీ ఎంపీ రాహుల్ గాంధీ బాధిత కుటుంబాలకు సానుభూతి తెలియజేశారు. నష్టపరిహారాన్ని పెంచాలని లోక్‌సభలో ప్రభుత్వాన్ని కోరారు. జాతీయ విపత్తుగా ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు. బుధవారం ఈ ప్రాంతాన్ని రాహుల్‌గాంధీ సందర్శించనున్నారు.


కొట్టుకుపోయిన వాహనాలు



కొండ చరియలు విరిగిపడిన ప్రాంతం


మహా విలయానికి బలైపోయిన ఇలాంటి మూగజీవాలెన్నో..

సిపిఎం పొలిట్ బ్యూరో సంతాపం

వాయనాడ్‌లో కొండచరియలు విరిగిపడిన ప్రమాదంలో వంద మందికిపైగా మరణించడంపై సిపిఎం పొలిట్ బ్యూరో ప్రగాఢ సంతాపాన్ని ప్రకటించింది. మృతుల కుటుంబాలకు సానుభూతి ప్రకటించింది. ఈ మేరకు పొలిట్ బ్యూరో ఒక ప్రకటన విడుదల చేసింది. కొండచరియల కింద ఇంకా అనేక మంది చిక్కుకుపోయారని, భారీ ఆస్తి నష్టం కూడా జరిగిందని తెలిపింది. బాధిత కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలయజేస్తున్నట్లు ప్రకటనలో తెలిపింది. కేరళ రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే నిపుణులు, స్థానికుల సహాయంతో భారీ ఎత్తున రెస్క్యూ ఆపరేషన్ల ప్రారంభించిందని తెలిపింది. కేంద్ర ప్రభుత్వం కూడా యుద్ధ ప్రాతిపదికన సహాయ, పునరావాస కార్యక్రమాల కోసం రాష్ట్ర ప్రభుత్వంతో సమన్వయం చేసుకుంటూ అన్ని విధాలుగా సహాయం అందించాలని పొలిట్ బ్యూరో కోరింది.

దేశంలో జరిగిన భారీ కొండచరియల ప్రమాదాలు

- 2014లో మహారాష్ట్రలోని మాలిన్ గ్రామంలో కొండచరియలు విరిగిపడిన ఘటనలో 151 మంది ప్రాణాలు కోల్పోగా 100 మందికి పైగా గల్లంతయ్యారు.
- 2013లో ఉత్తరాఖండ్‌లోని కేదార్‌నాథ్‌లో కొండచరియలు విరిగిపడడంతో 5,700కు పైగా మంది మరణించారు. ఆకస్మిక వరదల్లో వందలాది గ్రామాలు కొట్టుకుని పోయాయి.
- 1968లో పశ్చిమబెంగాల్‌లోని డార్జిలింగ్‌లో భారీ వరదల ప్రభావంతో కొండచరియలు విరిగిపడ్డాయి. దీంతో 60 కిలోమీటర్ల పొడవైన జాతీయ రహదారి 91 భాగాలుగా చీలిపోయింది. ఇది ఆ ప్రమాద తీవ్రతకు దర్పణం పట్టింది. ఈ విపత్తు కారణంగా 1,000 మందికి పైగా మరణించారు. తేయాకు తోటలు తీవ్ర నష్టాన్ని చవి చూశాయి. భారీ ఆస్తి నష్టం సంభవించింది.
- 1948లో అస్సాంలోని గౌహతిలో కొండచరియలు విరగపడడంతో ఓ గ్రామం పూర్తిగా తుడిచిపెట్టుకు పోయింది. ఈ ప్రమాదం 500 పైగా మందిని బలితీసుకొంది.
- ఉత్తరప్రదేశ్‌లోని మాప్లా గ్రామం 1998లో విలవిల్లాడింది. వరుసగా ఏడు రోజుల పాటు కొండచరియలు విరిగిపడ్డాయి. అత్యంత విషాదకరమైన ఈ ఘటనలో ఒక గ్రామం నాశనమైపోయింది. 380 మంది మరణించారు.

పొరుగు రాష్ట్రాల ఆపన్నహస్తం

చెన్నయ్: కేరళకు అండగా ఉంటామని తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ విజయన్‌కు బరోసా ఇచ్చారు. సీఎం నిధుల నుంచి రూ.5 కోట్లు విడుదల చేయాలని అధికారుల్ని ఆదేశించారు. 20 మంది అగ్నిమాపక సిబ్బంది, 10 మంది వైద్యులతో కూడిన వైద్య బందాన్ని కేరళకు పంపించనున్నట్లు వెల్లడించారు. ఈ ఘటనపై తీవ్ర విచారం వ్యక్తం చేసిన కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య-రాష్ట్రానికి అవసరమైన సాయం అందిస్తామని హామీ ఇచ్చారు.

కేరళ విషాదంపై పార్లమెంట్‌లో చర్చకు నిరాకరణ

ప్రజాశక్తి - న్యూఢిల్లీ బ్యూరో

కేరళ విషాదంపై చర్చిండానికి కేంద్ర ప్రభుత్వానికి మనసురాలేదు. రాజ్యసభలో చర్చకు చైర్మన్ జగదీప్ ధనఖర్ అనుమతి ఇవ్వలేదు. పైగా దీనిపై చర్చ అవసరం లేదని పేర్కొన్నారు. దీంతో కేరళకు చెందిన సిపిఎం, సిపిఐ, కేరళ కాంగ్రెస్ ఎంపిలు ఆందోళనకు దిగారు. అయినప్పటికీ కూడా చైర్మన్ చర్చకు అనుమతి ఇవ్వకుండా దాట వేసేందుకు ప్రయత్నించారు. ముఖ్యమంత్రితో ప్రధాని మాట్లాడారని, ఈ దుర్ఘటనతో యావత్ దేశం విషాదంలో మునిగిపోయిందని, ఉదయం నుంచి సహాయక చర్యలు ప్రారంభమయ్యాయని తెలిపారు. ప్రభుత్వం అవసరమైన చర్యలు చేపట్టాయని, ఇంక ఈ అంశంపై చర్చించడానికి ఏమి మిగిలి ఉందని అన్నారు. అయితే పెను విషాదం జరిగిందని, ఈ విషయాన్ని కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి చర్చకు అనుమతించాలని ఎంపిలు డిమాండ్ చేశారు. దీంతో ఈ వ్యవహారానికి సంబంధించి ఎంపిలకు మాట్లాడేందుకు చైర్మన్ ధంఖర్ అవకాశం కల్పించారు.

కేరళ విలయానికి కారణాలేమిటి?

న్యూఢిల్లీ : ఉష్ణోగ్రతల పెరుగుదల, వాతావరణ మార్పులు కొండచరియలు విరిగిపడే అవకాశాలను మరింత పెంచుతున్నాయని యుఎస్‌జిఆర్ తెలిపింది. కేరళలో భారీ విషాదానికి దారితీయడానికి అరేబియా సముద్రం వేడెక్కడమూ ఓ కారణమని నిపుణులు అంచనా. స్వల్ప వ్యవధిలోనే దట్టమైన మేఘాలు ఏర్పడటం, తద్వారా అతిభారీ వర్షాలకు కారణమయ్యిందని వాతావరణ శాస్త్రవేత్తలు పేర్కొంటున్నారు. రాష్ట్రంలో భారీ వర్షాల నేపథ్యంలో వరుస కొండచరియలతో కేరళ వణికిపోయింది. అనేక జిల్లాల్లో 24 గంటల వ్యవధిలో 10 సెం.మీ వర్షపాతం రికార్డయ్యింది. కొట్టాయం..తదితర జిల్లాల్లో 8 సెం.మీ వర్షపాతం నమోదైనట్లు అధికారులు వెల్లడించారు. రెండు వారాలుగా కురుస్తున్న వర్షాలతో నేల మొత్తం తేమగా మారిందని, ఇదే సమయంలో వేడిగాలుల కారణంగా అరేబియా తీరంలో దట్టమైన మేఘాల వ్యవస్థ ఏర్పడటంతో.. సుదీర్ఘ సమయం పాటు ఉరుములు, మెరుపులతో కూడిన ఈ మేఘాల కారణంగా వయనాడ్, కొలికోడ్, మలప్పురం, కన్నూర్‌లలో భారీ వర్షాలు కురిశాయని, దీంతో కొండచరియలు విరిగిపడ్డాయని కొచ్చి యూనివర్శిటీ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీకి చెందిన రాడార్ పరిశోధన కేంద్రం డైరెక్టర్ అభిలాష్ వెల్లడించారు. 2019లో రాష్ట్రంలో వరదలకు కారణమైన దట్టమైన మేఘాల మాదిరిగానే ఇవి ఉన్నాయన్నారు. అరేబియా సముద్ర తీరంలో ఈ తరహా దట్టమైన మేఘాల ధోరణిని శాస్త్రవేత్తలు ముందుగానే గుర్తించారని ఆయన పేర్కొన్నారు.

పిఎం కిసాన్ లబ్ధిదారుల కుదింపు

- రెండున్నరేళ్లలో 1.5 కోట్ల మంది తొలగింపు

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

ప్రధాన మంత్రి కిసాన్ సమ్మన్ నిధి (పిఎం కిసాన్) లబ్ధిదారుల సంఖ్యను కేంద్ర ప్రభుత్వం ఏడాదికి ఏడాది కుదిస్తూవస్తోంది. దాదాపు రెండున్నరేళ్లలో 1.5 కోట్లకు పైగా లబ్ధిదారులను ఈ పథకం నుంచి తొలగించారు. కేంద్ర వ్యవసాయ శాఖ సహాయ మంత్రి రామ్‌నాథ్ ఠాకూర్ ఈ మేరకు లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. 2021-22లో 10,79,92,336 మంది రైతులు పిఎం కిసాన్‌లో లబ్ధిదారులుగా ఉండగా, వారికి రూ.67,147 కోట్లు ఇచ్చారు. 2022-23లో లబ్ధిదారుల సంఖ్య 10,74,35,548కి తగ్గగా, వారికి ఇచ్చే మొత్తం కూడా రూ.58,303.25 కోట్లకు తగ్గింది. అంటే ఏడాదిలో 5,56,788 మంది లబ్ధిదారులను తొల గించారు. అలాగే పిఎం కిసాన్ మొత్తం కూడా రూ.8,8 44.11 కోట్లకు తగ్గించారు. 2023-24లో లబ్ధిదారుల సంఖ్య 9,90,30,164కి తగ్గింది. అంటే ఏడాదిలో లబ్ధిదారుల సంఖ్య 84,05,384 మేర కుదించారు. 2024-25 (2024 జూలై 22)లో లబ్ధిదారుల సంఖ్య 9,25,71,834కు కుంచించుకుపోగా..ఈ ఒక్క ఏడాదిలోనే 64,58,330 లబ్ధిదారులను తొలగించారు.ఆంధ్రప్రదేశ్‌లో 2020-21లో 49,46,026 మంది లబ్ధిదారులు ఉండగా, 202-22కి 46,19, 470 మందికి తగ్గారు. 2022-23లో 35,81,204 మంది కి తగ్గారు. 2023-24లో 31,70,257 మందికి తగ్గారు. 2024-25 (2024 జూలై 22) నాటికి ఏపిలో లబ్ధిదారుల సంఖ్య 30,80, 090 మందికి తగ్గారు.

లబ్ధిదారుల తొలగింపు ఇలా

ఏడాది	లబ్ధిదారులు	తొలగింపు
2021-22	10,79,92, 336	0
2022-23	10,74,35,548	5,56,788
2023-24	9,90,30,164	84,05,384
2024-25	9,25,71,834	64,58,330
		(2024 జూలై 22)

సైనికుల పట్ల ఇంత నిర్లక్ష్యమా?

- ఒఆర్‌ఒపి అమలులో జాప్యంపై కేంద్రానికి తలంటిన సుప్రీంకోర్టు
- నవంబరు 14లోగా సమస్య పరిష్కరించాలని ఆదేశం

న్యూఢిల్లీ : ప్రాణాలొడ్డి దేశానికి సేవలందించిన సైనికుల పట్ల కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం అవలంబిస్తున్న అలవిమాలిన నిర్లక్ష్యంపై సర్వోన్నత న్యాయస్థానం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. సైన్యంలో రిటైర్డ్ రెగ్యులర్ కెప్టెన్లకు చెల్లించే పెన్షన్‌కు సంబంధించి కేంద్ర ప్రభుత్వం ఇప్పటి వరకు నిర్ణయం తీసుకోకపోవడంపై మొట్టికాయలు వేసింది. ఒకే హోదా..ఒకే పింఛను వర్తింపజేసేందుకు ఉద్దేశించిన 'వన్ ర్యాంక్ వన్ పెన్షన్' పథకం ప్రకారం పింఛను చెల్లించడంలో ప్రభుత్వం విఫలమైందని, ఈ ప్రక్రియలో ఏళ్లతరబడి జాప్యం చేస్తోందని సుప్రీంకోర్టు తీవ్రంగా ఆక్షేపించింది. ఇదే క్రమంలో కేంద్ర ప్రభుత్వానికి రూ.2 లక్షల జరిమానా విధించింది. ప్రభుత్వానికి చివరి అవకాశం ఇచ్చిన సర్వోన్నత న్యాయస్థానం..ఈ ఏడాది నవంబర్ 14లోగా సమస్యను పరిష్కరించాలని ఆదేశించింది. లేదంటే పెన్షన్ పెంపుపై తామే ఆదేశాలు ఇవ్వాల్సి వస్తుందని హెచ్చరించింది.

పదవీవిరమణ పొందిన అధికారుల పింఛనుకు సంబంధించి నెలకొన్న సమస్యలపై దాఖలైన పిటిషన్లను జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ ఆర్ మహదేవన్‌తో కూడిన సుప్రీంకోర్టు ధర్మాసనం మంగళవారం విచారిం చింది. ఒఆర్‌ఒపి అమలుపై ఏళ్లతరబడిగా ప్రభుత్వం ఒక నిర్ణయానికి రాకపోవడాన్ని నిలదీసింది. 'ఈ నిర్లక్ష్యం ఇంకెనాళ్లు కొనసాగుతుంది? 2021 నుంచి ఒఆర్‌ఒపిపై చర్చ జరుగుతోంది. అయినా నిర్ణయం తీసుకోలేదు. ఇదే చివరి అవకాశం. వచ్చే నవంబరు 14లోగా సమస్య పరిష్కరించాలి' అని సుప్రీం ధర్మాసనం పేర్కొంది. ఈ ఏడాది నవంబర్ 14లోగా తుది నిర్ణయం తీసుకోకపోతే రిటైర్డ్ రెగ్యులర్ కెప్టెన్లకు 10 శాతం పెన్షన్ పెంచేలా తామే ఆదేశాలు జారీ చేయాల్సి వుంటుందని కేంద్ర ప్రభుత్వాన్ని ధర్మాసనం హెచ్చరించింది.

కేంద్రం క్షమాపణలు

కేంద్ర ప్రభుత్వం తరఫున హాజరైన అడిషనల్ సొలిసిటర్ జనరల్ ఐశ్వర్య భట్టీ వాదిస్తూ.. 'ఈ విషయంలో క్షమాపణలు మాత్రమే చెప్పగలను. మాకు మరో అవకాశం ఇవ్వండి. ఈ విషయంపై నిర్ణయం తీసుకుంటాం. మూడు నెలల గడువు ఇవ్వండి' అని విజ్ఞప్తి చేశారు. ఇందులో ఆరు సమస్యలున్నాయని.. వీటిని పరిశీలించాల్సి ఉందన్నారు. తొలుత అందుకు న్యాయస్థానం నిరాకరించినప్పటికీ.. కేంద్రం పదేపదే ప్రాధేయపడటంతో చివరగా ఓ అవకాశం ఇస్తున్నట్లు పేర్కొంది.

'ఉపాధి'కి కనీస హామీ లేదు

ప్రజాశక్తి - న్యూఢిల్లీ బ్యూరో

ఉపాధి హామీ పథకం కింద కనీస దినాలు కల్పించేందుకు హామీ కానీ, తిండిగింజలు వంటివి ఇచ్చే ప్రతిపాదన కానీ తమ వద్ద లేదని కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. లోక్‌సభలో రాతపూర్వక సమాధానమిస్తూ కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ సహాయ మంత్రి కమలేష్ పాశ్వాన్ ఈ విషయం చెప్పారు. ఉపాధి హామీలో రోజువారి వేతనంతో పాటు ఆహార ధాన్యాలు ఇచ్చే ప్రతిపాదన కూడా ఏదీ లేదని మరో ప్రశ్నకు కేంద్ర మంత్రి సమాధానం ఇచ్చారు.

8వ వేతన సంఘం ఏర్పాటు ఆలోచించలేదు

8వ వేతన సంఘం ఏర్పాటు చేసే అంశం ఆలోచించలేదని కేంద్ర ఆర్థిక సహాయ మంత్రి పంకజ్ చౌదరి వెల్లడించారు. రాజ్యసభలో ఒక ప్రశ్నకు కేంద్ర మంత్రి సమాధానం ఇచ్చారు. ఎనిమిదో వేతన సంఘం ఏర్పాటు చేయాలని ఈ ఏడాది జూన్‌లో రెండు ప్రతిపాదనలు వచ్చాయని, కానీ వాటి గురించి ఏమీ ఆలోచించడం లేదని తెలిపారు. 2026, జనవరి 1 నుంచి 8వ వేతన సంఘం సిఫారసులను అమలు చేయాల్సి ఉంటుంది. ప్రభుత్వ ఉద్యోగుల జీతాలను రివైజ్ చేసేందుకు ప్రతి పదేళ్లకు ఒకసారి కేంద్ర ప్రభుత్వం పే కమీషన్‌ను నియమిస్తుంది. ఏడవ వేతన సంఘాన్ని.. 2014 ఫిబ్రవరిలో ఏర్పాటు చేశారు. ఆ పే కమీషన్ ప్రతిపాదనలను 2016 జనవరి ఒకటో తేదీ నుంచి అమలు చేస్తున్నారు.

పెన్షన్ విధానంపై అందని రిపోర్టు

పెన్షన్ విధానంపై కమిటీ రిపోర్టు ఇవ్వలేదని కేంద్ర ఆర్థిక సహాయ మంత్రి పంకజ్ చౌదరి తెలిపారు. రాజ్యసభలో ఒక ప్రశ్నకు కేంద్ర మంత్రి సమాధానం ఇచ్చారు. ఉద్యోగుల పెన్షన్ విధానంపై సమీక్షించడానికి 2023 ఏప్రిల్ 6న కమిటీ వేశామని, కమిటీ రిపోర్టు సమర్పించలేదని తెలిపారు. అయితే ఎన్‌పిఎస్‌ను రద్దు చేసి, ఒపిఎస్‌ను తీసుకురావాలని వినతి పత్రాలు అందాయని, పెన్షన్ విధానాన్ని సమీక్షించడానికి ఏర్పాటు చేసిన కమిటీ ముందు వాటిని ఉంచామని తెలిపారు.

ఆరేళ్లలో రూ. 9,90,270 కోట్లు రుణాలు మాఫీ

ఆరేళ్లలో రూ.9,90,270 కోట్లు రుణాలు మాఫీ చేసినట్లు కేంద్ర ఆర్థిక సహాయ మంత్రి పంకజ్ చౌదరి తెలిపారు. రాజ్యసభలో ఒక ప్రశ్నకు లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. బ్యాంకులు 2019-20లో రూ.2,34,170 కోట్లు, 2020-21లో రూ.2,02,782 కోట్లు, 2021-22లో రూ.1,74,968 కోట్లు, 2022-23లో రూ.2,08,036 కోట్లు, 2023-24లో రూ.1,70,314 కోట్లు రుణాలు మాఫీ చేసినట్లు తెలిపారు.

ఇదేం లెక్కింపు?

- పోలైన ఓట్లతో పోలిస్తే లెక్కింపులో వ్యత్యాసం
- లోక్‌సభ ఎన్నికలపై ఎడిఆర్

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

సార్వత్రిక ఎన్నికల్లో ప్రత్యేకించి బిజెపి, ఎన్‌డిఎ భాగస్వామ్య పక్షాల పాలిత రాష్ట్రాల్లో భారీగా అక్రమాలు చోటుచేసుకున్నాయన్న విమర్శల నేపథ్యంలో అసోసియేషన్ ఫర్ డెమొక్రటిక్ రిఫార్మ్స్ (ఎడిఆర్) అధ్యయనంలో దిగ్భ్రాంతికర అంశాలు వెలుగులోకి వచ్చాయి. ఈ ఏడాది లోక్‌సభ ఎన్నికల్లో 538 నియోజకవర్గాల్లో పోలైన ఓట్లతో పోల్చిచూస్తే లెక్కింపు సమయంలో నిర్ధారించిన ఓట్లకు భారీ వ్యత్యాసం ఉందని తేలింది. 365 స్థానాల్లో ఈ తేడా లక్షల్లో ఉందని, పోలైన ఓట్ల కంటే 5,54,598 ఓట్లు తక్కువగా లెక్కించారని ఎడిఆర్ వెల్లడించింది. అలాగే 176 స్థానాల్లో పోలైన ఓట్ల కంటే 35,093 ఓట్లు అధికంగా లెక్కించారని తెలిపింది. తుది ఓటర్ల సంఖ్యకు సంబంధించిన డేటా విడుదలలో తీవ్రమైన జాప్యం జరిగిందని, డేటా అస్తవ్యస్తంగా ప్రకటించారని ఎడిఆర్ వ్యవస్థాపకులు జగదీప్ చొక్కర్ తెలిపారు. 538 లోక్‌సభ స్థానాల్లో ఓట్ల వ్యత్యాసం 5,89,691 ఓట్లు ఉన్నాయని తెలిపింది. 10.49 శాతం ఓట్ల నుంచి, ఒక ఓటు వరకు తేడాలు ఉన్నాయని పేర్కింది. 195 స్థానాల్లో ఎలాంటి తేడా లేదని తెలిపారు. అయితే ఈ ఓట్ల తేడా ఎన్ని సీట్లలో భిన్నమైన ఫలితానికి దారి తీస్తుందో ఎడిఆర్ పేర్కొనలేదు. ఈ విషయంపై ఎన్నికల సంఘం నుంచి ఎలాంటి స్పందన వస్తుందో వేచి చూడాలి.

జార్ఖండ్‌లో పట్టాలు తప్పిన రైలు

- ఇద్దరు మృతి - 60 మందికి పైగా గాయాలు

న్యూఢిల్లీ : రైల్వే ప్రమాదాలు కొనసాగుతూనేవున్నాయి. జార్ఖండ్‌లోని చక్రధర్‌పూర్ వద్ద మంగళవారం మరో రైలు పట్టాలు తప్పింది. ముంబయి-హౌరా ఎక్స్‌ప్రెస్ రైలు 18 బోగీలు పట్టాలు తప్పడంతో ఇద్దరు చనిపోయారు. మరో 60 మంది పైగా గాయపడ్డారు. వీరిలో 20 మందికి తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రులను ఆసుపత్రులకు తరలించారు. మంగళవారం తెల్లవారుజామున జంషెడ్‌పూర్‌కు 80 కిలోమీటర్ల దూరంలోని బారబాంబు వద్ద ఈ ప్రమాదం చోటుచేసుకుంది. ప్రమాదం నేపథ్యంలో పలు రైళ్లను రద్దు చేసి, కొన్నింటిని దారి మళ్లించినట్లు తెలిపారు. ఘటనాస్థలికి కొంతదూరంలోనే మరో గూడ్స్ రైలు కూడా పట్టాలు తప్పినట్లు అధికారులు తెలిపారు. అయితే ఈ రెండు ప్రమాదాలూ ఒకేసారి జరిగాయా? లేదా వేర్వేరు సమయాల్లో జరిగియా అనేది తెలియరాలేదు. డౌన్ లైన్ నుంచి వస్తున్న ఓ గూడ్స్ రైలును హౌరా-సిఎస్‌ఎంటీ ఎక్స్‌ప్రెస్ ఢీకొట్టడమే ఈ ప్రమాదానికి కారణమని ప్రాథమిక విచారణలో వెల్లడైనట్లు సంబంధిత అధికారులు తెలిపారు.

ప్రభుత్వ ఆదాయానికి 'విరాళాల' గండి

- రాజకీయ పార్టీలకు డొనేషన్లపై పన్ను మినహాయింపులు
- 2022-23లో రూ.4000 కోట్ల రాయితీలు

న్యూఢిల్లీ : రాజకీయ పార్టీలకు అందించిన విరాళాలకు సంబంధించి కార్పొరేట్ పెద్దలు, సంస్థలకు ఇచ్చిన పన్ను మినహాయింపుల కారణంగా 2022-23 ఆర్థిక సంవత్సరంలో ప్రభుత్వం రూ.3,967.54 కోట్ల ఆదాయాన్ని కోల్పోయింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి పార్లమెంటుకు సమర్పించిన కేంద్ర బడ్జెట్‌లో ఆర్థిక మంత్రిత్వ శాఖ ఈ మేరకు అంచనాలు వేసింది. 2021-22లో కోల్పోయిన ఆదాయం కంటే ఇది 13 శాతం అధికం. పార్టీలకు అందుతున్న విరాళాలు కూడా పెరుగుతున్నాయని ఈ గణాంకాలు నిరూపిస్తున్నాయి. వాస్తవానికి గత తొమ్మిది సంవత్సరాలుగా ఎన్నికల విరాళాలు పెరుగుతూనే ఉన్నాయి. 2021-22లో రాజకీయ పార్టీలకు ఇచ్చిన పన్ను రాయితీలు రూ.3,516.47 కోట్లు. అంతకుముందు సంవత్సరంతో పోలిస్తే ఇది ఏకంగా 300 శాతం పెరిగింది. 2014-15లో ఈ మొత్తం కేవలం రూ.170.86 కోట్లు మాత్రమే. మొత్తంగా చూస్తే 2014-15 నుండి తొమ్మిది సంవత్సరాల కాలంలో రాజకీయ విరాళాలపై పార్టీలు పొందిన పన్ను రాయితీల మొత్తం రూ.12,270.19 కోట్లు. 2023-24కు సంబంధించిన సమాచారం ఇంకా బహిర్గతం కాలేదు. ఆదాయపన్ను చట్టం కింద రాజకీయ పార్టీలకు అందించే విరాళాలపై భారతీయ కంపెనీలు, సంస్థలు, అసోసియేషన్ ఆఫ్ పర్సన్స్ (ఏఓపీలు), బాడీ ఆఫ్ ఇండివిడ్యువల్స్ (బీఓఐలు), వ్యక్తులు, హిందూ అవిభక్త కుటుంబాలు పన్ను మినహాయింపు కోరవచ్చు. చెక్కులు, ఖాతాలకు బదిలీలు, ఎన్నికల బాండ్లు కూడా వీటిలో ఉన్నాయి. 2022-23లో పన్ను మినహాయింపుల కారణంగా ప్రభుత్వ ఆదాయానికి రూ.3,967.54 కోట్ల గండి పడిందని అంచనా. ఇందులో కార్పొరేట్ పన్ను చెల్లింపుదారులు అందించిన విరాళాలపై సెక్షన్ 80 జీజీబీ కింద ఇచ్చిన మినహాయింపుల కారణంగా ప్రభుత్వం రూ.2,003.43 కోట్ల ఆదాయం కోల్పోయింది. ఈ సెక్షన్ కింద వ్యక్తులు రూ.1,862.38 కోట్లు, కార్పొరేట్ యేతర పన్ను చెల్లింపుదారులు రూ.101.73 కోట్లు మినహాయింపు కోరారు.

పేరుకుపోతున్న నిరర్థక ఆస్తులు

- మార్చి నాటికి రూ. 4,80,687 కోట్లు ఎన్‌పిఎలు

ప్రజాశక్తి - న్యూఢిల్లీ బ్యూరో

దేశంలో నిరర్థక ఆస్తులు (ఎన్‌పిఎలు) పేరుకుపోతున్నాయి. కార్పొరేట్ కంపెనీలు తీసుకున్న రుణాలను ఈ పేరుతో కేంద్ర ప్రభుత్వం దొడ్డిదారిన మాఫీ చేస్తోంది. ఈ ఏడాది మార్చి 3 నాటికి రూ.4,80,687 కోట్లు ఎన్‌పిఎలు ఉన్నాయని కేంద్ర ఆర్థిక సహాయ మంత్రి పంకజ్ చౌదరి తెలిపారు. మరోవైపు సహకార రంగ బ్యాంకింగ్ రంగాన్ని కేంద్రం నిర్వీర్యం చేస్తోంది. బిజెపి కేంద్రంలో అధికారంలోకి వచ్చినప్పటి నుండి దేశంలో 78 అర్బన్ కోఆపరేటివ్ బ్యాంకులు మూసివేత అయినట్లు కేంద్ర ఆర్థిక సహాయ మంత్రి పంకజ్ చౌదరి తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లో ఉరవకొండ కో ఆపరేటివ్ టౌన్ బ్యాంక్, తెలంగాణలో వాసవి కోఆపరేటివ్ అర్బన్ బ్యాంక్, గోకుల్ కోఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ మూసివేశారు.

కేజ్రీవాల్ ప్రాణాలకు ముప్పు

(మొదటి పేజీ తరువాయి)

ఆయన మధుమేహ పరిస్థితిలో అనేక ప్రమాదకరమైన మార్పులు వచ్చాయన్నారు. అయినా ప్రాణాపాయం లేదని అధికారులు చెప్పడం వింతగా ఉందని సునీత అన్నారు. కాంగ్రెస్ రాజ్యసభ ఎంపి ప్రమోద్ తివారీ మాట్లాడుతూ కేజ్రీవాల్ అక్రమ అరెస్టుకు వ్యతిరేకంగా జరుగుతున్న పోరాటానికి కాంగ్రెస్ పూర్తి మద్దతు ఇస్తోందన్నారు. బిజెపి దురుద్దేశంతోనే కేజ్రీవాల్‌ను అరెస్టు చేసిందన్నారు. సిపిఐ(ఎంఎల్) లిబరేషన్ ప్రధాన కార్యదర్శి దీపాంకర్ భట్టాచార్య మాట్లాడుతూ ముగ్గురు సీనియర్ ఆప్ నేతలు కేజ్రీవాల్, మనీష్ సిసోడియా, సత్యేందర్ జైన్‌లను కుట్రలో భాగంగానే జైలులో పెట్టారని అన్నారు. సిపిఐ ప్రధాన కార్యదర్శి డి రాజా మాట్లాడుతూ బిజెపి అధికారంలోకి వచ్చిన తరువాత, ప్రజాస్వామ్యం ప్రజల కోసం కాకుండా పోయిందని విమర్శించారు. మోడీ ప్రభుత్వం ఉపయోగించే కేంద్ర సంస్థల బాధితుల్లో కేజ్రీవాల్ ఒకరని, ఈ అన్యాయాన్ని ఎల్లకాలం సాగనివ్వబోమని చెప్పారు.

మీకోసం

ఎక్కిళ్లు ఆగకుండా వస్తుంటే కొంచెం పంచదార నోట్లో వేసుకుంటే తగ్గిపోతాయి.

జీవన సౌరభం

సాధ్యం కాదు అనుకుంటే ఏ పనీ చేతకాదు. ప్రయత్నించి చూడాలి. గెలిస్తే సంతోషం, ఓడితే అనుభవం వస్తాయి.

మార్గదర్శి!

విశాలపురిని విశాలాక్షుడు పాలిస్తున్నాడు. ఆయన గొప్ప దార్శనికుడు. అందువల్ల రాజ్యంలో ఎవరికి ఏ ఆపద వచ్చినా వెంటనే సమర్ధవంతంగా పరిష్కరించి మెప్పుపొందుతున్నాడు.

ఒకసారి విశాలాక్షుడి పాలనలో అకాల వర్షాలు కురిసి విష జ్వరాలు ప్రబలాయి. ప్రజలు వైద్యం అందక ప్రాణాలు కోల్పోతున్నారు. ఇది గమనించిన విశాలాక్షుడు తీవ్ర కలత చెందాడు.

అదే సమయానికి ఓ భూత వైద్యుడు రాజ్యంలోకి వచ్చాడు. విశాలాక్షుడు ఉండే ఊరు వెళ్లి, 'ఇది ఊర్లో వేపచెట్టు ఎండిపోయిన దోషం వల్ల వచ్చింది. వెంటనే ఎల్లమ్మ తల్లికి పొంగళ్లు పెట్టి నైవేద్యంతో కానుకలు సమర్పించి మొక్కులు తీర్చుకోండి' అంటూ ప్రజల్లో అశాస్త్రీయ భావనలు నూరిపోశాడు. అదంతా విశాలాక్షుడు దృష్టికి వచ్చింది.

ప్రజలను వీలైనంత త్వరగా రోగాల నుండి బయటపడవేయకపోతే మూఢనమ్మకాలకు బానిసలవుతారని గ్రహించాడు. మరుసటి రోజు వైద్యులను రప్పించి వైద్య శిబిరాలు ఏర్పాటు చేయించాడు. జ్వరాలు ఎక్కువగా వున్న గ్రామాల్లో దోమల నివారణకు కృషి చేశాడు.

మరోపక్క భూతవైద్యుడు కొన్ని గ్రామాల్లో తిరుగుతూ తన ప్రచారాలను విస్తృతం చేశాడు. కొంతమంది జనాలు ప్రభావితమయ్యారు. భూత వైద్యుడికి విలువైన కానుకలు సమర్పించుకుంటున్నారు. కానుకలు ఇచ్చినా, భూత వైద్యుడు ఇచ్చిన విభూది మింగినా జ్వరాలు అదుపులోకి రాక నానా ఇబ్బందులు పడుతున్నారు.

ఇదంతా విశాలాక్షుడి దృష్టికి వచ్చింది. మరుసటి రోజు రాజ్యంలోని భూత వైద్యులందరినీ పిలిపించి ప్రజలను మోసగించొద్దని ఆదేశించాడు. మాట వినని భూత వైద్యులకు దేశ బహిష్కరణ శిక్ష విధించాడు. విష జ్వరాలు ప్రబలిన అన్ని ప్రాంతాల్లో వైద్య శిబిరాలు ఏర్పాటు చేశాడు. వైద్యంతో పాటు పారిశుధ్య పరిరక్షణ నిర్వహించాడు. ఎన్నో రోజులుగా పీడిస్తున్న విష జ్వరాలు క్రమక్రమంగా మటుమాయమయ్యాయి. విశాలాక్షుడి చర్యలను ప్రజలు వేనోళ్ల కొనియాడారు.

– బోగా పురుషోత్తం, తుంబూరు

గుర్తుపెట్టండి

పిల్లలూ, కింద ఇచ్చిన పట్టికలో పక్కనే ఉన్న పదాలు ఉన్నాయి. ఎక్కడున్నాయో గుర్తుపెట్టండి చూద్దాం.

sit
boat
moon
tree
berry
chair

u	d	p	w	s	t
r	h	w	d	i	r
i	r	k	p	t	e
a	t	a	o	b	e
h	n	o	o	m	l
c	y	r	r	e	b

నేను గీసిన బొమ్మ

కె.వరం
జెడ్‌పిహెచ్‌ఎస్, ముత్యాల పేట, కవిటి మండలం.

పిల్లలూ, మీ కథలు, బొమ్మలూ పంపండి. ఇదిగో మెయిల్ ఐడీ: chinnaarips@gmail.com

ఆశలకు రెక్కలిస్తోంది..

చదువుకోవడం చాలామంది ఆడపిల్లలకు పెద్ద కల.. దాన్ని సాకారం చేసుకోవాలని ఎన్నో కలలు కంటారు. కానీ కుటుంబ ఆర్థిక పరిస్థితులు వాళ్లని ఆ లక్ష్యం చేరుకోనివ్వవు. అయితే కొంతమంది ఆడపిల్లలు మాత్రం తమ కల సాకారం చేసుకోవడం కోసం ఎన్ని అడ్డంకులు వచ్చినా ధైర్యంగా నిలబెడతారు. అనుకున్నది సాధిస్తారు. అటువంటి వారి కోవలోకే చేరుతుంది ఉత్తరప్రదేశ్‌కి చెందిన రచనాకుమారి. పదోతరగతితో చదువు ఆపేయాల్సి వచ్చినా, పెళ్లి ఒత్తిడి ఉన్నా, తను ఎక్కడా నిరుత్సాహపడలేదు. తన కాళ్ల మీద తాను నిలబడతానని ధైర్యంగా చెప్పింది. చెప్పడమే కాదు.. ఆ దిశగా అడుగులు వేసింది. ఇప్పుడు.. తనే కాదు, తనలాంటి వాళ్లకి ఉపాధినిస్తోంది. అర్ధంతరంగా ఆపేసిన చదువును మళ్లీ మొదలుపెట్టి, వాళ్లల్లోనూ చదువుపై ఆశలు పెంచుతోంది.

ఉత్తరప్రదేశ్ బహరైక జిల్లా రిసియా బ్లాక్ మెయిన్ మార్కెట్ ఎప్పుడూ బిజీగా ఉంటుంది. కూరగాయల షాపులు, స్వీటు షాపులు, బట్టల దుకాణాలు, కిరాణా షాపులు, సెలూన్‌లు, టైలరింగ్ షాపులతో వీధులన్నీ నిండిపోతాయి. అక్కడే రచనాకుమారి షాపు ఉంది. అందులో తను స్వయంగా తయారుచేసిన గోధుమ గడ్డి కళాకృతులను విక్రయిస్తుంది. మార్కెట్లో అన్ని షాపులున్నా, రచన షాపు వాటన్నింటిలో ప్రత్యేకం. చక్కటి వాక్చాతుర్యంతో, వీక్షకులను కట్టిపడేసే చిత్తరువులతో, నిండైన ఆత్మవిశ్వాసంతో రచన ఆ షాపులో ఉండడం ఆ మార్కెట్‌కే గొప్ప ఆకర్షణ.

ఐదు కిలోమీటర్ల దూరం నుండి ఉదయం వేళకే రచన షాపుకి వస్తుంది. ఆ సమయానికే ఇంట్లో పనులన్నీ చక్క బెడుతుంది. వంటపని, పాత్రలు శుభ్రం చేయడం, బట్టలు ఉతకడం వంటివన్నీ ఇంటికి పెద్ద కూతురుగా ఆమే చేయాలి. ఆ తరువాత సైకిల్‌పై షాపుకి వస్తుంది. ఈ తెగువ, ధైర్యం చూసే ఒకప్పుడు సూటిపోటి మాటలు అన్నవారే ఇప్పుడు ఆమెను ప్రశంసిస్తున్నారు.

'పదోతరగతి తరువాత ఇక చదివించలేమని అమ్మానాన్న చెప్పారు. దూరంలో ఉన్న కాలేజీకి వెళ్లే ఆర్థిక స్థోమత మాకు లేదు. చదువు ఆపేయడం వల్ల చాలా బాధపడ్డాను. ఇంట్లో కూర్చొని ఉంటే, పెళ్లి చేసేయాలని ప్రతిపాదన తెచ్చారు. అప్పుడు చాలా భయమేసింది. నాకు చదువుకోవడం చాలా ఇష్టం. అందుకే ఇప్పుడప్పుడే పెళ్లి వద్దని చెప్పేశాను. 'మరి ఏం చేస్తావు' అని అడిగారు. అప్పుడే 'అఘా ఖాన్ ఫౌండేషన్' ఓ ప్రాజెక్టులో భాగంగా మా గ్రామానికి వచ్చింది. సంస్థ ఇచ్చిన తోడ్పాడుతో 'ప్రాజెక్టు లెహర్'లో నా పేరు నమోదు చేసుకున్నాను. అక్కడే గోధుమ గడ్డితో పెయింటింగ్స్ వేయడం నేర్చుకున్నాను. ఇప్పుడు ఆ కళే నా జీవితాన్ని మార్చేసింది' అంటున్న రచన, షాపు పెట్టిన స్వల్ప కాలంలోనే విక్రయానికి పెట్టిన బొమ్మల్లో 200 వరకు అమ్మేసింది. ఆ సంతోషం ఆమె మాటల్లో ప్రతిధ్వనించింది. ఆర్థికంగా తన కాళ్లపై తాను నిలబడిన రచన కాలేజీలో చేరి విద్యను కొనసాగిస్తోంది. ప్రస్తుతం డిగ్రీ చదువుతోంది.

గోధుమ గడ్డి పెయింటింగ్స్ బెహరియా ప్రాంత సాంప్రదాయ కళ. గోధుమ గడ్డిని సేకరించడం దగ్గర నుండి అందమైన ఆకారాల్లో కత్తిరించడం వరకు ఎంతో నైపుణ్యం ఉండాలి. మరెంతో సమయం వెచ్చించాలి. ఈ కళలో ఆరితేరడం అంత ఆషామాషీ కాదు. చేయి తిరిగిన కళాకారులకే అది సాధ్యం. కానీ రచన, నైపుణ్యం సాధించడమే కాక, సమర్ధవంతంగా వాటిని విక్రయిస్తోంది.

ఇప్పుడు రచన మరో అడుగు ముందుకేసి, తన షాపులోనే తనలాంటి వారి కోసం శిక్షణాతరగతులు నిర్వహిస్తోంది.

'నామమాత్రపు రుసుముతో రెండు బ్యాచులుగా శిక్షణ ఇస్తున్నాను. ఇది వారికి రెండో అవకాశం లాంటిది. ఇప్పుడు నా దగ్గర 20 మంది విద్యార్థులు ఉన్నారు. వారంతా స్కూలు డ్రాపౌట్లే. 12 నుండి 17 ఏళ్ల మధ్యవయసు వారిలో కొంతమందికి పెళ్లిళ్లు కూడా అయ్యాయి' అని రచన తన శిక్షణా తరగతుల గురించి చెబుతోంది.

'రచన గురించి తెలుసుకునే ఇక్కడకి వచ్చాను. ఆమె నాలో ఎంతో ఆత్మవిశ్వాసాన్ని నింపింది. 8వ తరగతి వరకే చదివిన నాకు పెళ్లి చేసేశారు. ఇక్కడికి వచ్చాక నెలకి రూ.5000 సంపాదిస్తున్నాను. ఈ ఆర్థిక వెసులుబాటు చదువుకోవాలనే నా కోరికను మళ్లీ చిగురింపజేసింది. అందుకే 3 కిలోమీటర్లు నడిచి మరీ ఇక్కడికి వస్తాను' అంటోన్న పూజ లాంటి ఫాతిమా (14), ఆఫ్రీన్ బేగం (12), రెహానా (13), సోనీ బానో (15) వంటి వారు అక్కడ ఎంతోమంది. ఫేస్‌బుక్‌లో రచన పోస్ట్ చేసిన పెయింటింగ్స్ నచ్చి, ఆ కళను నేర్చుకోవాలని, అంజలి (14), 8 కిలోమీటర్ల దూరం నుండి మరీ నడిచి వస్తోంది. శిక్షణ తీసుకుంటున్న ఆడపిల్లలందరూ పేద కుటుంబాల వారే.

ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాల్లోని ఆడపిల్లల చదువు ఆశను, ఆర్థిక స్వావలంబనను పునరుజ్జీవింప జేస్తున్న రచనలాంటి ఆడపిల్లలు మనచుట్టూ ఎంతోమంది. వారందరిలో రచన గొప్ప స్ఫూర్తిని నింపుతోంది.

ఏ ఉప్పు మంచిది!

ఇప్పుడు మార్కెట్లో రకరకాల ఉప్పులు అందుబాట్లో ఉన్నాయి. ఆహార పదార్థాల రుచికి ఉప్పు ఎంతో ఉపకరిస్తుంది. మరి ఏ ఉప్పు మంచిదో? ఎందులో ఏయే పోషకాలు ఉన్నాయో ఎంతమందికి తెలుసు? వంటల్లో నిత్యం వాడే సాల్ట్‌ను జాగ్రత్తగా ఎంపిక చేసుకుని పరిమిత మోతాదులో తీసుకుంటే వాటిలోని పోషకాలు ప్రయోజనకరంగా అందుకోవొచ్చు.

ఉప్పు కేవలం రుచి కోసమే కాదు; అది మన ఆరోగ్యానికి అత్యవసరమే కాక ఎన్నో శారీరక విధులను నిర్వర్తించేందుకు దోహదపడుతుంది. న్యూట్రిషనిస్ట్ అంజలి ముఖర్జీ సరైన సాల్ట్ ఎంపికపై సోషల్ మీడియా వేదికగా ఓ పోస్ట్ చేశారు. అది మీ కోసం..

సెల్టిక్ సాల్ట్ : సెల్టిక్ సాల్ట్‌లో రెగ్యులర్ సాల్ట్‌తో పోలిస్తే సోడియం తక్కువగా ఉంటుంది. అయితే పింక్ సాల్ట్, కోషర్ సాల్ట్ కంటే సోడియం కొంచెం అధికంగా ఉంటుంది.

బ్లాక్ సాల్ట్ : బ్లాక్ సాల్ట్‌లో టేబుల్ సాల్ట్ కంటే సోడియం తక్కువగా ఉంటుంది. కడుపుబ్బరం, అజీర్తి, కడుపునొప్పి, వికారం, గుండెల్లో మంట వంటి సమస్యలతో బాధపడేవారు బ్లాక్ సాల్ట్ వాడితే మేలు. ఇందులో పొటాషియం, మెగ్నీషియం, క్యాల్షియం, జింక్ వంటి మినరల్స్ కూడా అధికంగా ఉంటాయి.

కోషర్ సాల్ట్ : ఈ సాల్ట్ తక్కువ రిఫైన్డ్ కావడంతో సాల్టీ టేస్ట్ తక్కువగా ఉంటుంది. ఇందులో అయోడిన్ తక్కువగా ఉండటంతో పాటు రెగ్యులర్ టేబుల్ సాల్ట్‌తో పోలిస్తే సోడియం కంటెంట్ తక్కువ.

లో సోడియం సాల్ట్ : ఈ వెరైటీ సాల్ట్‌లో సోడియం తక్కువగా, పొటాషియం అధికంగా ఉంటుంది. అధిక రక్తపోటుతో బాధపడేవారు, ఉప్పు తక్కువగా తినాలనుకునే వారు ఈ సాల్ట్‌ను ట్రై చేయవచ్చు.

పింక్ సాల్ట్ : పోషకాలు అధికంగా ఉండే పింక్ సాల్ట్ తరచూ తీసుకోవడం ద్వారా రక్త సరఫరా మెరుగవడంతో పాటు కండరాల నొప్పులను తగ్గే అవకాశం ఉంది. కణాల్లో పీహెచ్ లెవెల్స్‌ను బ్యాలెన్స్ చేస్తుంది.

రెగ్యులర్ సాల్ట్ : మనం దైనందిన జీవితంలో అధికంగా ఉపయోగించే వైట్ సాల్ట్‌లో అయోడిన్ అధికంగా ఉంటుంది. అయితే దీన్ని తక్కువ మోతాదులో తీసుకోవడం మేలు. ఈ సాల్ట్‌ను ఓ వ్యక్తి రోజుకు 5 గ్రాములకు మించి తీసుకోరాదు.

గళ్లుప్పు : పోషకాలు మెండుగా ఉండే గళ్లుప్పుని కూడా ఇప్పుడు చాలామంది వినియోగిస్తున్నారు. అయితే ఈ సాల్ట్ నీటిలో అంత సులభంగా కరగదు.

'మార్కెట్‌లో ఎన్నో రకాల సాల్ట్‌లు అందుబాటులో ఉన్నా, ఆయా సాల్ట్స్‌లో ఉండే పదార్థాలకు అనుగుణంగా తమకు అనువైన సాల్ట్స్‌ను ఎంపిక చేసుకోవాలి. అవసరాలకు తగినట్టుగా ఆయా సాల్ట్స్‌ను మిక్స్ చేసుకోవచ్చు. హృద్రోగాలు, అధిక రక్తపోటుతో బాధపడేవారు పింక్ సాల్ట్ వాడితే మేల'ని అంజలీ ముఖర్జీ చెబుతున్నారు.

'థగ్‌లైఫ్'కి మరో ఇద్దరు





కమల్‌హాసన్ హీరోగా మణిరత్నం తెరకెక్కిస్తోన్న చిత్రం 'థగ్ లైఫ్'. ఈ చిత్రంలో పలువురు ప్రముఖ నటీనటులు నటిస్తున్నారు. తాజాగా మరో ఇద్దరూ నటీనటులు ఈ ప్రాజెక్ట్‌లో భాగమయ్యారు. సీనియర్ నటుడు నాజర్, అభిరామి ఈ చిత్రంలో నటించనున్నట్లు ప్రకటిస్తూ ఓ పోస్టర్ రిలీజ్ చేశారు. నిర్మాణ సంస్థలు రాజ్‌కమల్ ఫిల్మ్స్, మద్రాస్ టాకీస్ సంస్థలు ఈ పోస్టర్లను షేర్ చేశాయి. 2004లో కమల్ హాసన్ సినిమా 'విరుమండీ'లో అభిరామి నటించారు. 'మళ్లీ 20 ఏళ్లకు ఆయన చిత్రంలో అవకాశం రావడం.. అదీ మణిరత్నం దర్శకత్వంలో చేస్తుండడం కలలా ఉందం'టూ అభిరామి సోషల్ మీడియాలో పోస్టు చేశారు. ఈ పోస్ట్‌ను రీ షేర్ చేసిన నిర్మాణ సంస్థ, 'అభిరామి 'కలలు కనడం ఎప్పటికీ ఆపకండి? ఎందుకంటే ఏదో ఒకరోజు అవి నిజమవుతాయి' అని సమాధానం చెప్పింది. సముద్రపు దొంగల నేపథ్యంలో యాక్షన్ డ్రామాగా ఈ చిత్రం రూపొందుతోంది. 'నాయకన్' లాంటి హిట్ తర్వాత కమల్‌హాసన్ – మణిరత్నం కాంబోలో 36 ఏళ్లకు వస్తోన్న సినిమా కావడంతో ప్రేక్షకుల్లో దీనిపై అంచనాలు భారీగా ఏర్పడ్డాయి. ఇందులో త్రిష కథానాయిక. అలీ ఫజల్, పంకజ్ త్రిపాఠీ, శింబు మలయాళ నటుడు జోజు జార్జ్, గౌతమ్ కార్తీక్, ఐశ్వర్య లక్ష్మీ ఇందులో కీలక పాత్రలు పోషించనున్నారు. ఎ.ఆర్.రెహమాన్ సంగీతం అందించనున్నారు.

రూ.8 కోట్ల ఖర్చుతో భారీ క్లైమాక్స్

కళ్యాణ్ రామ్ కెరీర్‌లో రాబోతున్న 21వ సినిమా షూటింగ్ ప్రస్తుతం శరవేగంగా జరుగుతోంది. ప్రదీప్ చిలుకూరి తెరకెక్కిస్తున్న ఈ చిత్రంలో సీనియర్ నటి విజయశాంతి కూడా నటిస్తున్నారు. ఈ సినిమాలో రూ.8 కోట్ల ఖర్చుతో ఒక యాక్షన్ సీక్వెన్స్‌ని మేకర్స్ ప్లాన్ చేస్తున్నారని తెలుస్తోంది. 1000 మంది ఆర్టిస్టులతో కళ్యాణ్ రామ్‌పై భారీ క్లైమాక్స్ ఎపిసోడ్‌ని మేకర్స్ ప్రారంభించారని సమాచారం. ఈ షూట్ మొత్తం 30 రోజుల పాటుగా చేయనున్నారు. ఈ సీక్వెన్స్ మొత్తాన్ని ఫైట్ మాస్టర్ రామకృష్ణ సారథ్యంలో తెరకెక్కుతోంది. బ్రహ్మ కడలి అద్భుతమైన ఆర్ట్ వర్క్‌ని ఈ సీన్ మొత్తానికి అందిస్తున్నారు. ఈ చిత్రానికి అజనీష్ లోకనాథ్ సంగీతం అందిస్తుండగా అశోక క్రియేషన్స్‌తో కళ్యాణ్ రామ్ సంయుక్తంగా నిర్మాణం వహిస్తున్నారు.

నయనతార హెల్త్‌టిప్‌పై డాక్టర్ ఫైర్

మందార టీతో ఎన్నో లాభాలున్నాయంటూ తన ఇన్‌స్టా గ్రామ్‌లో హీరోయిన్ నయనతార చేసిన పోస్ట్ తాజాగా వివాదమైంది. మందార టీలో విటమిన్లు పుష్కలంగా ఉంటాయనీ, తీసుకోవటం వల్ల రోగ నిరోధక వ్యవస్థను సమతౌల్యంగా ఉంచుతుందని పేర్కొంది. ఇది సీజనల్ ఇన్ఫెక్షన్, అనారోగ్యం నుంచి రక్షించే యాంటీ బాక్టీరియల్ ప్రభావాలను కలిగి వుంటుందని వివరించారు. డయాబెటిస్ నుంచి మొటిమల వరకూ ఎన్నింటినో ఈ టీ పెద్ద ఉపశమనాన్ని కల్గిస్తుందని ఆమె పేర్కొన్నారు. ఆపై మందారం టీ ఎలా తయారుచేసుకోవాలో వివరించారు.

కాగా, ఈ చిట్కాపై డాక్టర్ లివర్ డాక్ ఆగ్రహం వ్యక్తంచేశారు. మందార టీ టేస్టీగా ఉంటుందని చెప్పి ఆపి ఉంటే ఫర్వాలేదు.. కానీ ఇలా అవగాహన లేని చిట్కాలు ఎందుకు చెబుతున్నారంటూ ఆయన ప్రశ్నించారు. ప్రజారోగ్యంపై సర్జికల్ స్ట్రైక్ లాగా సెలబ్రిటీలు అందరూ ఈ రకమైన ఉచిత సలహాలు ఇవ్వటాన్ని అరికట్టాలని అన్నారు. అందుకు కావాల్సిన చట్టాలను తీసుకురావాలని కోరారు. శాస్త్రీయంగా ఎలాంటి ఆధారాలు ఆధారాలు లేకుండా ఆరోగ్య సలహాలు ఇవ్వకూడదనీ, అలా చేయటం వల్ల ప్రజారోగ్యం దెబ్బతింటుందని ఆయన పేర్కొన్నారు. గతంలో హీరోయిన్ సమంత కూడా ఇలాంటి ఆరోగ్య టిప్ పోస్ట్ చేయగా ఇదే డాక్టర్ తీవ్రంగా ఖండించారు. నీటిలో హైడ్రోజన్ పెరాక్సైడ్ కలిపి నెబ్యులైజ్ (పీల్చడం) వల్ల వైరల్ ఇన్ఫెక్షన్లు తగ్గుతాయని అప్పుడు సమంత సలహా ఇచ్చిన విషయం విదితమే.

'తంగలాన్' సెన్సార్ పూర్తి

విక్రమ్ హీరోగా తెరకెక్కిన సినిమా 'తంగలాన్'. ఈ సినిమా ఆగస్టు 15న విడుదల కానుంది. రంజిత్ తెరకెక్కిస్తున్న ఈ చిత్రం సెన్సార్ పూర్తిచేసుకుంది. మాళవికా మోహనన్ నెగటివ్ రోల్ పోషిస్తున్నారు. పార్వతి తిరువోతు, పశుపతి, సంపత్ రామ్ తదితరులు కీలకపాత్రలు పోషిస్తున్నారు. నిర్మాత కెఇ జ్ఞానవేల్ ఈ చిత్రాన్ని నిర్మించారు. కోలార్ బంగారు గనుల నేపథ్యంలో అక్కడ పనిచేసే కార్మికుల ఇతివృత్తంతో రూపొందించిన ఈ చిత్రం విడుదల పలుమార్లు వాయిదా పడుతూ వస్తోంది. తాజాగా ఆగస్టు 15న విడుదల చేస్తామని ప్రకటించారు. ఈ చిత్రానికి యూ/ఎ సర్టిఫికెట్‌ను సెన్సార్ బోర్డు ఇచ్చింది. 2.37 గంటల నిడివితో ప్రేక్షకుల ముందుకు రానుంది.

డ్రైనేజీ సమస్యను పరిష్కరించండి : రాజశేఖర్

'హైదరాబాద్ పరిధిలోని జూబ్లీహిల్స్ రోడ్డు నం.70లో అశ్విని హైట్స్ దగ్గర డ్రెయినేజీ లీకేజీ సమస్య ఎన్నాళ్ల నుంచో మమ్మల్ని వేధిస్తోంది. ఈ విషయమై జిహెచ్‌ఎంసి అధికారులకు ఎప్పుడో ఫిర్యాదు చేసినప్పటికీ పరిష్కారం కాలేదు' అని తన ఎక్స్ ఖాతా ట్వీట్‌లో హీరో రాజశేఖర్ రాసుకొచ్చారు. ఇప్పటికైనా ఈ సమస్యను పరిష్కరించాలని సోషల్ మీడియా వేదికగా విజ్ఞప్తిచేశారు. లీకేజీ ఎలా ఉందో తెలియజేసే ఓ ఫొటోను కూడా పోస్ట్‌చేశారు. 'ఎక్స్‌ట్రా ఆర్డినరీ మ్యాన్' సినిమాలో నటించిన ఆయన ఆ తర్వాత మరో కొత్త సినిమాలో నటించలేదు. ఆయన కుమార్తెలు శివాత్మిక, శివాని మాత్రం పలు సినిమాల్లో హీరోయిన్లుగా నటిస్తున్నారు. సతీమణి జీవిత కూడా సినిమా నటే.



మను-సరబ్‌జ్యోత్ జంటకు కాంస్యం

ఒలింపిక్స్‌లో రెండు పతకాలతో మను రికార్డుపుటల్లోకి..

కాంస్య పతకాలతో మను, సరబ్‌జ్యోత్ సింగ్

పారిస్: పారిస్ ఒలింపిక్స్–2024లో భారత షూటర్లు అదరగొడుతున్నారు. రెండ్రోజుల క్రితం 10మీ. ఎయిర్ రైఫిల్ వ్యక్తిగత విభాగంలో మను భాకర్ కాంస్య పతకం చేజిక్కించుకోగా.. తాజాగా మను–సరబ్‌జ్యోత్ జంట మరో కాంస్య పతకాన్ని సాధించింది. దీంతో ఒకే ఒలింపిక్స్‌లో రెండు పతకాలు సాధించిన తొలి మహిళా షూటర్‌గా మను బాకర్ రికార్డు పుటల్లోకెక్కింది. మంగళవారం జరిగిన 10మీ. ఎయిర్ రైఫిల్ మిక్స్‌డ్ కాంస్య పతక పోటీలో మను–సరబ్‌సింగ్ 16–10 పాయింట్ల తేడాతో ఓహెయ్–లీ ఒంహో(కొరియా)పై సంచలన విజయం సాధించారు. మనూ–సరబ్‌జోత్ జోడి ఆరంభంలో తడబడ్డా.. రెండో సిరీస్ నుంచి అద్భుత ఆటను ప్రదర్శించారు. దాదాపు ప్రతి రౌండ్‌లో ఆధిపత్యాన్ని చాటారు. వాస్తవానికి కొరియా చాలా బలమైన ప్రత్యర్థి. కానీ మనూ ప్రతి రౌండ్‌లోనూ కీలకమైన పాయింట్లను సాధించింది. దీంతో 16–10 పాయింట్లతో మనూ భాకర్–సరబ్‌సింగ్ కాంస్య పతకాన్ని కైవసం చేసుకున్నారు. కాంస్య పతకం సాధించిన భారత షూటర్లకు ప్రధాని నరేంద్ర మోడి ఎక్స్(ట్విటర్)లో శుభాకాంక్షలు తెలిపారు.

మను నయా చరిత్ర..

భారత షుటర్ మనూ భాకర్ నయా చరిత్ర సృష్టించింది. ఒకే ఒలింపిక్స్‌లో రెండు పతకాలు గెలిచిన తొలి షూటర్‌గా ఆమె రికార్డు పుటల్లోకెక్కింది. మనూ భాకర్ తొలుత మహిళల 10మీటర్ల ఎయిర్ పిస్టల్ ఈవెంట్‌లో కాంస్య పతకం సాధించగా.. తాజాగా 10మీ. ఎయిర్ పిస్టల్ మిక్స్‌డ్ టీం ఈవెంట్‌లో సరబ్‌జ్యోత్‌తో కాంస్యం పతకం సాధించింది. గతంలో ఒకే ఒలింపిక్స్‌లో రెండు మెడల్స్ సాధించిన అథ్లెట్లలో నార్మన్ ప్రిచార్డ్ ముందంజలో ఉన్నాడు. 1900 పారిస్ ఒలింపిక్స్‌లోనే అతను ఆ రికార్డును అందుకున్నాడు. 200 మీటర్ల హార్డిల్స్, 200 మీటర్ల రేస్‌లో.. నార్మన్ ప్రిచార్డ్ రెండు రజత పతకాలను గెలిచాడు. వేర్వేరు ఒలింపిక్స్‌లో రెండు పతకాలు సాధించిన వారిలో ప్రిచార్డ్, సుశీల్ కుమార్, పివి సింధు ఉన్నారు.

క్వార్టర్స్‌కు సాత్విక్–చిరాగ్

పారిస్ ఒలింపిక్స్ 2024 బ్యాడ్మింటన్ విభాగం గ్రూప్–సిలో భారత షట్లర్లు మరో విజయాన్ని సొంతం చేసుకొని క్వార్టర్‌ఫైనల్లోకి దూసుకెళ్లారు. మంగళవారం జరిగిన గ్రూప్ లీగ్ ఆఖరి పోటీలో సాత్విక్ సాయిరాజ్–చిరాగ్ శెట్టి జోడి ఇండోనేషియా జోడి ఫజర్ అల్ఫియాన్–రియాన్ ఆర్డియాంటోను 21–13, 21–13 తేడాతో ఓడించారు. వరుసగా రెండు సెట్లలోనే ఇండోనేషియా జోడీని చిత్తు చేశారు. మహిళల డబుల్స్‌లో అశ్విని పొన్నప్ప–తానీసా కాస్ట్రో పోరాటం ముగిసింది. గ్రూప్–సి చివరి లీగ్ మ్యాచ్‌లోనూ వీరు 15–21, 10–21తో ఇండోనేషియా జంట చేతిలో వరుససెట్లలో ఓడి నిష్క్రమించారు.

హాకీలో మరో గెలుపు

భారత హాకీజట్టు పారిస్ ఒలింపిక్స్‌లో మరో విజయాన్ని సొంతం చేసుకుంది. టోక్యోలో కాంస్యం సాధించిన హర్మన్‌ప్రీత్ సింగ్ సారథ్యంలోని పురుషుల జట్టు ఈసారి కూడా విశ్వ క్రీడల్లో అజేయంగా దూసుకెళ్తోంది. ఈ మెగా టోర్నీలో ఓటమెరుగని భారత్.. మంగళవారం ఐర్లాండ్‌పైనా విజయం సాధించింది. కెప్టెన్ హర్మన్‌ప్రీత్ రెండు గోల్స్‌తో రాణించడంతో భారత్ 2–0 గోల్స్‌తో ఐర్లాండ్‌ను చిత్తుచేసింది. ఆట మొదలైన 11వ నిమిషంలోనే హర్మన్‌ప్రీత్ జట్టుకు తొలి గోల్ అందించాడు. దాంతో భారత్ 1–0తో ఆధిక్యంలోకి వెళ్లింది. ఆ తర్వాత 19వ నిమిషంలో భారత కెప్టెన్ మరోసారి బంతిని గోల్ పోస్ట్‌లోకి పంపాడు. దాంతో, భారత జట్టు 2–0తో స్పష్టమైన ఆధిక్యం సాధించింది. ఈ రెండు గోల్స్ తొలి రెండు క్వార్టర్స్‌లోనే నమోదయ్యాయి. ఐర్లాండ్ ఆటగాళ్లు రెండో అర్ధ భాగంలోనూ ఎంత ప్రయత్నించినా వాళ్ల ఎత్తులను డిఫెండర్లు, గోల్ కీపర్ శ్రీజేష్‌లు చిత్తు చేశారు. దాంతో, టీమిండియా అద్భుత విజయం నమోదు చేసి క్వార్టర్ ఫైనల్ బెర్త్‌కు మరింత చేరువైంది. ఈ టోర్నీలో భారత సారథి ఇప్పటికే నాలుగు గోల్స్ కొట్టడం విశేషం. గ్రూప్–బిలో ఉన్న భారతజట్టు అర్జెంటీనాతో మ్యాచ్‌ను డ్రా చేసుకున్నా.. న్యూజిలాండ్, ఐర్లాండ్‌లను చిత్తుచేసింది. ఇక భారత్ తన చివరి రెండు లీగ్ మ్యాచ్‌లను ఆస్ట్రేలియా, బెల్జియంలతో ఆడాల్సి ఉంది.

భారత్ శక్తిని చాటిన ఒలింపిక్ విజేతలకు అభినందనలు

- మంత్రి బిసి జనార్దన్‌రెడ్డి

ప్రజాశక్తి–అమరావతి బ్యూరో

ఫ్రాన్స్‌లో జరుగుతున్న ఒలంపిక్స్ క్రీడల్లో భారతదేశం తరుపున పాల్గొని కాంస్య పథకాలు సాదించిన మనుబాకర్, సరబ్ జ్యోతి సింగ్‌లకు రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి బిసి జనార్దన్‌రెడ్డి అభినందనలు తెలిపారు. ఈ మేరకు భారత్ శక్తి ప్రపంచపటంలో చాటిన ఒలంపిక్ విజేతలకు అభి నందనలు తెలుపుతూ మంగళవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. రానున్న కాలంలో ఇదే స్ఫూర్తిని భారత క్రీడాకారులు కొనసాగించాలని కోరారు.

మూడో టి20లో టీమిండియా సూపర్ గెలుపు

సిరీస్ 3–0తో క్లీన్‌స్వీప్
బౌలింగ్‌లో మెరిసిన సూర్యకుమార్

పల్లెకెలె: మూడు టి20 సిరీస్‌ను టీమిండియా 3–0తో చేజిక్కించుకొని క్లీన్‌స్వీప్ చేసింది. వర్షం కారణంగా ఆలస్యంగా ప్రారంభమైన చివరి టి20లో ఇరుజట్లు 20ఓవర్లు పూర్తయ్యేసరికి 137పరుగులే చేశాయి. దీంతో ఫలితం కోసం సూపర్ ఓవర్‌ను నిర్దేశించగా.. శ్రీలంక జట్టు 2పరుగులకే 2 వికెట్లను కోల్పోయింది. ఆ తర్వాత సూర్యకుమార్ యాదవ్ తీక్షణ వేసిన తొలి బంతిని బౌండరీకి తరలించి మ్యాచ్‌ను ముగించాడు. అంతకుముందు భారత్ నిర్ణీత 20 ఓవర్లలో 9వికెట్ల నష్టానికి 137పరుగులు చేయగా.. ఆ లక్ష్యన్ని శ్రీలంక జట్టు కూడా నిర్ణీత 20 ఓవర్లు పూర్తయ్యేసరికి 8వికెట్లు కోల్పోయి 137పరుగులే చేసింది. దీంతో ఈ మ్యాచ్ సూపర్‌ఓవర్‌కు దారితీసింది. చివరి ఓవర్లో 6బంతుల్లో 6పరుగులు చేయాల్సిన శ్రీలంక 5పరుగులే చేసి రెండు వికెట్లు కోల్పోయింది. ఆ ఓవర్‌ను సూర్యకుమార్ యాదవ్ వేయడం విశేషం. వర్షం కారణంగా ఆలస్యంగా ప్రారంభమైనా.. మైదానమంతా చిత్తడిగా ఉంది. దీంతో ఓపెనర్ శుభ్‌మన్ గిల్(39) మినహా.. మిగిలిన బ్యాటర్లంంతా నిరాశపరిచారు. చివర్లో రియాన్ పరాగ్(26), సుందర్(24) రాణించడంతో ఆమాత్రమైనా స్కోర్ చేశారు. యశస్వి జైస్వాల్ (10), సంజూ శాంసన్ (0), రింకూ సింగ్ (1), కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ (8), శివమ్ దూబే (13) నిరాశపరిచారు. ఆగస్టు 2నుంచి కొలంబో వేదికగా మూడు వన్డేల సిరీస్ ప్రారంభం కానుంది. వన్డే సిరీస్‌కు విరాట్ కోహ్లి, రోహిత్ శర్మ జట్టుకు అందుబాటులో ఉండనున్నారు.

పతకాల పట్టిక

దేశం	స్వ	ర	కా	మొ
1. జపాన్	7	2	4	13
2. చైనా	6	6	2	14
3. ఫ్రాన్స్	5	8	4	17
4. ఆస్ట్రేలియా	5	4	0	9
5. ద.కొరియా	5	3	3	11
6. అమెరికా	3	8	10	21
7. బ్రిటన్	3	5	3	11
8. ఇటలీ	2	3	3	8
9. కెనడా	2	1	2	5
10. హాంకాంగ్	2	0	1	3
31. ఇండియా	0	0	2	2

గమనిక: స్వ:స్వర్ణం, ర:రజతం; కా:కాంస్యం; మొ:మొత్తం

Published and Printed by Mallajosyula Venkata Subrahmanya Sarma on behalf of Prajasakti Printers & Publishers Private Limited from D.No.27-30-4,Akulavari Street,Governorpet, Vijayawada, Krishna Dt., and Printed at Prajasakti Printers & Publishers Private Limited, D.No.14-12-19, Krishna Nagar, Tadepalli (M), Guntur Dt., Editor : Bendi Tulasi Das, Ph : 9490099275, email:editorprajasakthi@gmail.com, RNI Regd.No. 15795/68